ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

11-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 161, పేజీలు : 10+6 వెల : 6.50


ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీం నోటీసులు 5లో

అక్టోబర్‌లో వారంపాటు నంది నాటకోత్సవాలు



జబల్‌పూర్‌లో ఒ ఆలయాన్ని చుట్టుముట్టిన నర్మద వరద



# ముంపు

## ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మరికొన్ని చోట్ల కుండపోత

● 28కి పెరిగిన మృతులు ● ప్రమాదకర స్థాయిలో యమున, బియాస్, మరికొన్ని నదులు ● పలుచోట్ల స్కూళ్లకు సెలవులు ● కూలుతున్న ఇళ్లు, కొట్టుకుపోతున్న వంతెనలు ● మంత్రులతో అత్యవసర సమావేశం జరిపిన ప్రధాని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జులై 10:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ వంటిరాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. యమున సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. మూడు రోజులుగా పడుతోన్న భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో రెండు రోజుల్లో ఆయా రాష్ట్రాలకు భారీ వరద ముప్పు ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పాత రైల్వేబ్రిడ్జివద్ద యమునా నదిలో నీటి మట్టం 203.33 మీటర్లను తాకింది. హర్యానాలోని హతినీకుండ్ బ్యారేజ్ నుంచి సోమవారం ఉదయం యమునా నదిలోకి 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగింది. ఈ నది నీటిమట్టం ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లు. దీంతో ఏ క్షణానైనా యమునా నది ఉప్పొంగి ఢిల్లీకి వరదలు సంభవించే ముప్పు పొంచి ఉంది. దీంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే 16 కంట్రోల్ రూంలను ఏర్పాటుచేశారు. ఢిల్లీ, నోయిడా, గురుగావ్‌లలో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఢిల్లీలో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ≫2

# కొప్పర్తిలో భారీ పరిశ్రమలు

## పలు యూనిట్లకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

## అల్డిక్సన్, మరికొన్ని సంస్థలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**కడప కార్పొరేషన్, జులై 10 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లాలోని కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కు కేంద్రంగా పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కు నందు అల్డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించారు. అలాగే టక్నోడోమ్, పర్చువల్ మేజ్ సంస్థలకు శంఖుస్థాన చేశారు. 2007 నుంచి పర్చువల్ మ్యాప్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సొల్యుషన్స్‌ను అభివృద్ధి చేస్తున్న పర్చువల్ మేజ్ సాఫ్టిన్ ప్రైవేట్ లిమిటెడ్ కొప్పర్తిలో వైఎస్ఆర్ ఈఎంసిలో తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిందని అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు వాడే బ్యాటరీలు, జిపిఎస్‌ట్రాకర్, స్మార్ట్ పిసిబీ వంటి అధునాతన డివైన్ పరికరాలను ≫2



సోమవారం కొప్పర్తిలో ప్రారంభించిన పరిశ్రమకు సిఎం జగన్ సమక్షంలో ఒప్పందం దృశ్యం

# ఎపిఐఐసి ఎండి ప్రవీణ్ కుమార్‌కు జైలుశిక్ష, జరిమానా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఎఎస్ అధికారి,ఎపిఐఐసి ఎండీ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది. గతంలో విశాఖపట్టణం కలెక్టర్‌గా ఉన్న సమయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని కోర్టుధిక్కకరణ కేసు నమోదైంది. భీమునిపట్టణం మండలంలోని కాపులప్పాడ గ్రామం పరిధిలో ఏడుఎకరాల భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేసి, నిషేధిత భూముల జాబితాలో చేర్చారని అభియోగాలు వచ్చాయి.ఈ భూములను నిషేదిత జాబితా నుంచి తొలిగించాలని 2017లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలైంది.పిటిషన్‌పై నేడు ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను ప్రవీణ్ కుమార్ ఉల్లంఘించారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ప్రవీణ్‌కుమార్‌కు రెండు వారాల జైలు శిక్ష, రూ.25వేల ≫2

# పవన్‌ను ప్రజలు నమ్మడం లేదు..

## - మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జులై 10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద, ప్రభుత్వం మీద చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు బహిరంగసభలో పవన్ కల్యాణ్ ≫2

# పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

## మహిళలను అవమానించడం తగదు: వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మహిళలను కించపరిచే రీతిలో మాట్లాడటమే కాకుండా, వ్యవస్థలను అవమానపరిచే దిశలో మాట్లాడటం సరికాదని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు. ఆయన వాలంటీర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వివరాలు కోరుతూ మహిళా కమీషన్ ద్వారా నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకు తీసుకుని వస్తున్న గ్రామ/వార్డు సచివాలయ వాలంటీర్లను అవమాన పరిచేరీతిలో మాట్లాడాన్ని బట్టి చూస్తే ఆయన ఎంతటి నీచస్థితిలో ఆలోచిస్తున్నారో అర్దమవుతుందన్నారు.ఏలూరు వారాహియాత్రలో భాగంగా పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో ఒంటరి మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని వ్యాఖ్యానించారు.ఇందుకు కేంద్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఇచ్చిన లెక్కలు తన దగ్గరున్నాయని వెల్లడించారు.

పవన్ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా వివాదస్పదంగా మారాయి,దాదాపు రాష్ట్రమంతటా పవన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, ఉద్యమాలు సాగుతున్నాయి. ఆయన దిష్టిబొమ్మలు తగులబెట్టారు. ఈ నేపథ్యంలో ఇందుకు స్పందన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పవన్‌పై విరుచుకుపడ్డారు.ఇష్టంవచ్చినట్లు వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. వాలంటీర్లుకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతుందనే అనుమానం కలుగుతోందన్నారు.పవన్ చెప్పుతున్న 30వేల ≫2




11-07Pg2exHMNWJQE:Layout 1 7/11/23 12:25 AM Page 1





సోమవారం ఢిల్లీలో కురిసిన భారీవర్షానికి నీటమునిగిన వాహనాలు

# ముంపు

≫ పడుతున్నారు. ప్రగతి మైదాన్ టన్నెల్ను తాత్కాలికంగా మూసివేశారు. ఆదేవిధంగా అటు హిమాచల్ ప్రదేశ్లో బియాస్ నది ఉగ్రరూపం దాల్చింది. ఈ నది ఉధృతికి ఇప్పటికే పలు చోట్ల వంతెనలు కొట్టుకుపోగా, రహదారులు బీటిపోయాయి. రానున్న గంటల్లో హిమాచల్ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలకు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని రాష్ట్రముఖ్యమంత్రి ప్రజలకు సూచించారు. హిమాచల్లో పలు నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. భారీ వృక్షాలు నేలకూలాయి. అటు ఉత్తరఖండ్, ఉత్తరప్రదేశ్లోనూ భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక యంత్రాంగం రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్న వారిని సాహసోపేతమైనమ ఆపరేషన్ చేపట్టి బియాస్ నదిలో చిక్కుకున్న ఆరుగురిని కాపాడారు.

**ఢిల్లీ వరద ముప్పుపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్**

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలకు యమునానది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే వార్నింగ్ మార్క్ను దాటిన నది నీటి మట్టం ప్రమాదకరస్థాయికి చేరువైంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వర్షాలపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతానికి ఢిల్లీకి వరద పరిస్థితి రాకపోవచ్చని పేర్కొన్నారు. ఇది ఒకర్నొకరు నిందించుకునే సమయంకాదు. ప్రజలకు సహాయం అందించేందుకు మనమంతా కలిసి పనిచేయాలి. యమునా నదిలో నీటిమట్టం పెరుగుతుండటంతో కేంద్ర జల కమిషన్ను సంప్రదించాం. అయితే ఢిల్లీలో వరదలు సంభవించే పరిస్థితులు ప్రస్తుతానికి లేవని నిపుణులు అంచనావేస్తున్నారు. అయితే పరిస్థితులకు అనుగుణంగా మేం సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నీటి మట్టం 206 మీటర్లు దాటితే యమునా నది పరిసరాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తాం అని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో రోడ్డు కుంగిన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. భారీ వర్షాల కారణంగా హాతినికుండ్ బ్యారేజ్ నుంచి హర్యానా మరింతగా ఈనటిని విడుదల చేసింది. దీంతో యమునా నది నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుత ఉన్న అధికారిక సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జివద్ద యమునా నది నీటిమట్టం వార్నింగ్ మార్క్ దాటి 204.63 మీటర్లకు చేరింది. రేపు మధ్యాహ్నానాకి నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి 205.5 మీటర్లకు చేరే అవకాశముందని అధికారులు అంచనావేస్తున్నారు. ఢిల్లీ మంత్రి అతిషి యమునా నది పరిస్థితి పర్యవేక్షించారు.

**వర్షాలపై సిఎం మోదీ సమీక్ష**

భారీ వర్షాలకు ఉత్తరాది రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతోపాటు హిమాచల్ప్రదేశ్, జమ్ముకశ్మీర్, పంజాబ్, హార్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నదులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. రోడ్లు, భవనాలు నీటిలో కొట్టుకు పోతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హార్యానా, జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీతోపాటు సమీప ప్రాంతాలకు వరద ముప్పు ఉందని హెచ్చరించింది. ఇప్పటికే యమునా నది వార్నింగ్మార్క్ను దాటి ప్రమాదకరస్థాయికి చేరువైంది. మరోవైపు దేశ వ్యాప్తంగా రిజర్వాయర్లలో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా తెలిపింది.

## లంకభూములు సాగు చేసుకుంటున్న
# రైతులకు పట్టాలు

### 54వేల ఎకరాల భూములు 19,176మంది రైతులకు పంపిణీ: సిఎం జగన్

**విజయవాడ, జులై10, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతులు తాము సాగు చేసుకుంటున్న లంకభూములపై హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం హక్కులు కల్పించనున్నది,ఆ దిశలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కార్యచరణను చేపట్టింది. కృష్ణా,గోదావరి నదీ తీరంలో ఉన్న లంక భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్న 19వేలమంది రైతులకు పట్టాలను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. మొత్తం 54 వేల ఎకరాల లంకభూములను రైతులకు డి.పట్టాలు ఇవ్వడం ద్వారా వాటిపై హక్కులు కల్పించే దిశలో తక్షణ కార్యచరణ చేపట్టాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి కృష్ణా,గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లో ఒండ్రు మట్టి ఒక దగ్గర చేరి కాలక్రమేణా సాధారణ భూములుగా మారి సారవంతంగా ఉండటంతో రైతులు వాటిని సాగు చేసుకుంటారు. ఈ భూములను మూడు కేటగిరిలుగా విభజించారు. గట్టుకు దగ్గరగా ఉండి వరద వచ్చినా కొట్టుకుపోని భూమిని ఏ- కేటరిగా,వీటికి అనుకుని కొంత నదిలోకి ఉన్న భూమిన బి.కేటగిరిగా,ఏ,బి కేటగిరిక ఆనుకుని వరదలోస్తే పూర్తిగా మునిగిపోయే భూమిని సీ- కేటగిరిగా విభజించారు. నిబంధనలకు అనుగుణంగా లంక భూములను కేటగిరి చేసే దిశలో అధికారులు చర్యలు చేపట్టారు,సి- క్లాస్ నుంచి బి- క్లాస్కు భూముల కేటగిరిని మార్చాలనే అంశాలకు సంబంధించి 2,628 ఎకరాలకు సంబంధించి అర్జీలు అధికారుల పరిశీలనలో ఉన్నాయి,జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, రివర్ కన్జర్వేటర్(ఇరిగేషన్ ఈఈ)లతో ఏర్పాటైన కమిటలు వాటిలో నిబంధనల ప్రకారం సుమారు 1,370 ఎకరాలు కేటగిరి మార్చేందుకు అనుమతిచ్చాయి. కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు,గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ఈ మూడు కేటిగిరిల్లో లంక భూములను సాగుచేసుకుంటున్న అనేక మంది రైతులు పట్టాలులేవు. తమకు పట్టాలివ్వాలని అక్కడి రైతులు అనేక ఏళ్లుగా ప్రభుత్వాలను కోరుతున్నారు,గత ప్రభుత్వాలు వారి అభ్యర్ధులపై తగిన స్పందన రాలేదు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి సమస్యను సానుకూల రీతిలో పరిష్కరించేందుకు సిద్ధమైంది. వివాదాల్లేకుండా సాగు చేసుకుంటున్న అర్హులకు పట్టాలిచ్చేందుకు వీలుగా లంక భూముల అసైన్డ్ నిబంధనలను సవరించింది. ఈ నిబంధనల ప్రకారం దరఖాస్తులు తీసుకోగా ఎనిమిది జిల్లాల నుంచి 19,282 దరఖాస్తులు వచ్చాయి,వాటిని పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది. ఎ- కేటగిరిలో 475.93 ఎకరాలను, 1,178 మందికి, బి.-కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకు అసైన్మెంట్ కమిటీలు ఆమోదం కుడా తెలిపాయి. ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు. సాధారణ వ్యవసాయ భూముల పంపిణీలో ఇచ్చే ప్రతి పట్టాపై తహసీల్దార్ సంతకం ఉంటుంది. అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికిపట్టాలు ఇవ్వనున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు. ఈ వారంలో ఏపీ మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది, ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు. త్వరలో లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలను ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం జగన్ చేపడతారు. ఈ రైతులు డీ-పట్టాలు ఇచ్చినప్పటికి,వీరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే వీలును కల్పించే దిశలోనే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదే సందర్భంలో సీఎం జగన్ రైతులకు రైతు భరోసా- పీఎంకిసాన్ సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సా రైతు భరోసా - వ్యవసాయానికి ఊతంగా అమలు చేస్తున్నారు. ఏటా రు.13,500 చొప్పున 5 సంవత్సరాలకు రు.67,500 పెట్టుబడి సాయం. పంట వేసేటప్పుడు, పంట కోసేటప్పుడు, సంక్రాంతి పండుగ నాటికి మూడు విడతలుగా, 49లక్షలమంది రైతులకు దాదాపు రు.6,500 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో 10,641 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులకు రైతుభరోసా కేంద్రాలద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు, ఈ-క్రాపింగ్ ద్వారా రుణాలు ఇప్పించడం దగ్గర నుండి ఇన్సూరెన్స్ వరకు, పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రు.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసారు. అంతే కాకుండా రైతులకు యంత్రసేవ పరిధిలో సహకారం అందిస్తారు,వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కలిస్తారు. లంక భూముల రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సహకారం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.



సమస్యలు పరిష్కరించాలంటూ మహాధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

# అంగన్వాడీ కార్యకర్తల 36గంటల మహాధర్నా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను సిఎం జగన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద దీక్షలను చేట్టారు. 36గంటల పాటు మహా ధర్నాలు కొనసాగుతాయి. ఈ ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ ఉద్యమంలో భాగంగా విజయవాడ ధర్నాచౌక్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు 36గంటల మహాధర్నా చేపట్టారు, ఈ నిరసనకు వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణా కంటే అదనంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించకపోతే సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యలు పరిష్కరించడం మానేసి, దీక్షలో పాల్గొంటే ఉద్యోగాల నుంచి తొలిగిస్తామంటూ బెదిరిస్తున్నారని ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు వెల్లడించారు.

తమకు ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న జీతాలను, బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ కోరారు. గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ ప్రయోజనాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక దీక్షలు చేస్తామని హెచ్చరించారు. మంత్రిమండలి సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేసారు, అంగన్వాడీ కార్యకర్తలు అనంతపురం, విశాఖపట్టణం అనకాపల్లి, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, కడప తదితర జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద అంగన్వాడీ కార్యకర్తల దీక్షలు కొనసాగుతున్నాయి.

# పవన్కు మహిళా కమిషన్ నోటీసులు

≫ మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్ చేసారు. యువతి చెడిపోవడానికి పవన్ సినిమాలే కారణమని చెప్పారు. పవన్ మహిళలను ఉద్దేశించి చేసిన పవన్ వ్యాఖ్యలపై భారీగానే ఫిర్యాదులు వస్తున్నాయని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ఈ మెయిల్స్ ద్వారా మహిళా సంఘాలు, వాలంటీర్లు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో పవన్కు నోటీసులు జారీ చేస్తున్నట్లు వాసిరెడ్డి పద్మ తెలిపారు. వాలంటీర్లపై పవన్ విషయం కక్కుతున్నారు. ఆయనకు ఏఇంటిలిజెన్స్ అధికారి చెప్పారో సమాధానం చెప్పాలన్నారు. ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. పవన్ చెప్తున్న 30వేల మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్చేసారు. "రాష్ట్రంలో ముప్పయి వేలమంది మహిళలు మాయమయ్యారని, దీనికి వాలంటీర్లు కారణమని కేంద్ర ఇంటలిజెన్స్ మీకు చెప్పినట్లు వ్యాఖ్యానించారు. సమాజంలో మహిళ భద్రతపై భీతిగోలిపే మీ కామెంట్లుకు ఆధారాలు ఏంటీ? మీ వ్యాఖ్యలే ఒంటరి మహిళ గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నాయి. ఎంత మంది ఒంటరి మహిళలను వాలంటీర్లు సంఘ విద్రోహులకు అప్పగించారని కేంద్రం మీకు చెప్పింది? దీనికి ఆధారాలు మీకు చూపారా? నిరాధార ఆరోపణలతో మహిళలను భయభ్రాంతులకు గురిచేసే మాటలను రాజకీయం కోసం మాట్లాడుతున్నారా? మీరుచెప్పిన మహిళల అదృశ్య లెక్కలు, ఆధారాలను 10రోజులుగా మహిళా కమీషన్కు మీరు తెలియపరచాలని మహిళా కమీషన్ తన నోటీసులో పేర్కొంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 842573
2nd Prize Rs.7000/- 57400
3rd Prize Rs.3500/-
02998 04802 14882 25988 38035
38881 41014 50576 62877 77912
4th Prize Rs.200/-
0427 0649 2569 4677 5317 6390 6561
8351 8576 9952
5th Prize Rs.100/-
0088 0628 1053 2370 3793 3995 7595
8515 9155 9164
6th Prize Rs.50/-
0145 1164 2981 4232 5246 6738 8652
0186 1192 3016 4245 5305 6773 8776
0188 1230 3034 4246 5518 6970 8873
0297 1247 3102 4342 5532 7027 8955
0376 1289 3363 4366 5555 7097 9081
0399 1373 3402 4394 5720 7165 9486
0474 1411 3438 4493 5876 7262 9617
0601 1454 3477 4570 5961 7367 9619
0794 1645 3623 4624 5979 7459 9838
0917 1768 3677 4783 6322 7537 9996
0938 1884 3721 4928 6389 7549
0971 1953 3809 4980 6475 7787
1027 2188 3862 4995 6589 7853
1089 2892 3893 5047 6624 8039
1096 2961 4073 5078 6712 8343

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 485837
2nd Prize Rs.7000/- 52687
3rd Prize Rs.3500/-
17138 32198 57943 58648 62439
72284 72646 73176 78667 96884
4th Prize Rs.200/-
1735 2227 2595 6077 6633 7858 8068
8257 8395 8728
5th Prize Rs.100/-
0476 0839 2673 3653 4400 6927 8246
8642 9048 9200
6th Prize Rs.50/-
0286 1397 2596 4427 6283 7947 9230
0374 1400 2929 4428 6500 8021 9331
0475 1660 2935 4457 6574 8022 9441
0518 1777 2952 4743 6748 8039 9503
0576 1779 3032 4785 6757 8226 9581
0630 1820 3134 4798 6842 8255 9609
0729 1823 3164 4933 6843 8556 9615
0744 2021 3501 5237 6940 8578 9634
0871 2125 3557 5602 6976 8586 9740
0931 2208 3629 5856 7083 8619 9779
1010 2245 3916 6006 7222 8809
1082 2264 3929 6052 7263 8850
1113 2340 3997 6068 7374 9046
1346 2512 4069 6126 7414 9127
1359 2546 4245 6149 7849 9185

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:10/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 167995
2nd Prize Rs.7000/- 77816
3rd Prize Rs.3500/-
00620 00787 04748 14122 18304
39658 45430 51923 62721 80428
4th Prize Rs.200/-
1723 1739 1922 3672 3702 5444 5724
6149 7894 8453
5th Prize Rs.100/-
1002 1039 1421 3198 4057 6575 7135
7722 9338 9435
6th Prize Rs.50/-
0044 1220 2349 3894 5206 7093 8420
0098 1239 2432 3989 5348 7213 8549
0173 1276 2495 4040 5599 7331 8821
0191 1290 2548 4046 5887 7499 8930
0269 1305 2696 4068 5995 7536 9050
0456 1535 2903 4110 5996 7635 9304
0799 1607 2910 4368 6111 7646 9567
0825 1650 2917 4391 6151 7698 9688
0921 1810 2971 4414 6278 7782 9922
0946 1854 3039 4453 6344 7809 9986
0973 1962 3043 4495 6438 7813
1049 2150 3479 4588 6517 7828
1063 2194 3484 4608 6955 7862
1140 2202 3848 4801 6968 7973
1144 2283 3878 4977 7092 8346

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 526749
2nd Prize Rs.7000/- 14096
3rd Prize Rs.3500/-
00910 02254 27965 34651 35074
37345 42883 42903 52931 57728
4th Prize Rs.200/-
1111 1840 2548 5408 5514 6968 8432
9214 9449 9568
5th Prize Rs.100/-
2484 4780 4884 5302 6427 6877 7693
9533 9583 9859
6th Prize Rs.50/-
0137 1451 2978 3960 5512 7377 8993
0180 1465 3079 4115 5540 7686 9117
0257 1568 3113 4401 5714 7786 9138
0383 1721 3133 4404 5787 8044 9378
0422 1870 3273 4406 6009 8103 9513
0489 1901 3322 4720 6304 8373 9549
0691 1945 3393 4776 6444 8487 9582
0703 2022 3435 4778 6593 8706 9589
0833 2026 3575 4913 6625 8731 9700
0875 2264 3657 5119 6692 8765 9968
0991 2367 3768 5135 7034 8849
1061 2487 3788 5207 7228 8890
1128 2589 3866 5276 7297 8917
1144 2714 3870 5293 7332 8923
1287 2974 3933 5454 7346 8971

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 364772
2nd Prize Rs.7000/- 24128
3rd Prize Rs.3500/-
01763 01906 05874 16158 26230
44957 62408 66436 67149 82535
4th Prize Rs.200/-
1103 1887 2395 3254 3542 4119 4670
9438 9473 9927
5th Prize Rs.100/-
0924 1150 1281 1506 1865 2214 3709
4912 5093 5532
6th Prize Rs.50/-
0095 1032 2357 3703 5170 6694 8790
0101 1056 2370 3744 5211 6730 8844
0129 1194 2386 3888 5229 6763 9035
0159 1228 2448 3946 5239 7182 9040
0236 1367 2481 3984 5330 7446 9133
0258 1424 2541 4040 5438 7651 9192
0397 1553 2647 4078 5446 8030 9346
0537 1598 2676 4143 5480 8041 9919
0648 1628 2835 4171 5528 8294 9924
0724 1640 2959 4203 5659 8335 9974
0770 1777 3031 4600 5917 8426
0863 1966 3048 4663 6119 8440
0909 2126 3210 4954 6164 8471
0972 2202 3252 5035 6467 8509
0976 2351 3481 5085 6561 8529

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 275384
2nd Prize Rs.7000/- 81302
3rd Prize Rs.3500/-
00850 21155 26530 36757 40806
55113 56677 82936 85444 98789
4th Prize Rs.200/-
0621 1486 2191 2925 3399 3833 4367
6830 8386 9492
5th Prize Rs.100/-
1334 1872 2809 5158 5843 6348 7145
8248 8811 9895
6th Prize Rs.50/-
0029 1259 3062 5041 6347 7565 8662
0197 1328 3107 5088 6415 7637 8728
0264 1356 3161 5124 6485 7654 8876
0300 1377 3347 5209 6513 7660 8877
0679 1983 3365 5248 6690 7754 8920
0733 1987 3524 5254 6715 7856 9020
0734 2014 3757 5495 6873 7938 9251
0856 2032 3829 5529 6941 7952 9650
0962 2163 3838 5551 7046 8147 9742
0994 2174 4542 5624 7054 8261 9935
1031 2289 4640 5855 7083 8398
1074 2391 4747 5887 7125 8460
1108 2623 4903 5933 7213 8467
1142 2740 4943 5986 7450 8521
1209 2987 5022 6220 7454 8649

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 422952
2nd Prize Rs.7000/- 47677
3rd Prize Rs.3500/-
12961 15427 45112 49753 58189
73398 90487 92686 98839 99688
4th Prize Rs.200/-
0676 1894 2607 5778 5783 7006 7846
9176 9273 9891
5th Prize Rs.100/-
1298 1707 2609 4212 6396 6687 7387
7689 9577 9993
6th Prize Rs.50/-
0023 2074 3502 5892 6885 7857 9133
0080 2113 3565 5978 6932 7923 9168
0152 2173 3679 5985 6958 8003 9239
0195 2224 3719 6001 7034 8029 9390
0217 2226 3891 6016 7043 8367 9441
0371 2306 4340 6039 7166 8379 9561
0541 2319 5173 6086 7228 8481 9615
0613 2429 5178 6228 7274 8563 9661
1065 2562 5204 6268 7287 8669 9893
1187 2715 5409 6295 7311 8671 9940
1190 2732 5444 6386 7395 8677
1254 2937 5479 6520 7406 8742
1683 3284 5601 6728 7643 8924
1980 3306 5753 6755 7651 9006
2013 3318 5891 6861 7810 9107

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 781784
2nd Prize Rs.7000/- 26958
3rd Prize Rs.3500/-
16849 17190 33084 34905 39880
46434 88567 92516 96338 96844
4th Prize Rs.200/-
0059 0228 0687 3011 3694 4015 4033
6236 6761 8415
5th Prize Rs.100/-
0362 0442 1026 1648 2272 3630 4529
6259 9832 9901
6th Prize Rs.50/-
0046 0933 2517 4316 5900 6949 9224
0051 0934 2600 4366 5974 7037 9236
0062 1211 2734 4386 6002 7323 9433
0188 1371 3043 4415 6018 7498 9466
0251 1491 3076 4499 6170 7555 9565
0282 1495 3081 4558 6185 7911 9607
0342 1674 3109 4588 6220 7972 9677
0427 1708 3315 4644 6251 8090 9820
0506 1821 3365 4699 6256 8192 9834
0762 1906 3573 4700 6317 8381 9940
0806 2301 3657 4866 6340 8421
0851 2317 3736 4956 6383 8546
0870 2352 3829 4990 6605 8551
0897 2415 3952 5115 6606 8956
0905 2512 4309 5729 6817 9051

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 353628
2nd Prize Rs.7000/- 32332
3rd Prize Rs.3500/-
04376 09502 17009 19435 22693
26046 46121 65602 79942 83680
4th Prize Rs.200/-
1134 1386 3721 4115 5246 5739 6504
9587 9628 9900
5th Prize Rs.100/-
2486 3327 3429 5025 5452 6983 8766
9649 9692 9840
6th Prize Rs.50/-
0073 1600 2428 4444 5611 7257 9311
0385 1644 2589 4676 5616 7262 9351
0594 1654 2686 4751 5645 7561 9355
0730 1693 2777 4858 5689 7746 9470
0800 1728 3222 4926 5840 7811 9528
0801 1774 3534 4937 5976 7852 9535
0873 1863 3578 5043 6051 7914 9536
0879 1896 3730 5045 6088 7939 9580
0966 1934 3788 5053 6123 8038 9619
1071 2058 3842 5129 6159 8311 9660
1102 2068 3915 5130 6234 8499
1209 2126 4094 5419 6251 8604
1320 2152 4250 5425 6363 8909
1326 2178 4349 5431 6967 8941
1337 2364 4366 5600 7082 9064

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 432477
2nd Prize Rs.7000/- 54188
3rd Prize Rs.3500/-
03429 13833 15374 27814 32512
34862 46113 53668 77522 93334
4th Prize Rs.200/-
0605 2633 2851 3494 3848 4172 7687
8590 8642 8647
5th Prize Rs.100/-
1153 1443 1668 2377 2897 4351 4655
4849 7635 8133
6th Prize Rs.50/-
0182 1691 3315 5086 6481 7944 9546
0381 1720 3438 5106 6562 8234 9594
0482 1871 3532 5369 6595 8299 9612
0601 1906 3565 5459 6645 8303 9705
0614 1928 3569 5506 6969 8305 9749
0732 2014 3605 5751 7107 8452 9774
0804 2025 3704 5826 7227 8620 9922
0914 2052 4008 5966 7314 8720 9938
1137 2335 4196 6046 7360 8891 9979
1295 2467 4203 6133 7397 9010 9988
1458 2508 4214 6151 7572 9019
1494 2670 4300 6253 7580 9166
1517 2882 4473 6378 7651 9173
1608 3069 4912 6385 7748 9486
1674 3081 4932 6423 7848 9526

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 816657
2nd Prize Rs.7000/- 62932
3rd Prize Rs.3500/-
16307 27644 38447 49274 49946
51184 62643 73714 84930 95623
4th Prize Rs.200/-
0989 2498 2980 3227 3839 5265 5692
7504 8345 9159
5th Prize Rs.100/-
1852 1936 3391 4723 5372 6589 7542
8264 8684 8876
6th Prize Rs.50/-
0122 1748 3135 4884 6345 7497 8967
0263 1782 3191 4934 6406 7581 9256
0370 1792 3314 5231 6467 7637 9275
0452 1835 3369 5363 6760 7691 9298
0466 1875 3497 5402 6772 7832 9353
0622 1904 3501 5509 6799 7839 9377
0701 1979 3773 5618 6925 7914 9523
0750 2080 3978 5869 6984 8152 9538
1303 2171 4293 5946 7347 8309 9600
1342 2357 4480 5987 7382 8344 9694
1356 2438 4514 5995 7415 8431
1414 2751 4549 6120 7455 8493
1550 2857 4565 6209 7465 8572
1655 2935 4732 6231 7468 8671
1706 3042 4758 6239 7485 8818

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 237899
2nd Prize Rs.7000/- 61435
3rd Prize Rs.3500/-
15266 26232 37417 48643 59383
61977 72614 83911 94100 94758
4th Prize Rs.200/-
0621 2091 3782 4603 5360 5692 6000
6379 6984 9684
5th Prize Rs.100/-
0732 1753 4990 5626 7636 8454 8936
9147 9792 9832
6th Prize Rs.50/-
0186 1856 3862 5462 6463 7689 9068
0204 1954 4137 5561 6480 7767 9101
0445 2114 4218 5628 6553 7820 9213
0450 2318 4294 5659 6594 8055 9483
0552 2337 4407 5888 6602 8132 9517
0558 2522 4650 5892 6616 8200 9564
0643 2548 4788 5899 6662 8372 9628
0661 2585 4798 5992 6728 8407 9685
0699 3119 4814 6140 6781 8429 9686
1050 3166 4984 6243 6988 8443 9971
1139 3448 5055 6321 7143 8458
1246 3530 5089 6404 7176 8502
1449 3635 5116 6428 7461 8710
1733 3661 5244 6435 7586 8838
1777 3713 5316 6446 7629 8910

# కొప్పర్తిలో భారీ పరిశ్రమలు



కొప్పర్తిలో ప్రారంభమైన ఒక యూనిట్ను పరిశీలిస్తున్న సిఎం జగన్

≫ ఉత్పత్తి చేసే యూనిట్ స్థాపన రూ. 7,110 కోట్ల పెట్టుబడితో 7,210 ఎకరాల్లో యూనిట్కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,350 మందికిపైగా ఉద్యగ అవకాశాలు అందనున్నాయి. అనంతరం అరబ్ దేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎలిస్టా కంపెనీకి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న టెక్నోడోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సుమర్ ఎలక్ట్రానిక్ కంపెనీ వైఎస్ఆర్ ఈఎంసిలో రూ. 52 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తుల యూనిట్ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 286.11 ఎకరాల విస్తీర్ణంతో ఎపిఐఐసి వైఎస్ఆర్ ఇఎంసిఇ ఫేస్-1లో భాగంగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పిత్తి చేసే ఉద్దేశ్యంతో రూ. 127 కోట్ల పెట్టుబడితో సీసి కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డర్లు మెదలైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తుందని ఇందులో 1800 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. అనంతనం ఛాన్లప్లే ప్రైవేటు లిమిటెడ్ సంస్థ 100 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న సంస్థకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి శంకుస్థాన చేశారు. ఇవే కాక మరిన్ని సంస్థలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, మైనార్టీ శాఖామంత్రి అంజాద్ బాష, ఎం.పి. అవినాష్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఎస్పీ అన్బురాజన్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జడ్పిటిసి నరేన్ రామాంజనేయు రెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ను ప్రజలు నమ్మడం లేదు..

≫ ప్రసంగం వింటుంటే తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడినట్టుందని అన్నారు. రాజకీయంగా నైరాస్యం ఆవహించి పవన్ ఉన్మాదిగా మాట్లాడుతున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తను అధికారంలోకి వస్తే ఆయన ప్రజలకు ఏం చేస్తాడో చెప్పాలి కానీ, నిత్యం జగన్మోహన్రెడ్డిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిందించడం వల్ల ఆయనకి ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలు ఆయన కిరాయి కార్యకర్తలకు, సైకో ఫ్యాన్స్ కు నచ్చొచ్చు కానీ, పచ్చి అబద్దాలు మాట్లాడుతున్న పవన్ కల్యాణ్ను జనం నమ్మడం లేదని అమర్నాథ్ అన్నారు. పవన్ కల్యాణ్ తరచూ తన సమావేశాలలో చెప్పులు చూపిస్తున్నాడని, ఆయన మాటలకు విసిగిపోయిన జనం ఆయనకే చెప్పులు చూపించే పరిస్థితి దగ్గర పడిందని అమర్నాథ్ చెప్పారు. ఎన్సిఆర్బి నివేదిక ఆధారంగా పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటల్లో నిజం లేదని, అవికాకి లెక్కలా? చంద్రబాబు ఇచ్చిన కాగితం లెక్కలా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడైనా గౌరవించారా? అని అయిన ప్రశ్నించారు. చంద్రబాబును తప్పవేరే ఎవరిని గౌరవించని సంప్రదాయం పవన్ కళ్యాణ్ది అని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సినిమా రంగానికి చెందిన కమెడియన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని పవర్ స్టార్గా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఎందుకు గెలవలేక పోతున్నరని అమర్నాథ్ ప్రశ్నించారు. ఆయన నిలకడ లేనితనం, అనాలోచిత నిర్ణయాలే దీనికి కారణం అని అన్నారు. పవన్ కల్యాణ్కి అవసరం వచ్చినప్పుడు తల్లిని, సెంటిమెంట్ కోసం భార్యని తెరమీదకు తీసుకొస్తూ ఉంటారని, వీరిని వైఎస్సార్సీ నాయకులు పల్లెత్తు మాటైనా అన్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భార్యని తల్లిని తెలుగుదేశం పార్టీ నాయకులు అవమానిస్తే, ఆయన అనుకూలమైన పత్రికలలో వార్తలు రాయిస్తే వాళ్లని ఏమీ అనలేని ఆయన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం వైసెస్ఆర్సిపి రార్యకర్తల మీద ఒంటికాలుపై లేవడం దేనికని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి ముస్సోరిలోని ఐఏఎస్ ట్రైనింగ్ సెంటర్లో చెపుతున్నారు అంటే ఆ వ్యవస్థ ఎంత బలమైనతో పవన్ కళ్యాణ్కి అర్థం కావట్లేదని మంత్రి అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పవన్ కళ్యాణ్ అవమానపరచడానికి తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. పవన్ కళ్యాణ్కు ధైర్యం ఉంటే వాళ్లు అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తామని, ఉన్న పథకాలన్నీ రద్దు చేస్తామని చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా అవాస్తవాలు పక్కన పెట్టి వాస్తవాలు తెలుసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అమర్నాథ్ హితవు పలికారు.

# జరిమానా

≫ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆ వెంటనే తీర్పు అమలును ప్రవీణ్కుమార్ న్యాయవాది ద్వారా చేసిన అభ్యర్ధన మేరకు నాలుగువారాలకు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**11-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
నవమి రా.09-44; అశ్విని రా.11-12
వర్జ్యం రా.07-19 ల 08-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** సామాన్య ధన లాభం. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన యోగ సూచనలున్నాయి.

**కుంభం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# షార్‌లో తుది ఏర్పాట్లు, వివిధ పరీక్షలు

## చంద్రయాన్-3 ప్రయోగ ముహూర్తం దగ్గరవుతోంది

## అందరి చూపు ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌పైనే



రాకెట్ శీర్షభాగంలో భద్రంగా ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జులై 10 ప్రభాతవార్త:** జాబిల్లి రాక కోసం, వెన్నెల వెలుగుల కోసం పక్షం రోజులకోసారి ఆకాశం ఏ విధంగా ఎదురు చూస్తుందో, చంద్రయాన్-3 ప్రయోగం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే 3900 కిలోల బరువైన చంద్రయాన్ భద్రంగా ఎల్‌విఎం3 రాకెట్‌లో గువ్వలా ఒదిగి ఉంది. ఈ శాటిలైట్‌ను ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ నిర్ణీత కక్ష్యలోకి చేర్చవలసి ఉంది. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించిన తుది పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక లాంచ్ రిహార్సల్స్ ముగించుకొని ఎల్‌ఎబి సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొనాల్సి ఉంది. మిషన్ సంసిద్ధత సమావేశం కూడా ముగిసిన తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. రాకెట్ ప్రయోగం కోసం దేశ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఎదురు చూస్తున్నారు.

**ఇది అత్యాధునిక ఉపగ్రహం**

ప్రపంచంలోని అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గ్రహాల పరిశోధనలకోసం అద్భుతాలే సృష్టిస్తున్నారు. చంద్రయాన్-3 కూడా అలాంటిదే. చంద్రునిపై పరిశోధనలు శాస్త్రవేత్తలకు కొత్తకాదు. అయితే ప్రస్తుతం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3లో కూడా విశ్వవ్యాప్తంగా అవసరమైన పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. ఈ పరిశోధనలతో చంద్రునిపై ఉన్న అద్భుత రహస్యాలను కనుక్కొని ప్రపంచ మేధావులు అటువైపు దృష్టి సారించి భారత్‌కు జేజేలు పలికే విధంగా తమ సామర్థ్య ఉంటుందని ఇస్రో పెద్దలుకూడా నమ్ముతున్నారు. గతంలో మంగళ్‌యాన్ ప్రయోగం మొదటిసారి విజయవంతమైంది. చంద్రయాన్-1, చంద్రయాన్-2 కూడా పాక్షిక విజయాలు సాధించినప్పటికీ మన సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి తెలిసివచ్చింది. ఇప్పుడు చంద్రయాన్-3 ఆ దిశలో దిగ్విజయం సాధిస్తే త్వరలోనే సూర్యగ్రహంపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని పంపించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వలంటీర్లు

# సచివాలయాల వలంటీర్ల ఆందోళన

## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌ను తమకు క్షమాపణ చెప్పాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు ఆందోళన చేపట్టారు.ఒంటరి మహిళల అదృశ్యానికి గ్రామ/వార్డు సచివాలయా వాలెంటీర్లు కారణమవుతున్నారంటూ పవన్ కల్యాణ్ ఏలూరులో వారాహియాత్రలో వ్యాఖ్యానించారు. ఈ అంశం తీవ్ర వివాదానికి దారితీసింది. రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ప్రజలకు సేవ చేస్తున్న తమ పట్ల,తమ వ్యవస్ద పట్ల జనసేన అధినేత అనుచితంగా వ్యాఖ్యానించారిని అభియోగించారు.పవన్ కల్యాణ్‌కు మీ ఇంట్లోనేవారే మహిళలే కన్పిస్తున్నారా? అని ప్రశ్నించారు. వాలంటరీల్లో 60శాతం వరకు మహిళలున్నారనే ఇంగితం లేని స్దితి పవన్ మాట్లాడారని వారు మండిపడ్డారు.నోటికి ఏదీ వస్తే వాగే విధానం మాట్లాడుకోవాలన్నారు.ఇంత నీచంగా వ్యవహరించే పవన్‌కు మహిళలు గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతంలో వాలెంటీర్లు రోడ్లపైకి వచ్చిన పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఆయన దిష్టిబొమ్మలను, చిత్రపటాలను దగ్ధంచేసారు. ఎన్టీఆర్,కృష్ణా, గుంటూరు, ఏలూరు. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, విశాఖ, శ్రీకాకుళం అనకాపల్లి తదితర జిల్లాల్లో పవన్ కల్యాణ్ చిత్రపటానికి చీరలు కట్టి,బొట్టుపెట్టి వాలెంటీర్లు ఆందోళన చేపట్టారు. కొన్ని చోట్ల పవన్ చిత్రపటాలను చింపిపారవేసారు. వాలెంటీర్లు పవన్ రాజకీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు.ఈ వ్యవస్దను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆయన తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.విజయనగరం,బాపట్ల ప్రాంతాల్లో పవన్‌కు వ్యతిరేకంగా గ్రామ వాలంటీర్లు ఆందోళన చేసారు.



## భక్తులు దైవనామస్మరణ చేయాలి

### విశ్వప్రియతీర్థస్వామి

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భక్తులు దైవనామస్మరణతోనే ముక్తి పొందుతారని ఉడిపి అడ్మార్ మఠం మఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి ఉద్ఘాటించారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, పారుపత్తేదార్ ఉమామహేశ్వర రెడ్డి ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ఆలయంలోపల కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేయించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆధ్యాత్మికనగరంలో భజనకళాకారుల శోభాయాత్ర

### గోవిందనామస్మరణలతో పులకింత



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం, దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం తిరుపతిలో భజనమండళ్ల కళాకారుల శోభాయాత్ర జరిగింది. మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం సుప్రభాతం, సాామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. చివరిరోజు 12వతేదీ బుధవారం ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద భజనమండళ్ల కళాకారులు భారీగా మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు.

# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు

## నిరంతరం నిఘా ఏర్పాటు

### క్షతగాత్రులకు తక్షణచికిత్సఅందించేలా యాక్షన్‌టీమ్



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా వందశాతం చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో నిరంతరం నిఘా ఉంచి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఘాట్‌రోడ్లపై పూర్తిగా ప్రమాదాల నివారణేగాక అదుపుతప్పి యాత్రికుల వాహనాలు ప్రమాదానికి గురైనా క్షతగాత్రులను వెంటనే చికిత్సనిమిత్తం తిరుపతి స్విమ్స్,బర్డ్‌ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా యాక్షన్‌టీమ్‌ను ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడిపరిపాలన భవనంలోని ఇఒ ఛాంబర్‌లో తిరుమల ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు తీసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం, వైద్య,ఆర్టీసి, రవాణా, బర్డ్,పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పి కొండయ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఎస్టేట్ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, బర్డ్ ఆర్ఎంఒ డాక్టర్ కిశోర్, స్విమ్స్ డాక్టర్ రామ్, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, డిటిసి సీతారామిరెడ్డి, జిల్లా ప్రజారవాణా అధికారి జితేంద్రనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఘాట్‌రోడ్లలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి,అక్కడ వందశాతం నిఘా పెంచాలన్నారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రమాదాలనివారణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలు జరిగినా క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు, వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. స్విమ్స్ ఆస్పత్రి వద్ద ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలన్నారు మొదటిఘాట్‌రోడ్లో ప్రమాదకరమైన అవ్వాచారికోన, కపిలతీర్థం పైభాగంలో, మాల్వాడిగుండం వద్ద రోలర్ పోస్టర్ బ్యారియర్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. తిరుమలలో ప్రీపెయిట్ ట్యాక్సీసేవలను అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలను గుర్తించి పూర్తిగా నిషేధించాలన్నారు. టిటిడి సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటుచేయాలని ఇఒ ఆదేశించారు. తిరుమలలో ఉచితబస్సు ధర్మరథాలను భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనంగా నడిపేలా,మరిన్ని బస్సులు తీసుకురవాలన్నారు. తిరుమల ఘాట్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు,భక్తులు చేపట్టాల్సినవి, చేపట్టకూడనివి రికార్డుచేసి ఆర్టీసి బస్సుల్లో ఆడియోసిస్టమ్‌ద్వారా వినిపించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను స్వస్థలానికి చేర్చిన పోలీసులు

## పలు రాజకీయ పార్టీల సహకారం

## అతివేగమే ప్రాణాలు తీసింది

## జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి




**శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు సంబంధించిన మృత దేహాలను సోమవారం పోస్టుమార్టం జరిపి కుటుంబసభ్యులకు అప్పగించారు. హృదయవిదారకమైన ఈ సంఘటనలు దురదృష్టకరమని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఎస్‌పి పరమేశ్వరరెడ్డి శ్రీకాళహస్తి చేరుకున్నారు.మృతుల కుటుంబసభ్యులు బెంగుళూరు, విజయవాడ నుంచి శ్రీకాళహస్తి చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ బంధువుల రోదనలు, అర్తనాదాలు, హాహాకారాలతో నిండింది.పోస్టు మార్టంకు డాక్టర్లు సహకరించగా రాజకీయ పార్టీలు పార్టీలతో సంబంధం లేకుండా వైఎస్సార్సీ, తెలుగుదేశం నాయకులు సహకరించారు. అయితే అతివేగమే ప్రాణాలు తీసిందని జిల్లా అధికారులు అభిప్రాయపడ్డారు. తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు వస్తున్న భక్తులు కొన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్‌పి సూచించారు.

**డ్రైవర్ల నిర్లక్ష్యం: ప్రాణ సంకటం:**

దూర ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీకాళహస్తికి వస్తున్న యాత్రికులు నేడు వాహనాల సంఖ్య పెరగటంతో సొంత వాహనాల్లో వారే డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నారని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు. అతివేగం ఎంత పులకరింపజేస్తుందో అంతే ప్రాణ హాని కల్గిస్తుందని వివరించారు.ఈ వాస్తవాన్ని వాహనం నడిపే వారు గుర్తుపెట్టుకోవాలని సూచించారు.అతివేగాన్ని జాతీయ రహదారిలో నియంత్రించుటకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ఖచ్చితంగా అమలు చేస్తున్నారన్నారు.

**అతివేగమే ప్రమాదానికి కారణం:**

మిట్టకండ్రిగ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురుమృతి చెందిన సంఘటనకు కారణం అతివేగమే అని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. తిరుమలేశుని దర్శించుకొని స్వయంగా కుటుంబసభ్యులతో తానే డ్రైవింగ్‌చేసుకుంటూ రమేష్ వచ్చారని వివరించారు.సుదీర్ఘ,సుదూర ప్రయాణం రెస్ట్ లేకపోవటంతో డ్రైవింగ్ చేయటంతో ప్రమాదం జరిగి ఉంటుందని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు.డ్రైవర్లను నియమించుకోకపోవటం వాహన యజమానులే నడపటం నిద్రలేమి,విశ్రాంతి లేక పోవటంతో క్షణిక కునుకుపాటుతో కుటుంబాలకు కుటుంబాల్లోని అందరి ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయని ఎస్‌పి అభిప్రాయపడ్డారు.ఆదివారం తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న విజయవాడ వాసుల కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనటంతో ఆరు ప్రాణాలు గాలిలో కనురెప్పపాటులో కలసి పోయాయన్నారు.

**పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసారు**

విజయవాడ నుంచి తిరుమలేశుని దర్శనానికి వచ్చి తిరుగుపయనంలో శ్రీకాళహస్తివద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు చేర్చటానికి పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు.ఈ పరిశీలనల్లో అదనపు ఎస్‌పి కులశేఖర్, రేణిగుంట డివైయస్‌పి భవ్యకిషోర్, సిఐలు అంజూ యాదవ్, మల్లికార్జున్, ఆర్‌డిఓ కెయస్ రామారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవనోపాధి, ఆర్థిక పతిపత్తే ప్రభుత్వ లక్ష్యం

## మహిళల ఆర్థికాభివృద్ధికే 'శ్రీనిధి' ఏర్పాటు: ఎండి నాంచారయ్య



ఎగువవీధి గ్రామంలో స్త్రీనిధి క్లస్టర్‌ను పరిశీలిస్తున్న ఎండి నాంచారయ్య

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 10 ప్రభాతవార్త:** సమాజంలో కీలకమైన మహిళల ఆర్థికాభివృద్ధికే యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'శ్రీనిధి'ని ఏర్పాటు చేసారని శ్రీనిధి ఎండి నాంచారయ్య అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధిలో ఏర్పాటు చేసిన కలంకారి యూనిట్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన పథకాలను వివరించారు. మహిళల అభ్యున్నతితోనే సంక్షేమం సాధ్యమని భావించి మహిళలకు 'సుస్థిన జీవనోపాధి-ఆర్థిక పతిపత్తి'కల్పించుటకు నిర్ణయించిందన్నారు.

**నెలకు మహిళల అదాయం రూ.20వేలు కావాలన్నదే సిఎం లక్ష్యం:**

ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు కనీసం రూ.15 నుంచి 20వేలు ఆదాయాలు రావటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీనిధి పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని నాంచారయ్య తెలిపారు.ఈ అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మహిళలను 'మహారాణులు చేయాలనే మహోన్నత' లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ సున్నావడ్డీ,జగనన్న తోడు పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.దీనితో పాటు మహిళలు జీవనోపాధి కోసం నాలుగేళ్లలో స్త్రీనిధి ద్వారా రూ.3500కోట్లు రుణాలు 11శాతం వడ్డీకే అందించటం జరిగిందన్నారు. వారి జీవనోపాధులు పెంపుదలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్క సభ్యురాలికి స్త్రీ నిధి ద్వారా రూ.50వేలు నుంచి లక్ష వరకు అందించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో మహిళలు వారికి అనుభవం ఉన్న వివిధ రకాల వ్యాపారులు,వ్యవసాయం అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా వారి జీవనోపాధి పెంపొందించే లక్ష్యం కోసం స్త్రీనిధి పని చేస్తుందని అందులో భాగంగా కలంకారి లాంటి యూనిట్లలో పని చేస్తున్న వారికి ఎంతో నైపుణ్యం కలిగిన వారు సొంతంగా మార్కెటింగ్ చేసుకునే సామర్థ్యం లేకపోవుట వలనే వారు నెల జీతంతో పనిచేస్తున్నారన్నారు. దీనికి సెర్ప్‌లో అసక్తి కల్గిన మహిళలకు అన్‌లైన్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు.సొంతంగా క్లస్టర్ యాక్టివిటీ చేసుకునే వారికి ప్రతిపాదనలు సిబ్బంది ద్వారా అందించాలని సూచించారు. జిల్లా అధికారులు సిఇఓ ఇంతియాజ్ చర్యలు చేపడతారన్నారు. దీనికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి కృషి చేస్తున్నారన్నారు.ఈ సందర్శనలో జిల్లా శ్రీనిధి ఏజిఎం హేమంత్‌కుమార్, ఏరియా కోఆర్డినేటర్ దినేష్‌బాబు,ఎపిఎం సిమునెయ్య, సప్తగిరి బ్యాంకుమేనేజర్ హరిప్రసాద్, శ్రీనిధి మేనేజర్లు వనజ,మురళి,కమ్యూనిటి కోఆర్డినేటర్లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను తట్టుకోలేక టిడిపి నిస్పృహలోకి జారిపోతుంది

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి, పేదప్రజల ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పైనా, ఆయన చేస్తున్న అభవృద్ధి సంక్షేమ పథకాలను తట్టుకోలేక ప్రతిపక్షాలకు గెలుపు ఆశలు సన్నగిల్లుతుంటే టిడిపి నిస్పృహలోకి జారిపోతుందని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాపారుల మధ్య గొడవలను కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌కు అంటగట్టే నీచపు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఎవరైనా కళ్లు తిరిగి కిందపడినా, జ్వరం వచ్చి పడుకున్నా దానికి వైసిపిదే బాధ్యత అనే స్థాయికి ప్రతిపక్షాలు చేరుకున్నారు నేతలు. మీడియాలో ప్రచారంకోసం రోజుకో ఎత్తుగడ వేస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు పెరిగిన ఆదరణ!

## ఆఫ్‌లైన్‌లో తిరుమలలో రోజుకు 400 టిక్కెట్లు జారీ

### టిక్కెట్లు పెంచాలని భక్తుల విజ్ఞప్తి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని డబ్బున్న భక్తులు కొంత దగ్గరగా స్వామివారిని సంతృప్తికరంగా దర్శించుకునేందుకు ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శన టిక్కెట్లకు భక్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తులు తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం గోకులం విశ్రాంతి భవనం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ఈ టిక్కెట్లు జారీ ప్రతిరోజూ ఉదయం 10గంటలకు మొదలవుతున్నా వారాంతం, రద్దీ రోజుల్లో భక్తులు ఉదయం 7-8గంటల సమయానికే గోకులం విశ్రాంతి భవనం వద్ద అదనపు ఇఒ కార్యాలయం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు వెయ్యి మాత్రమే జారీచేస్తున్నారు. ఇందులో ముందుగానే ఆన్‌లైన్‌లో 500 టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తిరుమలలో 400 బ్రేక్ టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో వందటిక్కెట్లు స్వామివారి దర్శనాలకు ముందురోజు కేటాయిస్తున్నారు. ఇందుకు ప్రతి భక్తుడు తమతమ ఆధార్‌కార్డు ఆధారంగా ఈ టిక్కెట్లను పొందుతున్నారు. శ్రీవాణిట్రస్ట్ క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు భక్తులు 10,500 రూపాయలు చెల్లించాలి. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్ విరాళాలకు, 500 రూపాయలు బ్రేక్ దర్శన టిక్కెట్‌కు చెల్లిస్తున్నారు. ఇలా ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌తో రోజువారీగా ఆఫ్‌లైన్‌లో మరో 200వరకు టిక్కెట్లు జారీచేయాలని పలువురు భక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు గంటసమయంలోనే పూర్తిగా జారీ అయిపోతున్నాయి. వారాంతం, రద్దీరోజుల్లో ఈదర్శన టిక్కెట్లకు మరింత డిమాండ్ ఏర్పడుతోంది. 2019లో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటును ప్రస్తుతం టిటిడి ఇఒ,అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రికగా అభివర్ణించారు. దళారీ వ్యవస్థను నియంత్రించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ చేపట్టింది. ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు 870కోట్ల రూపాయల వరకు విరాళాలు అందాయి. ఈ విరాళాలతో టిటిడి మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం,పాడుబడిన ఆలయాల పునరుద్దరణ, మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు నిధులను వ్యయం చేస్తున్నారు.

**దుమారంరేపినా పెరిగిన డిమాండ్:**

తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో దళారీవ్యవస్థను పూర్తిగా కట్టడిచేయడానికి ఒక్కో భక్తునికి 10,500 రూపాయలు లెక్కన విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేస్తోంది. ఈ టిక్కెట్లు కలిగిన భక్తులు ప్రతిరోజూ ఉదయం 10గంటలకు ఆలయంలోనికి చేరుకుని తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరుని ఆనంద నిలయంలో కులశేఖరపడి వరకు వెళ్లి మరీ దగ్గరగా కనులారా వీక్షించి ఆనందం చెందుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత శ్రీవాణి బ్రేక్ దర్శనానికి ఉండటంతో రోజురోజుకూ భక్తుల నుంచి డిమాండ్ కూడా పెరుగుతోంది.

ఈ నేపథ్యంలో ఇటీవల కొద్దిరోజులుగా శ్రీవాణి విరాళాలపై రాజకీయ దుమారం చెలరేగింది. అయితే భక్తులు మాత్రం తమ విశ్వాసాలను ఏమాత్రం కోల్పోలేదు. పైగా శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శన టిక్కెట్ల కోసం మరింతగా రెట్టింపవుతున్నారు. ఈ నేపథ్యంలో రోజువారీగా జారీచేస్తున్న 400 టిక్కెట్లను మరో 200వరకు పెంచాలని అత్యధికశాతం మంది భక్తులు తమ అభిప్రాయం వెలిబుస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న తక్కువ టిక్కెట్లతో భక్తులు కొందరు వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు తమకు ఒక్కరోజుల్లో గోవిందుని దర్శనం చేసుకోవాలనే సుముఖత చూపుతున్న వారంతా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపై మొగ్గచూపుతున్నారు. మరీ టిటిడి ఉన్నతాధికారులు దీనిపై సానుకూలంగానే స్పందిస్తారని భక్తులు ఆశిస్తున్నారు.

# నేటి నుంచి తెలుగురాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 10 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-యవ్వంతపూర్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07151 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11 నుంచి సెప్టెంబర్ 26 వరకు ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07152 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకీవీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్ద లూరు, నంద్యాల, డోన్ (ద్రోణాచలం), అనంత పురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**రాజ్‌కోట్-మహబూబ్‌నగర్-రాజ్‌కోట్ ప్రత్యేక రైళ్లు :**

ప్రతిసోమవారం రాజ్‌కోట్ నుంచి మహబూబ్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 09575 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు, తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి రాజ్‌కోట్ వెళ్లే నెంబర్ 07576 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు. ఈ నెల 15న శనివారం గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు బయల్దేరే నెంబర్05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ గోరఖ్‌పూర్ నుంచి శనివారం ఉదయం 8:30 గంటలకు బయల్దేరి ఆదివారం రాత్రి 7:30 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుటుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
సంఖ్య: 181/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 04.07.2023
శ్రీకాకుళం జిల్లాలో 01 పనికి అంచనా విలువ: రూ.33.00 లక్షలతో టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 17.07.2023, ఉ.11గం. నుండి 04.08.2023 మ.3గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం. 9100120666.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం శాఖ, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No. 10114/CL/Advt/1/1/2022-23 తేదీ: 10.07.2023

11-7Pg4 :Layout 1 7/11/23 12:24 AM Page 1



వార్త

మానవత్వం విజయం పొందాలంటే
సాత్విక శక్తి అవసరం.
- బాబా ఆమ్టే

# ఇటు మబ్బులు.. అటు వరదలు!

మబ్బులు చూసి ముంతలో నీళ్లు పారబోసుకున్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. ఖరీఫ్ సీజన్ ఆరంభంనుండే వానదేవుడు అదిగో ఇదిగో అంటూ రైతుల్లో ఆశలు కల్పిస్తున్నాడు. దట్టమైన మబ్బులు వస్తున్నాయి. మరోకపక్క ఈసారి అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని ఎంతో ముందుగానే ఉగాది నాడే పంచాగశ్రవణకర్తలు జోస్యం చెప్పారు. వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా వర్షాలకు ఇబ్బంది ఉండకపోవచ్చునని నైరుతి రుతుపవనాలు సకాలంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేశారు. అక్కడక్కడ వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ మబ్బులు అప్పుడప్పుడు కురుస్తున్న చిన్నచిన్న వర్షాలతో రైతులు ఆనందంతో సాగుకు శ్రీకారం చుట్టారు. పత్తి, మిర్చి లాంటి వాణిజ్యపంటలతోపాటు వరిసాగుకు నార్లుపోశారు. దాచుకున్న డబ్బుతో కొందరు, అప్పులు చేసి మరికొందరు పెట్టుబడిపెట్టారు. కానీ వర్షాలు ముఖంచాటడంతో సాగు చేసిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. చేతిలో ఉన్న డబ్బుతోసహా అప్పుతెచ్చిందంతా నేలలో పోశారు. మొలకెత్తిన మొక్కలు వాడుముఖంపట్టాయి. కానీ ఇప్పటికీ మబ్బులు మురిపిస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క భారీ వర్షాలంటూ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తూనే ఉన్నారు. కానీ దక్షిణభారతదేశంలో మబ్బులు రైతులతో దోబూచులాడుతుంటే ఉత్తరభారతంలో కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు విరుచుకుపడుతున్నాయి. ఇక్కడ వర్షాభావంతో రైతులు అల్లాడుతుంటే అక్కడ అతివృష్టితో వరదలు చేస్తున్న బీభత్సం కల్లోలం సృష్టిస్తున్నది. ఇప్పటికే వరదల వల్ల పదిహేనుమంది వరకు మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. రానున్న రెండురోజుల్లో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా ఢిల్లీలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లువచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌తో ప్రయాణి కులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల రికార్డుస్థాయిలో 1982 తర్వాత అత్యధిక వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను మూడోరోజు కూడా నిలిపివేశారు. అనేకచోట్ల కొండచరియలు విరిగి పడుతుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దక్షిణ భారత్‌లో కేరళ, కర్ణాటకలో కూడా వర్షాలు పడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. మొత్తంమీద అతివృష్టికి గురవుతున్న కొన్ని రాష్ట్రాలుతప్ప మిగిలిన భారతదేశవ్యాప్తంగా ఖరీఫ్‌పంటల సాగు ఇరవైఆరుశాతం మేరకు తగ్గుదల నమోదైంది.

నైరుతి రుతుపవనాల ప్రతికూల ప్రభావం ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, తదితర రాష్ట్రాలపై తీవ్రప్రభావం చూపుతున్నది. కేంద్ర, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం 20.32 మిలియన్‌ల హెక్టార్ల ఖరీఫ్ పంటలు సాగుఅయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ప్రధానపంట అయిన వరిసాగు విస్తీర్ణం ఇరవైశాతం తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఇబ్బందిగా కన్పిస్తున్నది. సాధారణంగా రోహిణికార్తెలో ఖరీఫ్‌సాగు మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలుపడితే దుక్కులు దున్నడం, నార్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తె బలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢ నమ్మకం. కానీ ఈసారి తీవ్రఆలస్యం కావ డంతో పరిస్థితి తలకిందులవుతుందేమోననే ఆందోళనలో రైతులు ఉన్నారు. మరోకపక్క 'ఎల్‌నినో' ముప్పు పొంచి ఉన్నదనే వార్తలు వెలువడుతున్నాయి. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత బాగాపెరిగితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులుసంభవిస్తాయి. దీని ప్రభావంతో అనేకదేశాల్లో రుతుపవనాలు గతితప్పి వర్షపాతం ఊహించనివిధంగా తగ్గిపోతుంది. చివరకి అది తీవ్ర దుర్భిక్షానికి దారితీసే అవకాశాలున్నాయి. దాన్ని ఎల్‌నినో ప్రభావం అంటారు. ప్రతి నాలుగునుంచి పన్నెండేళ్లకు ఒకసారి ఎల్‌నినో ప్రపంచం మీద పరుగెడుతూ ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, బ్రెజిల్‌తో పాటు అమెరికాలోని కొన్నిప్రాంతాలు గతంలో ఎల్‌నినో ప్రభావానికి గురయ్యాయి. భారత్‌లో కూడా దాని ప్రభావం తీవ్రంగాఉంటుంది. ఇండియాలో గడచిన నూటనలభైఏళ్లలో సంభవించిన కరవుల్లో అరవైశాతానికి పైగా ఎల్‌నినోవల్ల వచ్చినవేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూతాపంవల్ల రానున్నరోజుల్లో ఎల్‌నినోతరహా వాతావరణ వైపరీత్యాలు మరింతపెరిగే ప్రమాదంఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా పసిఫిక్‌మహాసముద్రం చల్లగానే ఉంటుంది. పొడివాతా వరణంలోఉండే ప్రశాంత మహాసాగరమే అంటారు. భూతాపం దుష్ఫలితంగా దాని ఉపరితలాల మీద ఉష్ణోగ్రత ఉన్నట్టు ఉండి 28 డిగ్రీలు మించిపోవడంతో ఉత్పాదకం ఉప్పటిల్లుతున్నది. 1982-83, 1997-98ప్రపంచానికి ఈ కారణంవల్లనే చేదు అనుభవాలు మిగిల్చాయి. ఆ సంవత్సరాల్లో వాతావరణ వైపరీత్యాలవల్ల దాదాపు అన్ని ఖండాల్లోనూ భారీవరదలు ముంచెత్తాయి. మరోకపక్క తీవ్రకరవు కాటకాలు తాండవించాయి. అదేసంకేతాలు ఈ యేడాది కూడా వెలువడుతున్నాయేమోననిపిస్తున్నది. ఖరీఫ్‌కువాతావరణం అంతగా అనుకూలిస్తున్నట్లు కన్పించడంలేదు. పాలకులు ముందస్తు ప్రణాళిక వ్యూహంతో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ అవసరమైన చేయూతనివ్వాల్సిన తరుణమిది.



ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

విల్సన్ మైజ్నర్



ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.

నేతాజీ

## ప్రజావాక్కు



### హాస్యాస్పదం కాదా?

**తన సొంత** పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీ వారి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరాలు కోరడం హాస్యాస్పదంగా విడ్డూరంగా ఉంది. పార్టీకి చెందిన కొన్ని వేలమంది సర్పంచ్‌లు, జెడ్‌పిటిసిలు, వార్డు కార్పొరేటర్లు ఎన్నికైనవారు ఉన్నారు. వారినెవరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఇలా సొంత ఎమ్మెల్యేలపై వేరే వారి చేత విచారణ జరిపించడం దారుణం. అసలు ఎమ్మెల్యేలు చేయడానికి ఏముంది? మీరు కోట్లు ఖర్చు పెట్టండి, మీకు అయిదు రెట్లుసంపాదించుకోవడానికి అవకాశం ఇస్తానని చెప్పి ఎన్నికల్లో ఖర్చు పెట్టించారు. వారు ఆ విధంగానే ఆ పనిలోనే ఉన్నారు. ఇంకా వారి పనితీరు అడగడం సిగ్గుచేటు. మీ బటన్ నొక్కుడు డబ్బులురాకపోతే వారు గడపగడపకు వెళ్లి శాపనార్థాలు భరించాల్సి వస్తున్నది. ఇంకా చెప్పాలంటే సర్పంచ్‌లనే నిర్బంధించి ఊళ్లలోకివెళ్లే దుస్థితికల్పించారు. ఇందుకు మీరుబాధ్యులుకాదా?

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఎవరికివారే యమునాతీరే!

కొన్ని అపార్ట్‌మెంట్లలో మనుషులమనస్తత్వాలు చాలా విచిత్రంగాఉంటాయి. అక్కడ మనుషులమధ్య ఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు. ఒకరికొకరికి సంబంధం లేని వింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసు విప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం. ఎవరైనా మంచి సలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డువస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్ర వేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్తత్వాలతోఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భ్రష్టుపట్టిపోయిన పోలీసు వ్యవస్థ!

**గత నాలుగు** సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవపరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమరవాణాలో భూకుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏది?

**జులై** మాసంలో పదిరోజులు గడిచినా, రాష్ట్రంలో వర్షాల జాడ లేకుండాపోయింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిపాటి వర్షాలకు రైతులు అదును దాటిపోతుందని ఆందోళనతో విత్తనాలు నాటితే మొలకలు బెట్లకు వచ్చి అవిసిపోతున్నాయి. పోసిన నారుమళ్లు విలవిల్లాడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రస్తుత వర్షాభావపరిస్థితుల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలి. దురదృష్టవశాత్తు పాలకుల్లో, అధికారుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్న స్పృహ లోపించింది. రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయే కంటే పంట విరామం మేలు అన్న భావనకు మానసికంగా సిద్ధం అవ్వాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

**పోషక** విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి రైతులుప్రకృతి వైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్పున్నా వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కోర్టు ధిక్కారం

**ఇటీవల** కాలంలో ప్రభుత్వ అధికారులు న్యాయస్థానం ఆదేశాలను పాటించకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడటం మరల కోర్టుచివాట్లు పెట్టడం నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఇందువలన కోర్టుల సమయం వృధా అవ్వడమే కాకుండా ప్రజలకు న్యాయం దక్కడం లేదు. మరోవైపు ప్రభుత్వానికి తలవంపులు కూడా! ఇలా వ్యవస్థనుభ్రష్టుపట్టించడం దుర్మార్గం, ఆయా అధికారులు ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

**పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరికర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారమవుతాము.**



ఎస్.రామకిష్టయ్య

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహామే జనాభా. ఒక నిర్ణీత కాలవ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, జీవావరణ జననరేటు అనే వివిధలెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు సమస్యపై అవగాహన కలిగించేందుకు యేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాల్లోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వంద కోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటింది. వచ్చే యాభైయేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారతదేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వసారి 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగాఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978, తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా రాష్ట్రంలో పట్టణ జనాభాశాతం 38.67గా ఉంది.

అంటే రాష్ట్రపట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్రం మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు 2037 వరకు 9, 2055 వరకు10 బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జులై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్టు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7శాతం. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచజనాభాలో సగం శాతాన్ని



ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం . ప్రజలు భూమికి భారమై, శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదలకంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయ్‌ల మధ్య అగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేక చోట్ల ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షి భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల భూవనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించిన జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి.

సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు, చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించిప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950 లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చుచేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వపథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాల్లో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం, జనజీవన శైలిని, ప్రమాణాలను వృద్ధిపరచడం జరిగింది. ఈ భూమిమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈవిషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢ నమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తిచేసి ప్రతిఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలుపంచుకున్న వారమవుతాము. ●

# మణిపూర్ వ్యవహారంలో అమెరికా జోక్యమెందుకు?

**కనుమ ఎల్లారెడ్డి**

భారత్‌లోని మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న దాడిలో ఇంకా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు ధ్వంసం అయ్యాయి. పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇప్పటికీ ఆరని కుంపటిగా మణిపూర్ మండుతూనే ఉంది. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో వాటిని సరిదిద్దక ఇంకా జరుగుతున్న నష్టాన్ని చూసి కూడా కేంద్ర పెద్దలు ఆ రాష్ట్రంలో ఎందుకు రాష్ట్రపతి పాలన పెట్టడం లేదు. ఇది అర్థంకాని విషయం. ఇక్కడ రాజకీయ కారణాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రపతి పాలన ప్రవేశపెడితే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తాత్సర్యం కేంద్రం చేస్తోంది. ఎందుకంటే మణిపూర్‌లో ఉండేది కాషాయ ప్రభుత్వం. అందుకనే కేంద్రం వెనుకంజ వేస్తోంది. ఇదిలా ఉండగా మణిపూర్‌లో పరిస్థితి చక్కదిద్దుతానంటూ అమెరికా ముందుకొచ్చింది. ఏం ఆశించి అమెరికా ముందుకు వచ్చిందో అర్థంకాని ప్రశ్న. విశ్వంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. యుద్ధంలో రెండు దేశాలు భారీగా నష్టపోయాయి. అనేక ప్రాంతాలు ఉనికి లేకుండాపోయాయి. యుద్ధ నివారణకు అమెరికా నడుం బిగించాల్సిందిపోయి యుద్ధాన్ని ఇంకా ఎగదోస్తోంది. ఇప్పుడేమో తగుదునమ్మా అంటూ భారత్‌లో తలదూర్చడం, భారత్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అవివేకం. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపు చేసి శాంతిదూతగా అమెరికా పేరు తెచ్చుకుంటే విశ్వం మొత్తం సంతోషిస్తుంది. విశ్వంలో శాంతిని నెలకొల్పి దేశాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయడంలో అమెరికా కృషి చేయాలి. అప్పుడే అందరూ అమెరికాను ప్రశంసిస్తారు. అంతేకాని ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చి ఆ దేశంపై పెత్తనం చేయడం అమెరికాకు తగదు. ఇప్పటికే వెనిజుల దేశంపై పలు ఆంక్షలు చేసిన అమెరికా అపప్రద మూటగట్టుకుంది. వెనిజులలో నిత్యావసరాలు, మందులు, ఆహారం అందకుండా ఆ దేశాన్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. ఇటువంటి కఠోర నిర్ణయాలు, విధానాలు అమలు చేసేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని వెనిజుల అధ్యక్షుడు జార్జి రోడ్రీగజ్ అసహనం వ్యక్తం చేశాడు. అతను అమెరికాపై ఈతీవ్రస్థాయిలో మండిపడ్డాడు. ఇవన్నీ భారత్ గమనించింది. ఇటువంటి తరుణంలో ఆసియాలో అది దక్షిణ ఆసియాలో ఉన్న భారత్, భారత్‌లో ఉన్న ఒక ఈశాన్య రాష్ట్రం అయినా మణిపూర్‌లో అమెరికా జోక్యం చేసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం. భారత్‌కు ఏ సమస్య అయినా సొంతంగా పరిష్కరించుకునే శక్తి ఉంది. మా దేశ వ్యవహారాలలో అమెరికా జోక్యం సహించమని భారత్ దీటుగా చెప్పింది. అమెరికా వాదన చూసేవారికి, వినేవారికి ఎబ్బెట్టుగా ఉంటుంది. నీకుచేతనైతే విశ్వంలో శాంతిని పూయించు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాని ఆపివేసేలా చేయాలి, ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో 6వ దేశం ఏది ఉండాలో లేక 10 శాశ్వత సభ్యదేశాలుగా చేసి తన పెత్తనం నిరూపించు కోవాలి. అంతేకాని మణిపూర్‌లో జోక్యం చేసుకోవడం, అక్కడ పరిస్థితి చక్కదిద్దుతా అనడం అనవసరం. ఇది సరైనది కాదు. ఒకవేళ అమెరికా జోక్యం చేసుకొని మణి పూర్‌లో శాంతిని నెలకొల్పితే భారత్‌పై ముప్పెటదాడి మొదలవు తుంది. భారత్ చేతకానితనం బయటపడుతుంది. ఇదే అదనుగా భావించి దాయాది దేశం పాకిస్థాన్‌పరిహాసం చేస్తుంది. కనుక భారత్‌లో అమెరికా జోక్యం తగదు. మణిపూర్‌లో త్వరలోనే సాధారణ వాతావరణం నెలకొంటుంది. పరిస్థితి కుదుటపడుతుందని ఆశిద్దాం. ●

# సామాన్యులకు సత్వర న్యాయం అందని ద్రాక్షేనా?



యేచన్ చంద్రశేఖర్

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రధానంగా నాలుగు స్తంభాల ఆధారంగా మనుగడ కొనసాగిస్తుంది. అందులో మూడవ స్తంభం న్యాయవ్యవస్థ. ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నాయో లేదో రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించడానికి ఏర్పాటు చేసినవ్యవస్థ. న్యాయవ్యవస్థ. భారతదేశ న్యాయవ్యవస్థలో భాగంగా 26జనవరి 1950న స్థాపించబడిన సుప్రీంకోర్టుతోసహా హైకోర్టులు, జిల్లా, మునిసిపల్, గ్రామ స్థాయిల్లో సబార్డినేట్ కోర్టులు పనిచేస్తాయి. వందమంది నేరస్తులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడకూడదు అన్న మౌలికసూత్రం ఆధారంగా పనిచేసే మన న్యాయవ్యవస్థ 'ఆలస్యంగా అందించే న్యాయం, న్యాయనిరాకరణతో సమానం' అనే విషయాన్ని కూడా స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే బాగుంటుంది. భారత న్యాయవ్యవస్థలో ఒక వ్యక్తిజాతి, లింగం, ఆర్థిక స్థితిగతులు, అధికారం తదితర అంశాలు న్యాయదేవతను ప్రభావితం చేయజాలవని, ఆమెదృష్టిలో అందరూ సమానమేనని, నిష్పక్షపాతంగా సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత తనే న్యాయం వెలువరిస్తుందని అంటారు. అయితే సమాజంలో పలుకుబడి గలవారు, సంపన్నులకోసం న్యాయస్థానాలు సెలవు దినాల్లో సైతం పనిచేసిన దృష్టాంతాలు చరిత్రలో ఉన్నాయి. 2002 నాటి గుజరాత్, గోద్రా అల్లర్లకు సంబంధించి తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించి ఉన్నతాధికారులను ఇరికించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ కేసు కోసం సెలవు దినం అయినప్పటికీ శనివారం 1, జులై 2023న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రత్యేకంగా సమావేశమవడం అలాంటిదే. తొలుత సుప్రీంకోర్టులో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఎస్ఓకా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సాయంత్రం 6.30 గంటలకు తీస్తా పిటిషన్‌ను విచారించింది. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య ధర్మాసనానికి కేసు బదలీఅయింది. శనివారం రాత్రి 9.15 గంటలకు దీనిపై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణచేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు బెంచ్ వెంటనే లొంగిపోవాలన్న గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. తీస్తా సెతల్వాద్‌కు ఏడు రోజుల మధ్యంతర రక్షణ కల్పిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్టప్రకారం మహిళగా ప్రత్యేక రక్షణ పొందేందుకు తీస్తా సెతల్వాద్ అర్హురాలని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులపై అప్పీలు చేసుకునేందుకు ఆమెకు సమయం ఇవ్వకపోవడం నిర్హేతుకమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తీస్తా సెతల్వాద్ కేసులో సుప్రీంకోర్టు చూపిన ప్రత్యేక చొరవ, సాధారణ విచారణ ఖైదీల కేసులలో కూడా చూపగలిగిన నాడు మన న్యాయవ్యవస్థ తప్పకుండా ప్రజల మన్ననలు చూరగొంటుంది. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్నమొత్తం ఖైదీలో దాదాపునాలుగు లక్షల మందికిపైగా విచారణ ఖైదీలుండడం మన న్యాయవ్యవస్థ నత్తనడకకు దర్పణంపడుతుంది. ఎందుకు సమాజంలో కేవలం పలుకుబడి గల నిందితులు మాత్రమే సత్వరన్యాయం పొందగలుగుతున్నారు. కోర్టుల దృష్టిని అంతగా ప్రభావితం చేయగల అంశాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే భారీఫీజులు వసూలు చేసే, పలుకుబడి గల న్యాయవాదుల ద్వారా మాత్రమే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్న విషయం మనకు బోధపడుతుంది. అయితే మధ్యాదాయ, స్వల్పాదాయ విచారణ ఖైదీలకు ఇంత భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి ఖరీదైన న్యాయవాదులను నియమించుకోవడం సాధ్యమయ్యేపనేనా? దేశంలోని మొత్తం విచారణ ఖైదీలలో దాదాపు 60శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందినవారు కావడంగమనార్హం. అంటే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా వారు విచక్షణకు గురవుతూ జైళ్లలో పడి మగ్గాల్సిందేనా? ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఏ రాజకీయవేత్తో, సెలబ్రిటీనో లేదా ధనవంతుడో అయితే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ పూర్తవుతుంది. దేశంలో కొందరు ప్రముఖ న్యాయవాదులు రూ.15 నుండి రూ.20 లక్షలు ఫీజులు వసూలు చేస్తూ సత్వరమే న్యాయప్రక్రియ పూర్తయ్యేందుకు దోహదపడుతున్నారు. అలా అని న్యాయవాదులందరూ అలాగే ఉంటారనుకుంటే పొరబాటే. మనదేశంలో కక్షిదారు ఆర్థిక స్థితిగతులను బట్టి పూర్తి ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజుతీసుకుని నిబద్ధతతో వ్యాజ్యాలు నడిపే న్యాయవాదులు లేకపోలేదు. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న ఖైదీలలో 77 శాతం మంది విచారణ ఖైదీలు అని తెలిస్తే ఆశ్చర్యం కలుగకమానదు. నేరం మోపబడి విచారణప్రక్రియ పూర్తి కానందున జైలులో ఉండే నిందితులను విచారణ ఖైదీలుఅంటారు. వీరిలో దాదాపు 60 శాతం మంది దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు. ఆందోళన కలిగించే మరోఅంశం ఏమిటంటే దేశవ్యాప్తంగా దాదాపు 50లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం. ఒక పక్క సాధారణ విచారణ ఖైదీలు దశాబ్దాలతరబడి న్యాయం కోసం పడిగాపులు పడుతుండగా మరోపక్కరాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నులు తమ అర్థబలం పరపతి, పలుకుబడులతో సత్వరం న్యాయ ప్రక్రియను పూర్తి చేయించుకోగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో బలం, పలుకుబడి లేక జైళ్లల్లో మగ్గుతున్న సాధారణ విచారణ ఖైదీల వెతలను గుర్తించిన సుప్రీంకోర్టు ఈ సమస్య పరిష్కారానికి కోర్టులలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు దిగువ కోర్టులకు జైలుకు బదులుగా బెయిలులాంటి మార్గదర్శకాలను సూచించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించినప్రగతి కనిపించడం లేదు. సమాజంలో పలుకుబడిగల రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నుల కోసం సెలవు రోజున కూడా పనిచేసే కోర్టులు సాధారణ విచారణ ఖైదీల కోసం కూడా అదేప్రక్రియను అవలంభించడానికి వారికి ఉన్న ప్రతిబంధకాలు ఏమిటో మరి. సుప్రీంకోర్టు, హైకోర్టులు జిల్లా కోర్టులు కేసులభారంతో సతమతమవుతుండడంతో న్యాయప్రక్రియలో అపారమైన జాప్యం ఏర్పడి వ్యాజ్యాలు దశాబ్దాలపాటు కొనసాగడానికి కారణమవుతున్నాయి. భారతదేశంలో న్యాయవ్యవస్థప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వ్యాజ్యం అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారంకావడంతో అనేకసందర్భాల్లో సామాన్య ప్రజలు న్యాయపరమైనచర్యలను భరించలేక తమ హక్కులు, దావాలను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్థికస్తోమత లేనివారికి ప్రభుత్వ న్యాయవాదిద్వారా ఉచితన్యాయ సహాయం అందించే సౌలభ్యం అందుబాటులో ఉన్న విషయం గురించి విస్తృత అవగాహనకల్పించాలి. కుప్పతెప్పలుగా పేరుకుపోతున్నకేసుల సత్వరపరిష్కారానికి న్యాయవ్యవస్థలో సరిపడామానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. న్యాయస్థానాలు ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుని విచారణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేయాలి. ●

# ఉత్తరకొరియాలో ఆహార కొరత..

## మరోవైపు రూ.5 లక్షల మద్యంతో కిమ్ విందు!



**ప్యాంగాంగ్, జులై 10:** ఉత్తరకొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా, ఈ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఉత్తరకొరియా నియంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు యుకే రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. అతడు అత్యధికంగా 7వేల డాలర్ల విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే యేటా 30మిలియన్ డాలర్లు వెచ్చిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసినట్లు వెల్లడించారు. ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం యేటా 9.6లక్షల డాలర్లను యేటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాకుండా కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మాహామ్, స్విస్ చీజ్‌ను ఉత్తరకొరియా దిగుమతి చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు వెల్లడించాడు. గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెరిగేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం విదితమే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పించిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికిత్స చేసే జల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకొనేవారు. కరోనా అనంతరం ఉత్తరకొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్లు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయింది.

# ప్రియురాలికి రూ.900 కోట్ల ఆస్తి రాసిచ్చిన ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోని

**రోమ్, జులై 10:** ఇటలీని సుదీర్ఘకాలం పాలించి తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధానమంత్రి సిల్వియో బెర్లుస్కోని ఇటీవల కన్నుమూశారు. అయితే వేల కోట్లకు అధిపతి అయిన సిల్వియో ఆస్తి పంపకాలకు సంబంధించి వీలునామాను ఇటీవల మీడియా సమక్షంలో వారసులకు చదివి వినిపించారు. ఇందులో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సిల్వియో తన 33 యేళ్ల ప్రేయసి కోసం ఏకంగా రూ.900 కోట్లను రాసిచ్చారు. 33 యేళ్ల మార్టా ఫాసినా అనే మహిళతో సిల్వియో బోర్లుస్కోని (86) ప్రేమాయణం నడిపారు. 2020 మార్చిలో వీరి బంధం మొదలైంది. ఇద్దరి మధ్య వయసులో దాదాపు 53 యేళ్ల వ్యత్యాసం ఉంది. ఫాసినాను సిల్వియో చట్ట ప్రకారం వివాహం చేసుకోనప్పటికీ, ఆమెను భార్యగా చెప్పేవారు. అందుకే తన వీలునామాలో ఆమె కోంస 100 మిలియన్ యూరోల అంటే దాదాపు రూ.905 కోట్లు ఆస్తిని రాసిచ్చారు. ఫాసినా కూడా రాజకీయ నాయకురాలే. ఇటలీ పార్లమెంట్ దిగువ ఛాంబర్‌లో 2018 నుంచి సభ్యురాలిగా కొనసాగుతున్నారు.



సిల్వియో స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీలోనూ ఆమె సభ్యురాలిగా ఉన్నారు. మీడియా టైకూన్‌గా, వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా పేరొందిన సిల్వియో సామ్రాజ్యం విలువ దాదాపు 6 బిలియన్ యూరోలకు పైనే. అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.54వేల కోట్లకుపైమాటే. చట్టపరంగా ఈయనకు ఇద్దర్ని వివాహం చేసుకోగా, మరో ఇద్దరితో డేటింగ్ చేశారు. సిల్వియోకు మొత్తం ఐదురుగు సంతానం. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని తన పెద్ద కుమార్తె మారినా, పెద్ద కుమారుడు పీర్ సిల్వియో చూసుకుంటున్నారు. వ్యాపారంలో ఎగ్జిక్యూటివ్ పదవుల్లో ఉన్న వీరికి, ఫిన్ఇన్వెస్ట్ ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటాలున్నాయి. సిల్వియో వీలునామాను ఇటీవల తన ఐదుగురు పిల్లలు, ఇతర సాక్ష్యుల సమక్షంలో చదవి వినిపించారు. ఆస్తుల్లో చాలా వరకు పిల్లలకే పంచిన మాజీ ప్రధాని, 100 మిలియన్ యూరోలను తన సోదరుడు పాలోకు రాసిచ్చారు. తన ఫోర్జా ఇటాలియా పార్టీ తరపున మాజీ సెనెటర్‌గా వ్యవహరించిన తన ఆప్తుడు మార్సెలో డెలుట్రీకి మరో 30 యూరోలు రాసిచ్చారు. కొన్నేళ్లుగా లుకేమియాతో బాధపడుతున్న 86యేళ్ల సిల్వియో జూన్ 12న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటలీకి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగిన ఆయన, ప్రస్తుతం దేశంలో మూడోసంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలతో పాటు అనేక లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

# అసెంబ్లీకి కత్తితో వచ్చిన మహిళ..

## కర్ణాటకలో కలకలం



**బెంగళూరు, జులై 10:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల ఓ సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకుంది. విధాన సౌధలోని ఓ మహిళ కత్తితో ప్రవేశించేందుకు ప్రయత్నించింది. భద్రతా సిబ్బంది ఆమెను గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధాన సౌధ వద్ద ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఓ మహిళను తనిఖీ చేస్తుండగా, ఆమె వద్ద కత్తి లభించడం కలకలం రేపింది. తూర్పు ద్వారం గుండా ఆ మహిళ లోపలికి వస్తుండగా, అక్కడున్న సిబ్బంది ఆమెను తనిఖీ చేశారు. ఆమె బ్యాగ్‌ను స్కానింగ్ మెషిన్‌లోకి పంపగా అందులో ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు సిగ్నల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బ్యాగ్‌ను తనిఖీ చేయగా, కత్తి బయటపడింది. దీంతో పోలీసులు ఆ కత్తిని స్వాధీనం చేసుకుని సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఆమె ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా ఆమె అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న ఓ విభాగంలో పని చేసే సిబ్బంది అని పేర్కొన్నాయి. ఘటన నేపథ్యంలో విధానసౌధ స్పీకర్ అసెంబ్లీ పరిసరాలను పరిశీలిస్తున్నారు. గతవారం బడ్జెట్ సమావేశాల సమయంలో ఓ వ్యక్తి దర్జాగా సభలో ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న విషయం విదితమే. జెడిఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కరియమ్మ కూర్చోవాల్సిన స్థానంలో గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నట్లు అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో మార్షల్స్ అతడిని బయటకు తీసుకెళ్లారు. సదరు వ్యక్తిని 70యేళ్ల తిప్పే రుద్రప్పగా గుర్తించారు. విజిటర్స్ పాస్ సంపాదించిన రుద్రప్ప, తాను ఎమ్మెల్యేనని చెప్పి లోపలకు ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే అనుకుని మార్షల్స్ కూడా అడ్డుచెప్పకపోవడంతో సభలోకి సులువుగా ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్నాడని వివరించారు. రుద్రప్పపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్న కాంగ్రెస్

## గోద్రా ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



**గోద్రా, జులై 10:** 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దానికి భిన్నంగా ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్నాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఇతర నాయకులు ద్వేషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచహాల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోశారు. ఆయా పార్టీలన్నీ కుటుంబ పార్టీలయ్యాయని, అంతేతప్ప ప్రజల బాగోగులు, సంక్షేమం వాటికి పట్టవని జెపి నడ్డా అన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోడీ ప్రశంసలు అందుకుంటే కాం గ్రెస్ పరివారం దాన్ని జీర్ణించుకోలేకపోయింది. పైగా దేశ ప్రధానిని వ్యతిరేకిస్తుండడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా వ్యతిరేకించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన బ్రిటన్ పర్యటనలో చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఒక విషయం మరిచి పోయినట్టున్నారు. 1975లో దేశంలో అత్యయిక పరిస్థితి అమలుచేసింది స్వయానా నాన్నమ్మ అని (అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ), ఆ కాలంలో దాదాపు లక్షా 50మందిని జైలుకు పంపిన విషయం మరిచిపోయిన రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యం గురించి చిలుక పలుకులు పలుకుతున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్రంగా విమర్శించారు. అంతే కాకుండా కాంగ్రెస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని రకరకాలుగా చులకనచేస్తూ అపకీర్తిపాలు చేస్తున్నారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధాని సేవలందిస్తుంటూ కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఈర్ష్య పడుతున్నారు. ఒకవైపు మోడీపై ద్వేషం వెల్లగక్కుతూనే మరోవైపు మొహబ్బత్ కీ దుకాణ్ అంటూ ప్రేమానురాగాలు ఎలా కురిపిస్తారో తనకు ఆశ్చర్యం కలుగుతుందని జెపి నడ్డా అన్నారు. ఓవైపు ప్రధాని దేశానికి సేవ చేయడంలో తలమునకలవుతుంటే.. విపక్ష పార్టీలన్నీ తమ తమ కుటుంబాలను కాపాడుకోవడంతో ఎంతో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. రకరకాల పార్టీలన్నీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బిఆర్ఎస్, ఎన్‌సిపి, నేషనల్ కాన ఫ్రెన్స్, పిడిపి, చౌతాలా, బాదల్ పార్టీలన్నీ వారి స్వార్థం చూసుకుంటున్నాయే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, ఆయా పార్టీలకు విరుద్ధంగా మోడీ దేశం కోసం అహరహారం శ్రమిస్తున్నారని జెపి నడ్డా అన్నారు.



# ఎఐ సరికొత్త ప్రయోగం

## వార్తలు చదువుతున్న కృత్రిమ యాంకర్!

**భువనేశ్వర్, జులై10:** కృత్రిమ మేధస్సు రోజు రోజుకూ చాలా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఒడిశాలో ఈ టెక్నాలజీని ఉపయోగించి వార్తలు చదివించే కృత్రిమ యాంకర్‌ను తయారుచేశారు. ఒడిశాలోని ఓటివి అనే వార్తా ఛానెల్ లిసా అనే కృత్రిమ మహిళా యాంకర్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు లిసా ఆవిష్కరణ కార్యక్రమం భువనేశ్వర్‌లో జరిగింది. టివి జర్నలిజంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐ న్యూస్ యాంకర్‌ను పరిచయం చేశామని ఎండి జిగి మంగత్ పండా తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ యాంకర్ చాలా రకాల భాషలు మాట్లాడగలదని, ప్రస్తుతం ఇంగ్లీష్, ఒడియాలో వార్తలు చదువుతోందని వార్తా సంస్థ ఎండి లితిషా మంగత్ పండా తెలిపారు. ఒడియాలో లిసాకు శిక్షణ ఇవ్వడం చాలా కష్టమైన పని. అయినప్పటికీ మేం సాధించాం. మనుషులు మాట్లాడేంత స్పష్టంగా ఉచ్చారణ లేకపోయినా గూగుల్ అసిస్టెంట్ కంటే మెరుగ్గానే ఉంటుంది. త్వరలోనే ఇతరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా తయారుచేస్తాం అని ఆమె పేర్కొన్నారు. ఓటివి భువనేశ్వర్‌కు చెందిన వార్తా సంస్థ. ఇది 1997లో భువనేశ్వర్, కటక్ ప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మదిగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరించింది. దీనిని జిగి మంగత్ పండా ప్రారంభించారు. ఓటివి రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ ఎలక్ట్రానిక్ మీడియా. ఇది 2006లో కేబుల్ నుంచి శాటిలైట్ ఛానెల్‌గా మారింది.

# మరోసారి భగ్గుమన్న అమెరికా-చైనా విభేదాలు



**న్యూఢిల్లీ, జులై 10:** అమెరికా-చైనా మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి వీరి గొడవకు ఢిల్లీ కేంద్రంగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గంలో మానవహక్కుల విభాగం ఉన్నతాధికారి ఉజ్రా జియో, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయ్యారు. వీరి భేటీకి ఢిల్లీ వేదికైంది. దీంతో అమెరికా తీరుపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాల పేరిట అమెరికా తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలని చైనా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ ప్రతినిధి వాంగ్ షియావ్‌జియాన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'షిజాంగ్ టిబెట్ చైనీస్ పేరు) మా దేశంలో అంతర్భాగమన్న దాని నిబద్ధతకు కట్టుబడి ఉండేందుకు అమెరికా గట్టి చర్యలు తీసుకోవాలి. షిజాంగ్ పేరిట చైనా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలి. దలలామా బృందం చేపట్టే చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకూడదు' అని పేర్కొన్నారు. షిజాంగ్ వ్యవహారాలు పూర్తిగా చైనా అంతర్గతమైనవి. వీటిల్లో బాహ్యశక్తుల జోక్యానికి ఎటువంటి అర్హత లేదు. టిబెట్ స్వాతంత్ర్యం కోరుకొనే శక్తులు, విదేశీ దౌత్యవేత్తల మధ్య ఎటువంటి సంబంధాలనైనా చైనా బలంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా ప్రతినిధి తేల్చిచెప్పారు. అంతే కాకుండా అమెరికా ఉన్నతాధికారని ఉజ్రా జియాకు అక్కడి ప్రభుత్వం టిబెట్ వ్యవహారాల సమన్వయకర్త హోదా ఇవ్వడంకూడా పూర్తిగా నేరపూరితమని పేర్కొన్నారు. చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి, టిబెట్‌లో అభివృద్ధి, స్థిరత్వాన్ని తక్కువచేసి చూపడానికి తీసుకొన్న చర్యగా అభివర్ణించారు. టిబెట్ ప్రవాస ప్రభుత్వాన్ని పూర్తిగా వేర్పాటువాద రాజకీయ సంఘంగా చైనా ప్రతినిధి పేర్కొన్నారు. అదిచైనా చట్టాలకు వ్యతిరేకమన్నారు. దానికి ప్రపంచంలో ఏ దేశం గుర్తింపు లభించలేదని తెలిపారు. అమెరికా మానవహక్కుల విభాగం ఉన్నతధికారి ఉజ్రా జియా తన భారత పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని దలైలామాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రవాస టిబెట్ ప్రభుత్వం కోసం పనిచేసే సెంట్రల్ టిబెటియన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఉజ్రా జియో జులై 8 నుంచి 14వతేదీవరకు భారత్, బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా ఆమె భారత్‌లోని ఉన్నతాధికారులను కూడా కలవపనున్నారు. ఈ పర్యటనలో ఆమెవెంట అమెరికా విదేశాంగ సహాయమంత్రి డొనాల్డ్‌లూ ఉన్నారు.

# చైనాలో పిల్లలస్కూల్‌లో కత్తిపోట్లు..ఆరుగురు మృతి

**చైనా, జులై 10:** చైనాలోని ఆగ్నేయ గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన 25యేళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ టీచర్, ఇద్దరు పేరెంట్స్ ఉన్నట్లు స్థానిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడి సోమవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.40 సమయంలో చోటు చేసుకొంది. దాడి జరిగిన 20 నిమిషాల్లోనే దాడులు కూడా అధికంగానే ఉంటున్నాయి. గతేడాది ఆగస్టులో కూడా జియాగ్సీ ప్రావిన్స్‌లోని ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. దీనిలో ముగ్గురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఇక ఏప్రిల్ 2021లో గువాగ్సీ ఝువాంగ్ అటానమస్ ప్రాంతంలో చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటనలో ఇద్దరు చనిపోగా, 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి దాడుల సమయంలో విద్యార్థులు ఎలా తప్పించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో




నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని పోలీసులు వెల్లడించారు. చైనాలో ఇటువంటి దాడులు చాలా తక్కువగా చోటు చేసుకొంటాయి. కానీ ఇటీవల కాలంలో కత్తిపోటు ఘటనలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో పాఠశాలల వద్ద జరిగే శిక్షణ ఇవ్వడం కూడా మొదలుపెట్టారు. చైనా ప్రభుత్వం 2010 నుంచే పాఠశాలల వద్ద భద్రతను పెంచినా ఇటువంటి ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. విద్యార్థులు, టీచ్ల భద్రతను పెంచాలని అదే యేడాది పబ్లిక్ సెక్యూరిటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

# ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జులై10:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజకీయంగా తీవ్ర పోరాటం చేసిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. దీనిపై వైఖరి ఏంటో తెలపాలని అందులో ప్రశ్నించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారులు బదలీలు, నియామకాల విషయంలో తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఢిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వం నుంచి విచక్షణ అధికారాల విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల మీద అధికారాల నియంత్రణ విషయంలో కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ



చేపట్టిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో తమ వైఖరిని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు. దీనితోపాటు ఈ పిటిషన్‌ను సవరించి లెప్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 17కు వాయిదా వేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ అధికారులు, ఐఎఎస్‌ల ట్రాన్స్‌ఫర్లు, నియామకాలపై స్థానికంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీపార్టీకే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా మే19వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దీని ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కమిటీని నియమించింది. ఈ కమిటీలో తుదినిర్ణయం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లోబడే ఉంటుందని ఆర్డినెన్ తెచ్చింది. అయితే అప్పటి నుంచి ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్న కేజ్రీవాల్ సర్కార్ భారీ ఉద్యమం చేపట్టింది.

# మోడీ ఫ్రాన్స్ పర్యటనలో కీలక ఆయుధ కొనుగోళ్లు

## పర్యటనకు ముందే మంత్రి వర్గ విస్తరణకు అవకాశం



**న్యూఢిల్లీ, జులై10:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జులై 14 సందర్భంగా ప్రత్యేక అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పారిస్ వెళుతున్నారు. ప్రధాన మోడీ పర్యటన నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను అందుకున్న భారత్, మోడీ పర్యటనను మరిన్ని ఆయుధ కొనుగోళ్లకు అవకాశంగా మలుచుకోనుంది. మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా 26 రాఫెల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పియన్ క్లాస్ జలాంతర్గాముల కొనుగోలుకు మేక్రాన్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ముందు భారత నేవీ పలు ప్రతిపాదనలు ఉంచింది. ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరితే 22 సింగిల్ సీటర్ రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలతో పాటు 4 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టులు కూడా భారత్‌కు అందచేస్తారు. హిందూ మహాసముద్రంలో అరేబియా సము ద్రంలో భద్రతా సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత నేవీ ఆయుధాల కొరతను ఎదుర్కొంటోంది. రాఫెల్ యుద్ధ విమానాలు, స్కార్పియన్ సబ్‌మెరైన్లు అత్యవసరంగా కావాలని నేవీ కోరుకుంటోంది. ఒకవేళ ఫ్రాన్స్ గనుక రాఫెల్ మెరైన్ ఎయిర్ క్రాఫ్ట్‌లను అందిస్తే, ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందు కేంద్ర మంతివర్గ విసర్జ ఉండవచ్చునని జోరుగా వార్తలు వస్తున్నాయి. జులై 14 నుంచి 16 మధ్య మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందే బుధవారం మంత్రవర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు మాత్రం విస్తరణ ఉండవచ్చునని భావిస్తున్నారు. ప్రధాని మొదటి టర్మ్ మూడుసార్లు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత రెండో టర్మ్ ఇప్పటికే రెండుసార్లు మార్పులు చేర్పులు చేయగా, ఇది మూడోసారి అవుతుంది. ఈసారి ఏకంగా 20 మంది కొత్తవారికి కేబినెట్లో చోటు దక్కవచ్చునని భావిస్తున్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో కీలక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏ వర్గాల్లోను అసంతృప్తి లేకుండా ఈసారి కేబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు.

# ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరిరంగన్‌కు గుండెపోటు

**న్యూఢిల్లీ, జులై10:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ డా.కృష్ణస్వామి కస్తూరి రంగన్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న 83యేళ్ల కస్తూర రంగన్‌కు గుండెపోటు రాగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. కస్తూరిరంగన్ గతంలో జెఎన్‌యు ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2003, 09 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రద్దయిన ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము సాయిదా కమిటీకి



కస్తూరి రంగన్ అధ్య క్షుడిగా ఉన్నారు. కస్తూర రంగన్‌కు గుండె పోటు రావ డం పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

# 'శివసేన'పేరును మా తాతగారు సూచించారు

## శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే



**ముంబయి, జులై10:** మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే విదర్భ పర్యటనలో రెండో రోజు అత్యంత భావోద్వేగంతో మాట్లాడారు. శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్ థాకరే సూచించారని, ఆ పేరును ఎన్నికల కమిషన్ ఇతరులకు ఇవ్వకూడదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిని పొందాలని ఎన్న డూ కోరుకోలేదని, అయితే శివసేన పార్టీకి ఆ పదవి లభించాలని కోరుకు న్నానని చెప్పారు. తన తండ్రి బాలాసాహెబ్ థాకరేకు తాను ఇచ్చిన హామీకి అనుగుణంగానే శివసేనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నానని చెప్పారు. విదర్భలో పర్యటిస్తున్న థాకరే సోమవారం అమరావతి సభలో మాట్లాడారు. పార్టీలను చీల్చడం కొత్త విషయం కాదని, ఇప్పుడు మాత్రం ఏకంగా వాటిని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. శివసేన పార్టీ పేరును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కట్టబెడుతూ ఇసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్‌థాకరే సూచించారని, ఆ పేరును ఇతరులకు ఇచ్చే అధికారం ఇసి లేదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చన్నారు. శివసేన పేరు, ఎన్నికల గుర్తు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గానికి చెందుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్ధవ్ థాకరే వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు దీనిని సోమవారం విచారణకు స్వీకరించింది. ఈ నెల 31న విచారణ జరుపుతామని తెలిపింది. శివసేన మాదిరిగానే ఎన్సీపి కూడా చీలిపోయిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిని ఆయన సమీప బంధువు అజిత్ పవార్ చీల్చి, తన వర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, శివసేన కూటమి ప్రభుత్వంలో చేరారు. శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అజిత్ పవార్ వర్గాన్ని ప్రభుత్వంలో చేర్చుకున్నారని కొందరు విమర్శిస్తున్నారు. దీనిపై ఉద్ధవ్ స్పందిస్తూ 2019లో శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని రెండున్నరేళ్ల చొప్పున బిజెపి, శివసేన పంచుకోవాలని నిర్ణయం జరిగిందని, ఈ మేరకు అమిత్ షా హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం బిజెపి ఈ హామీని నిలబెట్టుకుని ఉంటే, ఇప్పుడు ఇతర పార్టీల తివాచీలను మోయవలసిన అవసరం వచ్చేది కాదన్నారు. కొత్త తలనొప్పులను బిజెపి ఎలా నిభాయించగలదో చూస్తానన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు మేలు



కోటవురట్ల, జూలై 10, ప్రభాతవార్త

జగనన్న సురక్ష ప్రోగ్రాం అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడుబాబు పిలుపునిచ్చారు. సోమవారం కోటవురట్ల మండలం ఆర్.సి.పాలెం గ్రామ సచివాలయంలో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి కుల, ఆదాయ, నివాస, కొత్త రేషన్‌కార్డు కొరకు, రేషన్ కార్డులో మార్పులు, మ్యుటేషన్ తదితర ధృవపత్రాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా దత్తుడుబాబు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు విద్యార్థులకు అవసరమగు ధృవపత్రాలను ఉచితంగా ఈ కార్యక్రమం సకాలంలో అందించడం జరుగుతుందని అవసరమైన వారు ధృవపత్రాల కొరకు వారి పరిధిలో వాలంటీర్లను సంప్రదించి ధృవపత్రాల కొరకు దరఖాస్తు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు బాబు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల డిమాండ్‌తో ఎట్టకేలకు సిహెచ్‌సిలో గర్భిణులకు స్కానింగ్ సౌకర్యం కల్పన

### సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు : టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, జూలై 10, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సిహెచ్‌సి నందు గర్భిణులకు స్కానింగ్ లేక సుమారుగా నెల 15 రోజులుగా గర్భిణులకు స్కానింగ్ లేక అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు జిల్లా ఆసుపత్రిలో ముంచంగిపుట్టు నుండి గర్భిణులు స్కానింగ్ వెళ్లి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ఆధ్వర్యంలో అనేక సార్లు ముంచంగిపుట్టు ఆసుపత్రి డిమాండ్ చేయడం జరిగింది అదే విధంగా గత శుక్రవారం స్పందనలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి స్పందనలో కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చి తక్షణమే డాక్టర్‌తో మాట్లాడి స్కానింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సోమవారం టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సిహెచ్‌సికి వెళ్లి డిమాండ్ చేయడంతో డాక్టర్ స్పందించి స్కానింగ్ చేయడం ప్రారంభించారు. డాక్టర్ మాట్లాడుతూ ఇక నుండి గర్భిణులకు స్కానింగ్ చేయడం జరుగుతుందని బుధవారం నుండి స్కానింగ్ చేయడం జరుగుతుందని గర్భిణులు స్కానింగ్‌కి రావాలని అన్నారు. టీడీపీ నాయకుల సమక్షంలో గర్భిణులకు స్కానింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మజ్జి చిన్ని, టీడీపీ నాయకులు వంతల చిన్ని మండి రిషి, రేయ్యాలా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర -ముంచంగిపుట్టులో నాలుగు గ్రామాల్లో పర్యటన- సమస్యల పరిష్కారానికి హామీ



ముంచంగిపుట్టు, జూలై 10, ప్రభాతవార్త

సమస్యలు లేని గ్రామాలుగా మార్చాలన్న లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం కలగాడ పంచాయితీ చెరువు పాకలు, మలకరిపుట్టు, బంగారుమెట్ట పంచాయితీ సరియాపల్లి, కుజబంగి గ్రామాలలో సుభద్ర సోమవారం విస్తృతంగా పర్యటన చేశారు. ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామాల వారు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటిలో కిలగాడ పంచాయితీ చెరువు పాకలలో రూ.5లక్షలతో సిసి రోడ్డు, నరసింహస్వామి ఆలయం వద్ద మరుగుదొడ్డు నిర్మాణానికి నిధులు, తాగునీటి కోసం చేతిపంపు మంజూరు చేస్తున్నట్లు సుభద్ర ప్రకటించారు. కిలగాడ పంచాయితీ మలకరిపుట్టులో రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు, వైఎస్సార్ కాలనీలో చేతిపంపు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బంగారు మెట్ట పంచాయితీ సిరియాపల్లిలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.5లక్షలు విడుదల చేస్తామన్నారు. కుజబంగిలో మరో రూ.5 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. తాను హామీ ఇచ్చిన పనులన్నీ ఈ నెల ఆఖరి నాటికి పనులు ప్రారంభిస్తారని సుభద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రతి పల్లెలోనూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సమ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. గాంధీ సిద్ధాంతానికి అనుగుణంగా గ్రామ స్వరాజ్యం దిశగా ఆయన అడుగులు వేస్తున్నారని తెలిపారు. దానిలో భాగంగానే గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని పేర్కొన్నారు. దీని ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేశారని పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ఆ విషయంలో ప్రభుత్వం రాజీ పడేది లేదన్నారు. తాను ఈరోజు పర్యటించినటువంటి గ్రామాలలో అత్యవసరంగా తాగునీరు, డ్రైనేజికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూడా తామంతా ఓట్ల కోసం వెళ్ళినప్పుడు వారు తెలియజేసిన సమస్యలు కూడా ఇవేనని వాటి పరిష్కారానికి తొలి ప్రాధాన్యమిస్తున్నట్లు సుభద్ర స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు లభిస్తుందని తెలిపారు. కోవిడ్ వల్ల రాష్ట్రం నష్టపోయినా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజల కోసం నిరంతరం పని చేస్తూనే ఉందన్నారు. వారి ఆర్థిక సామర్థ్యాల పెంపు కోసం ప్రభుత్వం తపన పడుతుందని దానికోసమే ఈ సంక్షేమ పథకాలని ఆమె చెప్పారు.

**అపోహలొద్దు 16వ తేదీలోపు అందరికీ అమ్మ ఒడి డబ్బులు....**

తాజాగా జగనన్న అమ్మఒడి పథకంలో డబ్బులు కొందరికి ఇంకా రాలేదు అనే విషయంపై ప్రతిపక్షాలు నానా రాద్ధాంతం చేస్తున్నాయని కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా ఒకరిద్దరికి రాకపోవచ్చునని అటువంటి వారికి కూడా త్వరలోనే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. డబ్బులు పడలేదని ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి ఒకరికి అమ్మఒడి డబ్బులు వారి ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదైనా ఒక మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటారని తప్పుడు హామీలు ఇవ్వడం ఆయనకి చేతకాదన్నారు. అమ్మ ఒడిపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. ప్రజలంతా వాస్తవంలోనే బతకాలని సూచించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, పెదబయలు ఎంపీపీ బొండా వరహాలమ్మ, బంగారుమెట్ట సర్పంచ్ రత్నాలమ్మ, బంగారుమెట్ట ఎంపీటీసీ కొండమ్మ, జెడ్పిటిసి సర్పంచ్ భాగ్యవతి, పనసపుట్టు సర్పంచ్ తిరుపతిరావు, జర్రెల సర్పంచ్ పద్మ రెడ్డి, బూరిపుట్టి సర్పంచ్ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అరబిరు జగబంధు, మండల కన్వీనర్ కొండలరావు, నాయకులు రామకృష్ణ, రాంప్రసాద్, సన్యాసిరావు, దామోదరం, జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకంతోనే బహిరంగసభ విజయవంతం



వి.ఆర్.పురం, జూలై 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని, వైసిపి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకమే, ఎమ్ ఎల్సీ కూనవరంలో ఎంఎల్సీ, అనంతబాబు, ఎం ఎల్ఏ నాగులాపల్లి ధనలక్ష్మి బహిరంగ సభ విజయవంతానికి దోహదపడిందని వి.ఆర్.పురం వైసిపి నాయకులు స్పష్టం చేశారు. సోమవారం రేఖపల్లిలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు నివాస గృహంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు అనంతబాబు భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులకు అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు మాచర్ల గంగయ్య, ముత్యాల శ్రీనివాస్ రావు, చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ, మాదిరెడ్డి సత్తిబాబు, మొడెం నరేష్, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులకు సర్టిఫికెట్లు అందజేత



వి.ఆర్.పురం, జూలై 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దమట్టపల్లి గ్రామపంచాయితీ సచివాలయంలో సోమవారం సర్పంచ్ పుల్లి లక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు 11. రకాల వివిధ సెర్టి ఫికెట్లను ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, ఎస్సి, ఎస్టి మానటరింగ్ సభ్యులు చిక్కాల బాలు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఇన్చార్జి ఎంపిడిఒ. ఎం. రత్నకుమారి, నాయకులు ముత్యాల శ్రీనివాసరావు, పూసెం సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైయినేజీ పనులను పరిశీలిస్తున్న జడ్పిటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి, జూలై 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రధానరహదారికి ఇరువైపులా ఉన్న డ్రైయినేజీలో ఉన్న నీరు పోవటానికి జిల్లా పరిషత్తు నిధులను కేటాయించి పనులు ప్రారంభం చేయడం జరిగిందని జడ్పిటిసి పోతురాజు బాలయ్య తెలిపారు. సోమవారం ఆయన డ్రైయినేజీ పూడికతీత పనులను పరిశీలించారు. గత కొంత కాలం నుండి సైడు కాలువలు నిర్మించిన మురుగునీరు వెళ్ళకుండా ఉండటం వలన దుర్గంధం వెదజల్లుతుంది. అంతేకాకుండా దోమలు వృద్ది చెంది వ్యాధులకు ఈ మురుగు కాలువలు నిలయంగా మారాయి. మురుగు కాలువల పరిశుభ్రము చేసి నీళ్ళు పోవటానికి వీలుగా పంచాయితీ సిబ్బంది పనులు ప్రారంభించారు.

## మన్యంలో కదం తొక్కిన అంగన్వాడీలు

### సమస్యలు పరిష్కరించాలంటూ నల్ల చీరలతో నిరసన, నినాదాలతో దద్దరిల్లిన రంపచోడవరం ఏజెన్సీ



రంపచోడవరం, జూలై 10,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ సోమవారం రంపచోడవరంలో అంగన్వాడీల కదం తొక్కారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ నల్ల చీరల ధరించి నిరసన ప్రదర్శన చేశారు, అంగన్వాడీ నినాదాలతో రంపచోడవరం ఏజెన్సీ దద్దరిల్లింది. ఈ నెల 10న బ్లాక్ డే, 11 నిరసన తెలియజేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు, సోమవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులు సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా బ్లాక్ డే నిర్వహించారు, తొలిత రంపచోడవరం పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం రంపచోడవరం ఎదురుగా జరిగిన బ్లాక్ డే కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు 4 ఏళ్ళు పూర్తి అయిన అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణ కంటే వేతనాలు పెంచుతామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాట తప్పారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చినప్పటికి అంగన్వాడీ కార్మికులకు గ్రాడ్యూటీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిఎ బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందని తక్షణమే టిఎ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నిర్మల మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కోసం, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన 36గం.లు నిరసన దీక్షను చూసైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. అంగన్వాడీల డిమాండ్లు పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.రామ రాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రామలక్ష్మి, కె.రాణి, కె.వెంకటలక్ష్మి, మండల నాయకులు రత్నకుమారి, బేబీ రాణి, ప్రసున్న, సింగారమ్మ, నాగదేవి, సీహెచ్ కుమారి, రంపచోడవరం ఏడు మండలాల నుంచి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మినీ వర్కర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



రంపచోడవరం, జూలై 10, ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు, వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈ వారం సుమారు 57 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలం రబ్బర్ రైతులు రబ్బర్ ప్రొసెసింగ్ రబ్బరు ఉత్పత్తులు చేసుకొనుటకు కుట్రవాడ గ్రామంలో నేచర్ రబ్బర్ ప్రోడక్ట్ కంపెనీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని అదేవిధంగా ఐటీడీఏ మా రబ్బర్ రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కదల మోట్టి రెడ్డి, గొర్లె మురళీకృష్ణ, గొర్లె అనిల్ ప్రసాద్, కదల వెంకటలక్ష్మి, కత్తుల రాంబాబు రెడ్డి, గొర్ల పండయ్య, ములవాడ కమలాకర్ రావు, సుమారు 20 మంది రబ్బర్ రైతులు దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో ఎంపియుపి స్కూల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించాలని కలింకోట శ్రీనివాసరావు, నేసం నాగేశ్వరరావు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం చేలక వీధి, రాకోట, కాకివాడ గ్రామాలలో ఏడు పశువుల షెడ్‌లు నిర్మించారని ఈ పశువుల షెడ్లకు పైన రేకులు వేయలేదని వెంటనే రేకులు వేయించాలని ఎంపీటీసీ, నర్రి పాపారావు, చంబుడు పోల్ రెడ్డి, పల్లాల లింగారెడ్డి దరఖాస్తు సమర్పించారు. పందిరి మామిడి జంక్షన్ నుండి చెవిటి దిబ్బలు మధ్యలో 10 కిలోమీటర్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ లేక మధ్యలో రోడ్డు ఆపేయడం జరిగిందని వెంటనే ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేసి రోడ్డు పూర్తి చేయాలని ఎంపీటీసీ బచ్చల మంగమ్మ, గుంజు గూడెం, ఇసుక పట్ల, వాడపల్లి గ్రామాలకు సంబంధించిన గిరిజనులు దరఖాస్తు సమర్పించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్ శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, కె.సుబ్బయ్య, డా.రాధిక, పీహెచ్ఓ కే.చిట్టిబాబు, డా.ఓబి.ఇందిరా, వెలుగు ఏపిడి ఏ.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సావిత్రి, ఏఎంవో, సి.శ్రీహరి, ఎంపీడీవో హరికృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ.వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, ఎ.వెంకటేశ్వరరావు, రంగనాథ్, జిసిసి డివిజనల్ పార్వతీశ్వర రావు, సిడిపిఓ సంధ్యారాణి, మలేరియా అధికారి రామకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ బి.కిషోర్, సబ్ కలెక్టర్ వారి కార్యాలయ పరిపాలన అధికారి ఎం.సావిత్రి, లీగల్ సెల్ న్యాయవాది ఎంవివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గొంది పాకలు, పెదబరడలో జగనన్న సురక్ష కార్యక్రమం

### పాల్గొన్న జడ్పిటిసి బాలయ్య, ఎంపీపీ అనూషదేవి



చింతపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

పోడు వ్యవసాయం చేసుకుని రైతులందరికీ పట్టాలు ఇప్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని జెడ్పిటిసి పోతు రాజు బాలయ్య అన్నారు. సోమవారం మండలం లోని గొందిపాకలు, పెదబరడ పంచాయతీ కేంద్రలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్ని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం రాజశేఖర్ రెడ్డి అనేక ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరధుడుగా పేరు పొందారని, ఆయనకు తగ్గ వారసుడిగా ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, ఏజెన్సీ ప్రాంతంలో చెక్ డాములు కట్టడానికి అనుమతులు మంజూరు చేయడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎవరికైతే రైతు భరోసా పడటం లేదో వారందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని సర్టిఫికెట్లు పొందాలని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ ఆర్గానిక్ పంటల వైపు మొగ్గు చూపాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఋణసదుపాయం కల్పిస్తుందన్నారు. సుమారు లక్ష 30 వేల మంది రైతులకు ఆర్‌వైఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అని ఆయన తెలిపారు. ప్రజలందరూ మండల ఆఫీసులకు వెళ్లకుండా వాళ్ళ ఉండే గ్రామాలలోని సచివాలయాలు నిర్మించి ప్రజలకు కావలసినటువంటి అన్ని సదుపాయాలను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లు మీ దగ్గరకు వచ్చి ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎంపిపి అనూష దేవి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, మీ ఇంటి వద్దకు వచ్చి మీకు ఏది అవసరమో ఆ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం మీ దగ్గరకు వస్తుందని అన్నారు. కావున మీ అవసరాలకు తగ్గట్టుగా అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పటికిప్పుడే తీసుకోవచ్చు అని తెలిపారు. ఒక విజన్‌తో ముందుకెళుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మనమందరం రుణపడి ఉండాలని, ఈ ప్రభుత్వాన్ని మరలా తీసుకు రావలసిన అవసరం మనకు ఉందని ఆమె తెలిపారు. అనంతరం వివిధ రకాల సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో గొందిపాకలు సర్పంచ్ సాగిన వరలక్ష్మి, పెదబరడ సర్పంచ్ గోపాల్ ఎంపీటీసీలు మోహన్ రావు లోవరాజు, సచివాలయం కన్వీనర్లు స్వామి, రాజు పంచాయతీ కార్యదర్శిలు పూర్ణచంద్ర రావు, అశోక్ కుమార్, అరకు పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌చార్జి గుణబాబు తహశీల్దారు లచ్చాపాత్రుడు, పాడేరు డివిజన్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, ఎంపిడిఒ ఆశాలత, పంచాయితీ విస్తరణ అదికారి కోరుపోలు శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమం




మాధవధార, జూలై 10, ప్రభాతవార్త

విశాఖపట్నం నారాయణ విద్యా సంస్థల్లో భాగమైన ఎన్ఎడి బ్రాంచ్‌లో విద్యార్థులంతా వన మహోత్సవం అనే కార్యక్రమం చేపట్టారు. పాఠశాల నుంచి ఎన్ఎడి కూడలి వరకు పచ్చదనాన్ని గురించి అనేకమైన స్లోగన్స్‌తో ఊరేగింపుగా చేశారు. కొంతమంది పిల్లలు చెట్లు, చేమలు గూర్చి నాటిక రూపంలో నృత్యప్రదర్శనలతో ఆనందింపజేశారు. ఈ వన మహోత్సవ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ తిలక్ ముఖ్య అతిధిగా వచ్చి పిల్లలు చేసే కార్యక్రమాన్ని చూసి హర్షధ్వానాలు పలికారు. నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, విద్యార్థుల ప్రతిభను చూసి కొనియాడారు. ఎజిఎం రాజ్‌కుమార్ ఎకాడమిక్ కో-ఆర్డినేటర్ రామ్‌నరేష్, ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త

పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం. మున్సిపాలిటీ 2వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్దిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్దిదారులంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు సిరసపల్లి నాని వీరమాచినేని జగదీశ్వరి, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కో-ఆప్షన్ మెంబర్ షేక్ రోజా, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజీరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో బీజేపి ముఖ్య నాయకులతో సమావేశం

### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని నిర్ణయం : గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణారావు : సమావేశంలో పాల్గొన్న కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు జైతి ప్రభాకర్



గూడెంకొత్తవీధి, జూలై 10, ప్రభాతవార్త

మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వనపల జోగిరాజు ఆధ్వర్యంలో బీజేపి శక్తి కేంద్ర ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కూడ కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో బీజేపి గెలుపు ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు ఎవ్వరు నిరాశకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని రాబోయే రోజులో మన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి గడపకు వివరించి చెప్పాలని కార్యకర్తలకు చెప్పారు. అలాగే ఈ నెల 18న పాడేరు అసెంబ్లీ సమావేశం చింతపల్లిలో ఏర్పాటు చేస్తామని అన్నారు. మండల నాయకులు జిల్లా నాయకులు అలాగే మండల శక్తీ కేంద్ర ప్రముఖులు బూత్ అధ్యక్షులు బూత్ ప్రధాన కార్యదర్శులు, తప్పకుండా హాజరు కావాలని అయన అన్నారు. జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి కాకురు శేఖర్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి, మొట్టడం లక్ష్మణ రావు, జిల్లా నాయకులు లకే రాము, గెమ్మెల త్రినాథ్, మండల ప్రధాన కార్యదర్శిలు చల్లంగి అచ్యుత్, కొర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు చేదల అబ్రహం, కొర్ర తెల్లన్న, సుకూరు లక్ష్మణ రావు, చింతపల్లి సోషల్ మీడియా కన్వీనర్ పండా ఈశ్వరావు, సాగిన నాగేంద్ర ప్రసాద్, మండల నాయకులు పాల్గొన్నారు.

## రింతాడ పంచాయితీ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం

### ప్రభుత్వం చేపట్టిన 11 ఉచిత సర్వీసులు అభినందనీయం -అర్హులకు అన్ని అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి, జూలై 10, ప్రభాతవార్త

మండలంలో రింతాడ కేంద్రంగా సచివాలయం-1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. రెండు సచివాలయాల పరిధిలో వివిధ అర్హతలకు 810 దరఖాస్తులు స్వీకరించి సోమవారం నాటికి 299 సర్టిఫికెట్లు అర్హులకు జారీ చేయడం జరిగిందని మిగతా సర్టిఫికెట్లను పరిశీలన అనంతరం జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ జెడ్పిటిసి కిముడు శివరత్నం, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సురక్ష ద్వారా సమస్యలు పరిష్కారం



మాడుగుల, జూలై 10, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా సమస్యలు పరిష్కారమై ప్రజలకు కావలసిన ధృవపత్రాలు స్వయంగా అందజేయడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ పివి రత్నం చెప్పారు. సోమవారం మాడుగుల మూడో సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కావలసిన ధృవపత్రాలు పొందాలంటే ప్రయాసలు పడేవారిని కానీ నేడు జగనన్న పాలనలో ఇంటి వద్దకే అన్ని చేరుతున్నాయని వీటిని సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 11 రకాల ధృవపత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మొత్తం 1150 మందికి వివిధ రకాల ధృవపత్రాలను ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ కె.మహేశ్వరి, సచివాలయ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14న అడ్డురోడ్డులో జాబ్ మేళా

మాడుగుల, జూలై 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా అడ్డురోడ్డు ఎస్‌విఎస్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు అనకాపల్లి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు సోమవారం ఇక్కడ తెలిపారు మొత్తం 15 కంపెనీలు ఈ జాబ్ మేళాకు హాజరవుతాయని చెప్పారు. ఈ ఇంటర్వ్యూలకు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి చదువుకొని 18 నుండి 40సం.ల లోపు యువతీ, యువకులు హాజరు కావచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు 8247505171, 8309561123ల ద్వారా సంప్రదించవచ్చు అన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి



నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొల్లి రాజు, మాణిక్యం, మేకా సత్యనారాయణ ఆధ్వర్యంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయ అధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక వంటి రైతే రాజుగా చూడవలసిన రాష్ట్రం ప్రభుత్వ విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతిరైతు రూ.2.45 లక్షల రుణభారంతో ఉన్నారని, రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందన్నారు. వీరిలో అత్యధికంగా పేద రైతులు, కౌలు రైతులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయని, కనీసం మద్దతు ధరలు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతును కాపాడాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష ఈ కార్యదర్శులు గొల్లి రాజు మాణిక్యం, మేకా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత వరి పంటకు సాగు చేసుకున్న రైతుల దగ్గర డబ్బులు డిపాజిట్ చేసుకొని సమయానికి విత్తనాలు ఇవ్వకపోవడం కొన్ని సెంటర్లో ఇవ్వడం కొన్ని సెంటర్లో ఇవ్వకపోవడం అత్యంత డబ్బును ఖర్చుపెట్టి ప్రతి సచివాలయంలో ఆర్థికే కేంద్రం ఏర్పాటు చేసి రైతుకు ఉపయోగపడే ఏవి కూడా లేకుండా రైతులుకు అవగాహన కల్పించకుండా ఎదుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఉపకరణాలతో 90 శాతం సబ్సిడీ ద్వారా ఇవ్వకుండా ఎన్నికల పబ్లిసిటీ. చేసుకోవడానికి మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుందన్నారు. ఇప్పటికైనా రైతన్న మీద జాలి, దయ ఉంటే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, రైతు సంఘం జిల్లా నాయకులు శివలం కొండలరావు, జి.గురుబాబు, సామాజిక హక్కుల వేదిక సీనియర్ నాయకులు మారెడ్డి రామునాయుడు, నల్లబెల్లి శ్రీ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ అన్నారు. ఎన్నో ఏళ్ల నాటి ఈ డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించడానికి సోమవారం 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరితో కలిసి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా పాల్గొన్నారు.

## భీమిలి రచయితకు తెలుగు విశ్వవిద్యాలయంలో అవార్డ్



భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

భీమిలికి చెందిన ప్రముఖ రచయిత పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మకు ఆదివారం రాత్రి హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయంలో కదా రచయిత అవార్డ్‌ను ప్రధానం చేశారు. నమస్తే తెలంగాణ పత్రిక ముల్కనూరు సాహితీ పీఠం నిర్వహించిన కథల పోటీలో వర్మ రాసిన నిశ్శబ్ద గీతం అనే కథ బహుమతి పొందింది 5వేలు నగదు మెమెంటో ప్రధానం చేసి ఈ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ కిషన్ రావు వర్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బలగం చిత్ర దర్శకుడు నటుడు వేణు, తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న అనేకమంది ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డ్ పొందిన వర్మరాసిన 300 కథలు ఇంతవరకు వివిధ పత్రికల్లో ప్రచురణ జరిగాయి. రాసిన నాలుగు నవలల్లో గంజాయివనం నవల అంపశయ్య నవీన్ పురస్కారం పొందింది. భీమిలి చారిత్రక కథలు రాశారు. అల్లూరిపై చేసిన పరిశోధనకు గతవారం విజయవాడలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు కూడా వర్మకు అవార్డ్ బహూకరించారు. ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. పి.ఆర్.టి. యూ సంఘానికి జిల్లా అధ్యక్షునిగా వున్నారు కథా రచనలో అవార్డ్ రావడం పట్ల పలువురు అభినందించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 11 జూలై 2023 | 7



## కాలుష్య నియంత్రణకు సహక రించండి

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన నగర మేయర్

11లో

## శ్రీగీతా ప్రచార సమితి గోల్డెన్ జూబ్లీ ఫంక్షన్ నిర్వహణ



**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త**

శ్రీ గీతా ప్రచార సమితి గోల్డెన్ జూబ్లీ ఫంక్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందుగా ముఖ్యఅతిధిగా అరుణకుమార్ దాస్ జ్యోతి ప్రజ్వులన చేశారు. అనంతరం కోటి విష్ణునామ పారాయణం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత ప్రచార సమితి సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యం, మానసిక సామర్థ్యం బాగుంటే ఉన్నత పదవులకు పోటీ చేసే నాయకుల వయస్సు ప్రజాస్వామ్య దేశాల్లో ఓటర్లకు ప్రధానాంశం కాదేమో!



**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త**

భారతదేశం సహా అనేక ప్రజాస్వామ్య దేశాల్లో చట్టసభల సభ్యత్వం పొందడానికి రాజకీయ నాయకులకు ఎలాంటి వయోపరిమితి లేదు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులు చేపట్టడానికి కూడా ఇంత వయస్సు దాటిన నేతలు అనర్హులు అనే నిబంధన ఏదీ లేదు. రాజ్యాంగ, రాజకీయ పదవులకు గరిష్ఠ వయోపరిమితి లేకపోవడం సబబేనని, మానసిక సామర్థ్యం ఉన్న నాయకులు ఎంత వయస్సు వారైనా పదవులు చేపట్టడంలో తప్పేమీ లేదని ప్రపంచ వ్యాప్తంగా పలువురు రాజ్యాంగ నిపుణులూ, ప్రజాతంత్ర వాదులూ అభిప్రాయపడుతున్నారు. నిజమే, శారీరక, మానసిక ఆరోగ్యం బాగున్నంత వరకూ ప్రజలు ఎన్నుకున్నంత కాలం ఏ వయస్సు నాయకులైనా పదవులు అధిష్టించడం సక్రమమేనని రాజనీతి శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇండియాలో 1977 మార్చి లోక్‌సభ ఎన్నికల అనంతరం తొలి కాంగ్రెసేతర ప్రధానిగా ప్రమాణం చేసిన కాంగ్రెస్ మాజీ సీనియర్ నేత మొరార్జీ దేశాయి వయస్సు 81 సంవత్సరాలు అప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న మాజీ కేంద్రమంత్రి అయిన మొరార్జీ భాయ్ ఇంత పెద్ద వయస్సులో ప్రధాని పదవికి ఎన్నిక కావడమేమిటని కొందరు వ్యాఖ్యానించారు. మంకు పట్టుదల ఉన్న నేతగా అప్పటికే పేరున్న గాంధీయవాది మొరార్జీ 2 ఏళ్ల 4 మాసాలు ప్రధానిగా కొనసాగారు. 1896 ఫిబ్రవరి 29న జన్మించిన దేశాయి జీ 99 ఏళ్లు జీవించారు. ఆ తర్వాత మళ్లీ దేశ ప్రధాని అయిన ఏ నాయకుడి వయస్సు గురించీ చర్చ అంతగా జరగలేదు. 1984 చివరిలో తల్లి మరణానంతరం ప్రధాని పదవిని చేపటిటన రాజీవ్ గాంధీ వయస్సు 40 ఏళ్లు. ఇండియాలో అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా ఆయన చరిత్రకెక్కారు. అనంతరం 1997లో 77ఏళ్ల వయస్సులో ప్రధాని అయిన ఇందర్ కుమార్ గుజ్రాల్ గురించి కూడా అప్పట్లో పెద్దగా చర్చ జరగలేదు. ఆయన దాదాపు 11 నెలలు పదవిలో కొనసాగారు.

### ప్రధాని పదవికి వయస్సు అడ్డంకి కాదేమో!

గుజ్రాల్ తర్వాత 1996 మార్చిలో బీజేపీ తరపున తొలి ప్రధాని అయిన అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి 73 ఏళ్లు దాటాక అత్యున్నత పదవిని అధిష్టించారు. మళ్లీ వరసగా 1998, 1999లో ప్రధాని పదవి చేపట్టే 6 ఏళ్ల 2 మాసాలు కొనసాగిన వాజ్‌పేయి 79 సంవత్సరాల వయస్సులో పదవి నుంచి దిగిపోయారు. 2004 పార్లమెంట్ ఎన్నికల తర్వాత తొలి యూపీఏ మిగతా 11లో

## ఆయన హైదరాబాద్‌లో ఎంజాయ్ స్టార్... ఏపీలో గంజాయి స్టార్

**-కమెడియన్లు, క్యారెక్టర్ యాక్టర్లు ఎన్నికల్లో గెలుస్తున్నా నువ్వెందుకు గెలవలేకపోతున్నావు? - నీ ప్రసంగాలు కిరాయి కార్యకర్తలకు, సైకో ఫ్యాన్స్‌కు నచ్చొచ్చు**

**- నీ వ్యాఖ్యలకు జనం చెప్పులు చూపుట్టే రోజులు దగ్గరపడ్డాయి - నిత్య పెళ్లికొడుకుగా పేరు సార్థకం చేసుకున్నాడు : పవన్ కళ్యాణ్‌పై నిప్పులు చెరిగిన మంత్రి అమర్నాథ్**



**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద, ప్రభుత్వం మీద చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఏలూరు బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం వింటుంటే తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడినట్టుందని అన్నారు. రాజకీయంగా నైరాస్యం ఆవహించి పవన్ కళ్యాణ్ ఉన్మాదిగా మాట్లాడుతున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తను అధికారంలోకి వస్తే ఆయన ప్రజలకు ఏం చేస్తాడో చెప్పాలి కానీ, నిత్యం జగన్మోహన్‌రెడ్డిని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిందించడం వల్ల ఆయనకి ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలు ఆయన కిరాయు కార్యకర్తలకు, సైకో ఫ్యాన్స్‌కు నచ్చొచ్చు కానీ, పచ్చి అబద్దాలు మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్‌ను జనం నమ్మడం లేదని అమర్నాథ్ అన్నారు. పవన్ కళ్యాణ్ తరచూ తన సమావేశాలలో చెప్పులు చూపిస్తున్నాడని, ఆయన మాటలకు విసిగిపోయిన జనం ఆయనకే చెప్పులు చూపించే పరిస్థితి దగ్గర పడిందని అమర్నాథ్ చెప్పారు. ఎన్సిఆర్బి నివేదిక ఆధారంగా పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటల్లో నిజం లేదని, అవికాకి లెక్కలా? చంద్రబాబు ఇచ్చిన కాగితం లెక్కలా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని వ్పుడైనా గౌరవించారా? అని అయిన ప్రశ్నించారు. చంద్రబాబును తప్పవేరే ఎవరిని గౌరవించని సంప్రదాయం పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్‌ది అని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సినిమా రంగానికి చెందిన కమెడియన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని పవర్ స్టార్‌గా చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ ఎందుకు గెలవలేక పోతున్నరని అమర్నాథ్ ప్రశ్నించారు. ఆయన నిలకడ లేనితనం, అనాలోచిత నిర్ణయాలే దీనికి కారణం అని అన్నారు. పవన్ కళ్యాణ్‌కి అవసరం వచ్చినప్పుడు తల్లిని, సెంటిమెంట్ కోసం భార్యని తెరమీదకు తీసుకొస్తూ ఉంటారని, వీరిని వైసీపీ నాయకులు పల్లెత్తు మాటైనా అన్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భార్యని తల్లిని తెలుగుదేశం పార్టీ నాయకులు అవమానిస్తే, ఆయన అనుకూలమైన పత్రికలలో వార ్తలు రాయెస్తే వాళ్లని ఏమీ అనలేని ఆయన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం వైసెస్ఆర్సిపి రార్యకర్తల మీద ఒంటికాలుపై లేవడం దేనికని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి ముస్సోరిలోని ఐఏఎస్ ట్రైనింగ్ సెంటర్లో చెపుతున్నారు అంటే ఆ వ్యవస్థ ఎంత బలమైనతో పవన్ కళ్యాణ్‌కి అర్థం కావట్లేదని మంత్రి ఆన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పవన్ కళ్యాణ్ అవమానపరచడానికి తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. పవన్ కళ్యాణ్‌కు ధైర్యం ఉంటే వాళ్లు అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తామని, ఉన్న పథకాలన్నీ రద్దు చేస్తామని చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా అవాస్తవాలు పక్కన పెట్టి వాస్తవాలు తెలుసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అమర్నాథ్ హితవు పలికారు.

## గాజువాకలో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేరువ చేయాలి

### 69వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం శిక్షణ





**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త**

గాజువాకలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 89వ వార్డులో జగనన్న సురక్ష కార్య్రమం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ గాజువాక ఎమె మ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ 30రోజుల 15వేల కా ్యంపులతో 5.3 కోట్ల మంది ప్రజలకు చేరువై ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించడమే లక్ష్యంగా సర్టిఫికేట్స్ కోసం అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తరిగే రోజులు పోయాయ్. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రోజుల వ్యవధిలోనే సర్టిఫికేట్స్‌ని అధికారులు అందజేస్తున్నారు. అది కూడా ఫ్రీగానే దాంతో లబ్ధి పొందిన వారంతా జగనన్న ప్రభుత్వంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్ 6 కమిషనర్ సింహాచలం, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 69వ వార్డు అధ్యక్షుడు రాష్ట్ర డైరెక్టర్ బోగాది సన్నీ, గాజువాక జెసిఎస్ కన్వీనర్, ఇంచార్జి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రాష్ట్ర డైరెక్టర్ యువశ్రీ, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను తట్టుకోలేక టిడిపి నిస్ప్రహాలోకి జారిపోతుంది

### ఎంపి విజయసాయిరెడ్డి



**జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి, పేదప్రజల ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపైనా, ఆయన చేస్తున్న అభవృద్ధి సంక్షేమ పథకాలను తట్టుకోలేక ప్రతిపక్షాలకు గెలుపు ఆశలు సన్నగిల్లుతుంటే టిడిపి నిస్ప్రహాలోకి జారిపోతుందని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాపారుల మధ్య గొడవలను కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌కు అంటగట్టే నీచపు ప్రయత్నాలు చేసు ్తన్నాయన్నారు. ఎవరైనా కళ్లు తిరిగి కిందపడినా, జ్వరం వచ్చి పడుకున్నా దానికి వైసిపిదే భాధ్యత అనే స్థాయికి ప్రతిపక్షాలు చేరుకున్నారు నేతలు. మీడియాలో ప్రచారంకోసం రోజుకో ఎత్తుగడ వేస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## 51వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం వెనక ధోబిఘాట్ 16 లక్షల రూపాయలు చిట్టిబాబు కాలనీ ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ 39 లక్షల రూపాయల వ్యయంతో రాజీవ్ నగర్ బీటీ రోడ్స్ 19 లక్షలు రూపాయలు వ్యయంతో సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ భరణి, 51వ వార్డు నాయకులు డైరెక్టర్స్ పైడి శ్రీను, ద్దిడి రమేష్, పైడి ప్రతాప్ రత్నం, వరలక్ష్మి, రాజేశ్వరరావు, శ్యామ్ గణేష్, రాణి వినోద్, ధరేంద్ర త్రినాథ్ రమణ, ఏళ్లజి గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది వాలంటీరులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ



11లో

## సమస్యలు పరిష్కార వేదిక గడప గడపకు మన ప్రభుత్వం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



11లో

## అర్హత కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు

### జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, బస్‌పాసులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



8లో

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఓట్లు నమోదు చూసుకోవాలి

### - బూత్ లెవల్ ఆఫీసర్‌తో, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం : తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి పిలుపు



11లో

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 54 ఫిర్యాదులు



**(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)**

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు క్రైమ్స్ డీసీపీ నాగన్న, అడ్మిన్ ఏడీసీపీ ఎమ్మార్క్ రాజు, లీగల్ అడ్వైజర్ పి.వి.రామకృష్ణలు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 54 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# అర్హులందరికీ స్థలాలు అందజేయండి

## హౌసింగ్ పిడితో ఎమ్మెల్యే గొల్లబాబూరావు



పాయకరావుపేట, జూలై 10 ప్రభాతవార్త

ఇళ్ళస్థలాలు అవసరమైన అర్హులు ఉన్నారని వారందరికీ స్థలాలు మంజూరుచేయాలంటూ హౌసింగ్ పిడి కెరమామణికి ఎమ్మెల్యే గొల్లబాబూరావు తెలియచేసారు. సోమవారం పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా గొల్లబాబూరావు తెలియచేస్తూ ఇక్కడ గ్రామంలో వేసిన రెండు లేఅవుట్లలో 1400మందికి ఇళ్ళస్థలాలు ఇవ్వగా వీటిలో 50శాతం మాత్రమే గృహనిర్మాణాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఇళ్ళస్థలాలు ఇచ్చినప్పటికీ నిర్మాణాలు దిశగా స్పందించని వారితో మాట్లాడి నిర్మాణాలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్లబాబూరావు పిడి రమామణికి తెలియచేసారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు ధనిశెట్టిబాబూరావు, జిల్లాప్రచారవింగ్ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, యార్కెట్‌యార్డుఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, గ్రామసర్పంచ్ పడాలసోమన్నదొర, ఇసరపుతాతారావు, జగతాశ్రీను, ఎంపిటిసి నరేష్, పక్కుర్తిలోవకుమార్, రామాలశ్రీను, కేశనకుర్తిత్తిబాబు, తహసిల్దార్ జయప్రకాష్, ఎంపీడీఓ సాంభశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ షిప్ ఫార్మర్స్‌డేకు ఎంపికైన శిల్పహేచరీ

## యాజమాన్యాన్ని అభినందించిన మత్స్యశాఖ - పశుసంవర్ధకశాఖ మంత్రి పురుషోత్తంరుప్లా

పాయకరావుపేట, జూలై 10 ప్రభాతవార్త



నేషనల్‌షిఫ్ ఫార్మర్స్‌డే సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంనకు చెందిన శిల్పహేచరీని ఉత్తమ హేచరీగా ఎంపికచేసారు. ఎంపికచేసిన హేచరీ మేనేజింగ్ పార్టనర్ శిల్ప బినాయక్, మంజునాయక్‌లను నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో మత్స్యశాఖ పశుసంవర్ధకశాఖ మంత్రి పురుషోత్తంరుప్లా, ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు అభినందించారు. పిఎంఎంఎస్‌వై క్రింద కేంద్రప్రభుత్వం శిల్పహేచరీకి రుణసహాయం అందించడంతో పాటు 1.5 కోట్ల రూపాయలు సబ్సిడీ కూడా ఇచ్చింది. మనరాష్ట్రంలో ప్రస్తుత పిఎంఎంఎస్‌వై కింద ఎంపికచేసిన ఏకైక హేచరీ శిల్పహేచరీ. ఈ శిల్పహేచరీలో తయారవుతున్న రొయ్య పిల్లలు పూర్తినాణ్యత ప్రమాణాలతో కూడుకున్నవి కావడంతో మిగిలిన హేచరీలు కన్నా ఈ హేచరీలలో నిబంధనల ప్రకారం రొయ్యలసాగు జరుగుతుందని గుర్తించి ఈ హేచరీని నేషనల్‌షిప్ ఫార్మర్స్‌డే సందర్భంగా కేంద్రమంత్రి వీడియో కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు విచ్చేసిన మత్స్యశాఖ డిఎఫ్ఓ ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎంఎస్‌వై పథకం కింద ఏపిలో ఎంపికచేసిన ఏకైక హేచరీ శిల్పహేచరీ అని అన్నారు. ఈ హేచరీలో పూర్తి నాణ్యత ప్రమాణాలతో రొయ్యపిల్లల తయారీ అవుతున్నాయని అన్నారు. ఈ హేచరీ ద్వారా కొనుగోలు చేసిన రొయ్యపిల్లలు చెరువులో పెంపకంచేసే 9.9 శాతం చెరువుల్లో సక్సెస్ సాధించాయని అన్నారు. ఈ హేచరీలో ఆధునాతన పద్దతిలో రొయ్య తయారీ అవుతుందని క్లోరిడా హవాయి నుంచి తల్లిరొయ్యను ఇంపోర్టు చేసుకుని దానికి పూర్తి నాణ్యత ప్రమాణంతో కూడిన మేతవేసి పిల్లలను ఉత్పత్తిచేసే విధంగా హేచరీ పనిచేస్తుందన్నారు. ఈ కంపెనీ నుంచి ఏడాదికి 250 మిలియన్ల రొయ్యపిల్లలు ఉత్పత్తి జరుగుతుందన్నారు. రొయ్యపిల్లలకు ఉపయోగించే నీరు పూర్తిగా శుద్ధిచేసి సముద్రంలోనికి వదలడం జరుగుతుందన్నారు. కోస్టల్ ఆక్వా ఆధార్టి కూడా శిల్పహేచరీ తనిఖీచేసి పూర్తి నాణ్యతప్రమాణాలు ఉన్నాయని ధృవీకరించడం కూడా జరిగిందన్నారు.

# ఆరోగ్యవంతమైన నారుతోనే అధిక దిగుబడులు



నక్కపల్లి, జూలై 10 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో సుమారు 5125 ఎకరాలు వరి సాగు చేస్తారు. ఇందుకు అవసరమైన వరివిత్తనాలను వివిధ ఆర్‌బికెల నుంచి రైతులకు వరివిత్తనాలను రాయితీపై 75 క్వింటాళ్ళు అందించడం జరిగిందని వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ తెలియజేశారు. ఇప్పటివరకూ విత్తనాలు చల్లనివారు నారుమడిని 10 రోజుల వ్యవధిలో 2-3 సార్లు దమ్ముచేసి చదును చేయాలన్నారు. 5సెంట్ల నారుమడికి 2కేజీల నత్రజని 1కెజి భాస్వరం పోటాష్‌ను దుక్కిలో వేసుకోవాలన్నారు. తరువాత విత్తనశుద్ధిచేసి మెలకకట్టిన విత్తనాన్ని సెంటుకి 5కేజీల చొప్పున చల్లుకోవాలన్నారు. జింక్ లోపాన్ని గమనిస్తే లీటర్ నీటికి 2 గ్రాముల సల్ఫర్ ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. వరినారుమడులు ఎండిపోకుండా తగిన నీరు పలుచగా ఇవ్వాలన్నారు. మరీఎక్కువ బెట్టుగా ఉంటే ఎన్‌పికె ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ రోజు క్షేత్రపర్యటనలు దొంకాడ, గొడ్డిచెర్ల, అలాగే దేవవరం గ్రామాల్లో చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

# రైతాంగం సమస్యలు పరిష్కారం చేయాలని గ్రామసచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు

నక్కపల్లి, జూలై 10 ప్రభాతవార్త



రైతాంగం సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామ సచివాలయం కార్యదర్శికి వినతిపత్రాన్ని అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.అప్పలరాజు, ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు ఎంరాజేష్ రైతులు వీరితో అందజేశారు. చందనాడ గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రాలు రైతాంగం సమస్యలు పరిష్కారం చేయాలని గ్రామ సచివాలయాల్లో కార్యదర్శులకు వినతిపత్రాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడ గ్రామ సచివాలయం కార్యదర్శికి వినతిపత్రాన్ని అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.అప్పలరాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎంరాజేష్ రైతుసంఘం గ్రామ అధ్యక్షులు పెంకె వెంకన్న, ఖండిపల్లి సత్యనారాయణ, గట్టెం సత్తిబాబు రైతులు వీరితో అందజేశారు.

# 200 రోజులు పని కల్పించి రోజుకూలి రూ. 600 చెల్లించాలి




నక్కపల్లి, జూలై 10 ప్రభాతవార్త

ఉపాధి కూలీలకు 200 రోజులు పనికల్పించి రోజుకూలి రూ.600 చెల్లించాలని కోరుతూ సోమవారం నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామంలో ఉపాధి కూలీలతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయపనులు లేక కూలీలు అందరూ ఉపాధిహామీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారని చాలా కుటుంబాల్లో 100 రోజుల పని పూర్తయిపోయినవారు ఉన్నారని వారు పనులు లేక పస్తులతో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. కూలీల స్థితిగతులు పరిగణలోనికి తీసుకుని 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిన ప్రభుత్వం కూలీలకు కూలి ఎందుకు పెంచడని ప్రశ్నించారు. పెరిగిన ధరలు భారంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారని పేదలు ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నక్కపల్లి మండలం కార్యదర్శి ఎం.రాజేష్, జుత్తుక అప్పారావు, కొల్లి దేవుళ్ళు, పక్కుర్తి రమణ తదితరులు పాల్గొన్నారు.


# జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు చేరువలోనే సేవలు

మాకవరపాలెం జూలై 10 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన పారదర్శక పాలన అందిస్తున్నారని ఎంపిపి రుత్తల సత్యనారాయణ అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని పి.పి.అగ్రహారం జి.వెంకటాపురం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పి.పి.అగ్రహారం సచివాలయ పరిధిలో వైసిపిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరావు అధ్యర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి ఈసందర్భంగా మాట్లాడారు. గతంలో ప్రజలు కులాల అవసరమైన ధ్రువపత్రాలు కావాలంటే కార్యాలయాల్లో అధికారుల చుట్టూ తిరగవలసి వచ్చేదన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రజలకు అవసరమైన కుల,ఆధాయ, ఇతర ధృవీకరణ పత్రాలు అందజేయడం మంచి పాలనకు నిదర్శనమన్నారు. ఎంపిడిఓ ఎం.ఆర్.జి.మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో నేరుగా లబ్దిదారుల వద్దకే అధికారులు వచ్చి ధృవపత్రాలు అందజేసే కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.శంకర్‌రావు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ధృవపత్రాల ధరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి త్వరితగతిన ధృవపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎవరికైనా ధృవపత్రాలు అందకపోయినా ఇబ్బంది పడవలసిన అవసరం లేదన్నారు. అందరికి ఉచితంగా అన్ని ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరావు, జంగాలపల్లి మాజీ సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపి తుల్లి రాజారావు వైసిపి నాయకులు బొడ్డు గోవిందరావు పి.పి.అగ్రహారం బి.ఎస్.పేట నారాయణరాజుపేట సచివాలయ సిబ్బంది వంటివారి కార్యదర్శులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థను తప్పు పట్టడం బాధాకరం



గాజువాక, జులై10, ప్రభాతవార్త.

కరోనా వంటి కష్టకాలంలో ఇదే వాలంటీర్ల వ్యవస్థ అందరికి ఆపద్భాందవులుగా ఉన్నారని అటువంటి వాలంటీర్ల వ్యవస్థను జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ విమర్శించడం బాధాకరమని జీవీఎంసీ ఛైర్మన్ పల్లా చినతల్లి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులని పవన్ మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పల్లా పెంటారావు, మీరా, అన్నపూర్ణ, లక్ష్మి, సూర్య, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

# పిఎల్‌పురంలో గడప గడపకు మనప్రభుత్వం

పాయకరావుపేట రూరల్, జూలై 10 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో సోమవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం అవుతున్న తీరుతెన్నులను ఎమ్మెల్యే గొల్లబాబూరావు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమపథకాలపట్ల ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, గ్రామ సర్పంచ్ పడాల సోమన్న దొర, ఎండీఓ సాంబశివరావు, కేశనకుర్తిసత్తిబాబు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్‌ని తొలగించాలని డిమాండ్‌తో

## పార్టీ వీడిన గంట్ల వరహాలబాబు..సర్పంచ్ రఘురామచంద్రరావు



గొలుగొండ జూలై 10, ప్రభాతవార్త

సిహెచ్ నాగారపురంలో గ్రామ వాలంటీరును తొగించలేదని వైసిపి పార్టీని గంట్ల వరహాలబాబు వీడినట్లు సర్పంచ్ యలమంచిలి పఘురామచంద్రరావు స్పష్టంచేసారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల పమావేశంలో వరహాలబాబు పార్టీ వీడి టిడిపిలో చేరటంపై అయన మాట్లాడతూ గత మూడు మాసాలుగా గ్రామంలో పనిచేస్తున్న వాలంటీరును తొలగించాలని ప్రతిపాదన తనవద్దకు తరచుగా తెచ్చారని అన్నారు. అయితే పార్టీని అనుసరించి విదానాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్న వాలంటీరును తొగించడాని తాను ఇష్ట పడకలపోవడంతో పార్టీనీ విడారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి అలోచనా విదాలనం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్ళేవారిని అమానుషంగా తొలగించడం విరుద్ధంగా భావించి వరహాలుబాబు ప్రతిపాదనను తీరస్కరించడంలో వైసిపి నుండి తెలుగుదేశంలో చేరారని అన్నారు. ఒక వ్యక్తికోసం తమ పార్టీ మనుగడను ముడిపెట్టలేమన్నారు. అలాలే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షమ పథకాలకు ప్రజలు చూపుతున్న అదరణలో ఏన్నికలు ఏప్పుడు వచ్చినా ప్రజలు వైసిపి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు లోవనారామణ, పార్ట మఖ్యనాయుకులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొత్త ఏల్లవరం, కొంగసింగిలో జగనన్న సురక్ష

గొలుగొండ జూలై 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమంతో పాటు కుటుంబ అవసరాలకు అనువైన 11రకాలైన సేవలను జగనన్న సురక్ష పథకంలో ఉచితంగా అందుస్తుదని జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. కోత్త ఏల్లవరం, కొంగసింగి గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన కార్యమాల్లో మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను నేరుగా ఇంటివద్దే అందేలా సురక్ష పథకం ప్రవేశపెట్టిదన్నారు. ప్రజలు సద్వినియెగం చేసుకోని తమ కుటుంబాలకు అవసమైయ్యే ధృవపత్రాలు పోందాలని కోరారు. వారం రోజులు ముందు సర్వే ఇర్వహించి ప్రతీ కుటుంబంలో అవసరమ్యే కుల, అదాయ, జనన, మరణ, నివాస ధృవపత్రాలతో పాటు భూమి సంబదిత సేవలు పోందవచ్చు అన్నారు. ఇలా ఏప్రభుత్వం ఇతవరకు చేయలేదని ఒక్క జగనన్న ప్రభుత్వమే ప్రజలకు అన్ని విధాల సేవలు ఇంటివద్దకే చేర్చిదన్నారు. అనతరం ప్రజలు ధరఖాస్తులు చేసుకున్న విధంగా వారి వారి కుటుంబ అవసరాకలు అనువైన పత్రాలు అందిచారు. ఈ కార్యక్రమంలో జాల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, పార్టీ నాయుకులు కసవరాజు సత్యనారాయణ, వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ, ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజు, తాహశీల్ధార్ జి అనందరావు, కర్యదర్సులు శ్రీవాసరావు,సిబ్బంది, మఖ్యానాయుకులు, ప్రజలు పాల్గోన్నారు.

# గ్రామసచివాలయం..ఓ దేవాలయం..దేశానికే ఆదర్శం

## బూదరాళ్లసచివాలయభవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త



సిఎంజగన్ వినూత్నం అమలులోనికితెచ్చిన గ్రామసచివాలయవ్యవస్థ దేశానికే ఆదర్శమని, గ్రామంలోని సచివాలయం ఓ దేవాలయం వంటిదని పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని బూదరాళ్ల గ్రామంలోనిర్మించిన నూతననసచివాలయభవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-గాంధీజీ కలలకన్నట్టుగా ప్రభుత్వపాలనను ప్రజలకు మరింత చేరువచేసేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి గ్రామసచివాలయ, వాలంటీర్‌వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారంకోసం మండలకేంద్రానికో, జిల్లాకేంద్రానికో వెళ్లాల్సిన పరిస్తితి ఏర్పడేదని, కాని నేడు ఏ సమస్య ఉన్నా గ్రామసచివాయాల్లో పరిష్కారంచేసేదిశగా ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. 2వేల జనాభాకు ఒకసచివాలయం ఏర్పాటుచేసి, అధికారులే స్వయంగా ప్రజలవద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. వాలంటీర్లు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని సచివాలయానికి చేరవేసి తద్వారా వాటిని పరిష్కరిస్తూ ఉత్తమపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూదరాళ్ల సర్పంచ్ సాగినముత్యాలమ్మ, ఎంపిటిసి వంతలకుమారి, మాజీసర్పంచ్ సుమర్లసూరిబాబు, సచివాలయ కన్వీనర్ తిరుపతి, ఎంపిపి బదుగురమేష్ , వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలకన్వీనర్ బండిసుధాకర్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్‌లు నత్తూరుసోమన్నదొర, నేతలు గాడిసత్యనారాయణ, పాటిచంద్రశేఖర్, పొట్టికపోతురాజు, పెద్దబ్బాయి, రమణబాబు, గాడిఅచ్చిరాజు, లాలంశేఖర్, సూరెడ్డి నర్సింహమూర్తి, ధోనిబాబ్జీ. మంపవాసు, కొండబాబు, తహశీల్దార్ తిరుమలరావు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, ఎస్‌ఎంఐ జెఇ రామకృష్ణ, ఎఓ ఉమాదేవి, ఎపిఓరాజు , సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# విత్తన శుద్ధితో పంట దిగుబడులు వృద్ధి..

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కూండ్రపు అరుణ



కశింకోట, జూలై 10, ప్రభాతవార్త

విత్తన శుద్ధితో పంట దిగుబడులు వృద్ధి చెందుతుందని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కూండ్రపు అరుణ అన్నారు. ఆదివారం మండలంలోని ఏ.పి.సీ.ఎన్.ఎఫ్ తాళ్లపాలెం యూనిట్ సిబ్బంది తాళ్లపాలెం, ఎన్.జీ పాలెం, లాలంకొత్తూరు, సుందరయ్యపేట గ్రామాలలో రైతులచే వరి విత్తన శుద్ధి, బీజామృతం తయారు చేయించారు. ఈ సందర ్భంగా అరుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందుకే రైతు భరోస కేంద్రాలు గ్రామాలలో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతులమీదుగా వరి విత్తనాలు పంపిణీ చేసిన విషయాన్ని తెలియచేశారు. విత్తనశుద్ధి చేసేటప్పుడు ముందుగా కీటకనాశిని మందులతో శుద్ధి చేసి తర్వాత నీడలో ఆరబెట్టి శిలీంధ్రనాశిని మందులతో శుద్ధి చేసి చివరిగా జీవ రసాయన మందులు లేక జీవన ఎరువులతో విత్తన శుద్ధి చేసుకుని నీడలో ఆరబెట్టి విత్తుకోవాలన్నారు. ఏ.పి.సీ.ఎన్.ఎఫ్ ఇంచార్జ్ ద్వారపు రెడ్డి రమణ మాట్లాడుతూ పొడి విత్తన శుద్ధితో కేజి విత్తనానికి 3 గ్రా.కార్బెండజింను కలిపి విత్తనానికి కలిపి 24 గంటల తర్వాత నారుమడిలో చల్లుకోవాలి అదే దమ్ము చేసిన నారుమడి అయితే లీటరు నీటికి 1 గ్రా. కర్బాండజిం మందు కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి మండె కట్టుకొని దమ్ము నారుమడిలో చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎల్.వన్.కే దేవి, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేట చింతలపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు

కశింకోట జూలై 10 ప్రభాతవార్త



మండలంలోని ఏఎప్ పేట చింతలపాలెం గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు జడ్పీటీసి దంతులూరి శ్రీధర్ రాజు ఏఎస్ పేట సర్పంచ్ మాసాల ధనమ్మ అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్ అధికారులు ఎంపిడీవో వివి రవికుమార్ తహశీల్దార్ జి.సత్యనారాయణ పాల్గొని గ్రామస్తులకు జగనన్న సురక్ష పథకం ఉపయోగాలు వివరించారు. ఈ పథకం ద్వార ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని తెలిపారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు స్థానిక సచివాలయ ద్వార పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ కొట్టే రామ ఎంపీటీసీ ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపిది మాటలప్రభుత్వం..వైసిపిది చేతలప్రభుత్వం

## ఎవరికిమద్ధతివ్వాలో ప్రజలే తేల్చుకోవాలి-జగనన్నసురక్షలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త



గత టిడిపిప్రభుత్వం అంతా మాటలతోనే ప్రజలను మాయచేస్తూ వచ్చిందికనుకే ప్రజలు ఇంటికి పంపించారని, వైసిపిచేతలప్రభుత్వం కనుకే ఇంటింటికీవెళ్లిమరీ సర్వేలు నిర్వహిస్తూ, ప్రజావసరాలు గుర్తిస్తూ వాటిపరిష్కారానికి కృషిచేస్తుందని పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని బకులూరుసచివాలయం పరిధి జగనన్నసురక్ష కార్యక్రమాన్ని బాలారంలో నిర్వహించారు. అలాగే మంప గ్రామసచివాలయంలో ఎంపిపి బడుగురమేష్ నేతృత్వంలో జగనన్నసురక్ష నిర్వహించారు. బాలారంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగాపాల్గొని నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావుతో కలిసి పలువురికి వివిధ ధృవపత్రాలు అందజేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-ఉచితవిద్యనందిస్తున్నప్పుడు అమ్మఒడి అవసరమా?అని ప్రశ్నించిన చంద్రబాబు, మరి తన మేనిఫెస్టోలో అమ్మకువందనం పథకం ఎందుకు పెట్టారంటూ ఎమ్మెల్యే నిలదీసారు. ఎనిమిదిమంది నుండి తొమ్మిదిమంది సంతానంఉన్న వారికి తల్లికివందనం కింద డబ్బులువేయడం ఎలా సాధ్యపడుతుందని ఆమె చంద్రబాబును ప్రశ్నిస్తూ, అమలుకాని హామీలు ఇవ్వడం ప్రతిపక్షనేత చంద్రబాబుకు అలవాటేనని దుయ్యబట్టారు. మళ్లీ అధికారంలోనికివచ్చి, దోచుకుని,దాచుకోవాలని చంద్రబాబు ఎత్తుగడవేసారని ఆమె ఎద్దేవాచేసారు. ప్రజలంతా అప్రమత్తంగా, వాస్తవికంగా ఉండాల్సిన అవసరంఉందని, ఎవరు మాటలుచెబుతున్నారు. ఎవరు చేతలుచేసి చూపిస్తున్నారు? గుర్తించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలవేళ ప్రజలు తప్పుడుహామీలను నమ్మవద్దన్నారు. జగనన్నసురక్ష, గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమాలతో ప్రజలకు మరింత మేలు జరుతుందని ఆమె అన్నారు. గతప్రభుత్వపాలనను, ప్రస్తుత వైసిపిప్రభుత్వపాలనను ప్రజలు పోల్చిచూసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా మంపలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ-ప్రజలకు ఏఒక్క లోటు ఉండకూడదన్న సదుద్దేశ్యంతో సిఎం జగన్ జగనన్నసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీనివలన ప్రజలకు ఎంతోమేలు చేకూరుతుందన్నారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమాల్లో వైసిపిఎంపిపి అప్పనవెంకటరమణ, మండలపార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్ల సరస్వతి, సర్పంచ్ పొట్టికశ్రీను, మండలకన్వీనర్ బండిసుధాకర్, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, ఎఎంసిడైరెక్టర్ అచ్చుత్, వైస్‌సర్పంచ్ కాళ్లవనంబాబు, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, బంటుబుజ్జి, పాటి చంద్రశేఖర్, సిహెచ్ అప్పారావు, పొట్టికపోతురాజు, సోషల్‌మీడియా కన్వీనర్ గాడిఅచ్చిరాజు, మండలస్థాయి అధికారులు, తదితరనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు

## జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, బస్‌పాసులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 10,ప్రభాతవార్త





అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో మొదటి విడతలో మంజూరు అయిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ అధనంగా మరికొంత మందికి అక్రిడిటేషన్లు జారీ చేయాలని సమాచార అధికారులను ఆదేశించారు.ఇదే విధంగా రంపచోడవరం డివిజన్ డివిజన్ పరిధిలో గల జర్నలిస్టుల అక్రిడిటేషన్లు రంపచోడవరం సమాచార శాఖ అధికారులకు పంపించి త్వరిత గతిన పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పాత్రికేయుల విజ్ఞాప్తి మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో గల పాత్రికేయులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బస్‌పాసులు, పాడేరు డివిజన్ పరిధిలో గల జర్నలిస్టులకు ఉమ్మడి విశాఖ జిల్లాలో పాసులు జారీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. అక్రిడిటేషన్లు పొందిన పాత్రికేయులు నేటి నుంచి పాడేరు ఆర్టీసి డిపోలో గల కౌంటర్‌లో నిర్దేశించిన ధరఖాస్తులు సమర్పించి బస్‌పాసులు తీసుకోవాలని జిల్లా పౌర సంబందాలఅధికారి పి.గోవిదంరాజులు తెలిపారు.

**కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా జర్నలిస్టులకు బస్‌పాసుల పంపిణీ**

అక్రిడిటేషన్లు పొందిన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బస్‌పాసులను అందజేశారు. అక్రిడిటేషన్లు పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుకు ఆర్టీసి అధికారులు పాసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో జర్నలిస్టులకు అందజేశారు. ప్రతీరోజు అధిక మొత్తంలో బస్‌పాసులు జారీ చేయాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బస్‌పాసులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 13వ తేదీ లోగా బస్‌పాసులు పొందాలని పాడేరు ఆర్టీసి డిఎం శ్రీనివాస్ సూచించారు. అక్రిడిటేషన్లు, బస్ పాసులు జర్నలిస్టులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా పౌరసంబందాల అధికారి పి.గోవిందరాజులు, ఆర్టీసి డిఎం వి.శ్రీనివాసు,డివిజనల్ పిఆర్ఒ పి.రాములు, ఎఐఈ పిల్లాశ్రీనివాసరావు, ఆర్టీసి సిబ్బంది ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.దుర్గాప్రసాద్, జవ్వాది, డి.రామచంద్రరావు, శ్రీనివాసరావు, సమాచారశాఖ సిబ్బంది సంధ్య, సీనియర్ పాత్రికేయులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో మండలాభిషేక మహోత్సవాలు

గాజువాక, జులై10, ప్రభాతవార్త





షీలానగర్ శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో మండలాభిషేక మహోత్సవాలు ఆది, సోమవారాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విష్వక్సేన పూజా పుణ్యహవాచనం అజప్రదీపారాధన, మత్సంగ్రహణం అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపనం, నిత్య హోమం, కుంభారాధన, హారతి, తీర్ధ ప్రసాద వితరణతో పాటూ 108కలశాలతో ఎస్‌వీఎస్ సేవా సమితి వ్యవస్ధాపకులు గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతులు చేతుల మీదుగా స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం విశేష మూలమంత్ర హోమం, మహ పూర్ణాహుతి నీరాజనం మహోదాశీర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొని స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

గాజువాక, జులై10, ప్రభాతవార్త



గాజువాక లయన్స్ క్లబ్ 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్ ఆలపాటి సుబ్బారావు, లయన్ పి.సత్యానందం, లయన్ ఇ.సుధారాణి, లయన్ డాక్టర్ ప్రసాద్, లయన్ ఎంఎల్‌కెఎన్ అచ్యుతరావు హాజరయి ప్రసంగించారు. పలు లయనిజం సూచనలు చేశారు. లయనిజంలో సేవలు చేసిన వారికి ప్రత్యేకంగా అభినందించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా చిక్కా సత్యనారాయణ, సత్యాల కోటేశ్వరరావు, కోశాధికారిగా చదలవాడ జగదీష్‌లతో నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. కార్యక్రమంలో ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కొండవాలు ప్రాంతంలో మంచినీటి ఇక్కట్లు-పట్టించుకోని అధికారులు



గాజువాక, జులై10, ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు శ్రీనగర్ కొండవాలు ప్రాంతంలో మంచి నీటి కోసం స్ధానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషమయై జీవీఎంసీ కార్యాలయానికి సోమవారం మహిళలంతా వెళ్లి అధికారులను ప్రశ్నించగా ఇంకా కొంత సమయం పడుతుందనడంతో మహిళలు ధర్నాకు దిగారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# తెలుగుదేశం పార్టీని-వంతల రాజేశ్వరీని విమర్శించే అర్హత అనంతబాబుకు లేదు

## మండల తెలుగుదేశం పార్టీ

చింతూరు జూలై 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని,తమ నాయకురాలు వంతల రాజేశ్వరీని విమర్శించే అర్హత అనంతబాబుకు,వైసిపి నాయకులకు లేదని చింతూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.టిడిపి ప్రభుత్వం హాయంలో చింతూరులో చేపట్టిన అభివృద్ధి పనుల లిస్టును వెల్లడించారు.టిడిపి ప్రభుత్వ హాయంలో చింతూరులో ఐటిడిఎ ఏర్పాటు,డివిజన్ కార్యలయం ఏర్పాటు,ట్రెజరీ ఏర్పాటు,జిసిసి డివిజన్ ఏర్పాటు,జిసిసి పెట్రోల్ బంకు ఏర్పాటు,ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు,అనేక గ్రామాల్లో సిసి రోడ్లు,లింక్ రోడ్లు,చింతూరు,కూనవరంలో సిహెచ్‌సి ఏర్పాటు,వంతెలని నిర్మాణం,విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు,ఆర్ అండ్ ఆర్ కాలనీ వంటి అనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని,రైతులకు వ్యవసాయ యంత్రాలు,ట్రాక్టర్‌లు,యువతకు బోల్లేరో వాహనాలు అందించారని,యన్‌టిఆర్ జలసిరి పేరుతో వ్యవసాయ బోర్లు,చింతూరులో పైలెట్ ప్రాజెక్టు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని,చంద్రన్న భీమ ప్రతి కుటుంబానికి వర్తించిందని,చంద్రన్న పెండ్లి కానుక,సంక్రాంతి,రంజాన్,క్రిష్టమస్ కానుకలు,గిరిగోరుముద్దలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని,మీ ప్రభుత్వం వచ్చాక ఏం అభివృద్ధి చేశారో అందరికి తెలుసని,ఎన్నికల్లో ఇచ్చిన హామిలు అమలు కాలేదని,పోలవరం భూములకు రూ॥5లక్షలు ఇస్తామన్న హామి నాలుగేళ్ళుగా అమలుకు నోచుకోలేదని,41.5కాంటూరులో ఉన్న నిర్వాశితులకు రూ॥10లక్షల నష్ట పరిహారం ఏమైందని,జివో నెంబర్ 3పై సుప్రిం కోర్టులో వాకలత్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.

## స్థాయి సంఘ అభ్యర్థులను నగర మేయర్ సమక్షంలో ప్రకటించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు అభ్యర్థులను వైయస్సార్‌సీపీ తరపున ప్రకటించడం జరిగింది. నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వైయస్సార్‌సీపీ తరపున స్టాండింగ్ కమిటీ అభ్యర్థులను ప్రకటించారని తెలిపారు. భీమిలి ఒకటవ వార్డు అక్రమాని పద్మ, తూర్పు 23వ వార్డు గుడ్ల విజయసాయి దక్షిణం 29వ వార్డు ఊరుకోటి నారాయణ, 41వ వార్డు కొడిగుడ్ల పూర్ణిమ, ఉత్తరం 47వార్డుకే కామేశ్వరి, 54వ వార్డు చల్లా రజిని పడమర 62వ వార్డు బి లక్ష్మణరావు గాజువాక 73వ వార్డు భూపతిరాజు సుజాత, పెందుర్తి 77వ వార్డు బి సూర్యకుమారి, అనకాపల్లి 81వ వార్డు పీలా లక్ష్మీ సౌజన్య లను పార్టీ తరపున ఎంపిక చేసినట్లు మంత్రి ప్రకటించారన్నారు. అనంతరం అభ్యర్థులు జీవీఎంసీ అదనపు కమిషనర్ ను కలిసి నామినేషన్ పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేశ్‌బాబు, పెందుర్తి శాసనసభ్యులు అన్నపురెడ్డి అదీప్‌రాజు, పలువురు వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## బ్రాండెక్స్ 110వ ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన

### 111వ నేత్ర వైద్య శిబిరానికి 200 టోకెన్లు

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

బ్రాండెక్స్ సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత నేత్ర వెలుగులు అందిస్తున్నామని బ్రాండెక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి పేర్కొన్నారు. బ్రాండెక్స్ 110వ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఒడిశా పాడేరు శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలను నుంచి 600 మంది నే త్ర శిబిరానికి వచ్చారన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో సమయం సరిపోక 111వ వైద్య శిబిరాన్నికి ఒరిస్సా పాడేరు శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలను నుంచి 600మంది నేత్ర శిబిరాన్నికి వచ్చారన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో సమయం సరిపోక 111వ వైద్య శిబిరాన్నికి 200మందికి అడ్వాన్స్ టోకెన్లు అందించామన్నారు. బ్రాండిక్స్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత వైద్యశిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరాని ్కి వచ్చిన రోగులకు వైద్య నిపుణుల పర్యవేక్షణలో 410మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 287మందికి కళ్లద్దాలు అందించి 87మందికి మందులు పంపిణీ చేశారు. 52మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరిని విశాఖలో ఉన్న ఆసుపత్రికి ఆపరేషన్ కోసం ప్రత్యేక వాహనంలో తీసుకువెళ్లారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు మజ్జిగ, ఫలహారాలు, భోజనం అందించారు.

## పోస్టర్ మేకింగ్‌లో జాతీయ స్థాయి విజేత శ్రీప్రకాష్ విద్యార్థిని

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



ఇన్‌టెక్ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి పోస్టర్ మేకింగ్ వ్యాసరచన పోటీలలో విశాఖ శ్రీప్రకాష్ విద్యానికేతన్ కు చెందిన విద్యార్థి ఆమోఘమైన ప్రతభను కనబరిచింది. ఇన్‌టెక్ సంస్థ 7నుంచి 9తరగతి విద్యార్థులకై నిర్వహించిన ఖానాఖాజానా మై ఫుడ్ హెరిటేజ్ లో భాగంగా ప్రత్యేకమైన వంటకము ప్రత్యేకమైన వంట పాత్ర లేదా ప్రత్యేకమైన వంటకుడు అనున అంశంలో దేశవ్యాప్తంగా 10వేల మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొనగా శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో 8వ తరగతి చదువుతున్న ఎన్ చార్వి ఆవకాయ ది కి జి ఆఫ్ పికిల్స్ అనే అంశాన్ని చిత్రించి జాతీయ స్థాయి 15మంది విజేతలలో ఒకరిగా నిలిచింది. జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన చార్వి శ్రీకి ఢిల్లీలోని ఇన్‌టెక్ జైర్మన్ మాజీ జెన (రిటైర్ట) ఎల్ కే గుప్తా, పద్మశ్రీ పుష్పపాంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంటర్‌నేషనల్ రిలేషన్స్ జెఎన్‌యు సెంటర్ ఆఫ్ పోలసీ రిసెర్చి న్యూఢిల్లీ, పూర్ణిమా దత్త, ప్రిన్సిపాల్ డైరెక్టర్ చేతుల మీదుగా ఘనమైన సన్మానం లభించింది. ఢిల్లీ హెరిటేజ్ ట్రిప్‌లో భాగంగా జాతీయ స్థాయి విజేత అయిన ఎన్ చార్వి శ్రీకి సమ్‌స్రిక్ట మ్యూజియం అండ్ లాబ్ ఆఫ్ కన్వార్‌సెసన్ ఇన్‌టెక్ లను చూపించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ చార్విని అభినందించారు.

## 'ఏపీ 31' నిజాయితీ మిస్సింగ్

### -టీడీపీ విశాఖ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



ఏపీ 31 నిజాయితీ మిస్సింగ్ విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాయంలో విలేకరులు సమావేశంలో టీడీపీ విశాఖ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పోలిసులు వైసీపీ పార్టీ కార్యకర్తల మారిపోయారు అని ఇది అక్షరాలా నిజం అని నిరూపించారు. సి ఐ స్వర్ణలత కాపాడవలసీన పోలీసులు కమిషన్ వ్యాపారం చేశారు. అంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎలా ఉందో అర్థం అవ్వతుంది. ఈ స్వరణ లత కొద్ది రోజులు క్రితం వైసీపీ పార్టీ వాళ్ళు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి వినిపించారు. అంతేకాదు ఖాకి చొక్కా తీసేస్తే ఇంకా గట్టిగా తిడతామని నానా దుర్భషలు ఆడారు. వైసీపీ కార్యకర్తల మారి ఎన్నికలో కూడా ప్రచార వ్యవహారంలో స్వర్ణలత చురుగ్గా పాల్గొన్నారు. అంతేకాదు జరిగిన ఈ వ్యహారంలో కూడా ఒక వైసీపీ నేత సినిమా ఛాన్స్ ఇస్తాను అంటేనే ఈన్టో మార్పిడి వ్యవహారం చేసినట్టు స్వర్ణలత స్నేహితులతో చెప్పారట ఆ విషయం మీద విశాఖ పోలీసులు విచారించాలి స్వర్ణలత వ్యవహారం మీద హోమ్ మంత్రి డిజిపి సమాధానం చెప్పాలి పోలీసులే సెటిల్ మెంట్స్ కమిషన్ వా ్యపారాల చేస్తున్నారా తెలిసింది. స్వరలత విషయం తెలియకుండా ఎన్ని జరుగుతున్నాయో అని అన్నారు. ఏ-1 ముద్దయిగా చేర్చుకుంటా అధికార పార్టీ ఒత్తిడి చేయడం వలన ఏ-4 చేశారా. పోలీసులు మీకు ఈ జగనన్న నచ్చితే ఉద్యోగానికి రాజీనామా చేసి...వైసీపీ పార్టీలోకి చేరి సేవ చేయండి ప్రతిపక్ష పార్టీ మహిళలు మీద అసభ్యంగా మాట్లాడిన వాడి మీద మీ ప్రతాపం చూపించరు మీ డ్యూటీ చేయ్యరు. ఒక పక్క మహిళలు మీద దాడులు పపెరిగితే నో పోలీస్, నో ఏక్షన్...కమిషన్ వా ్యపారాలు సెటిల్ మెంట్స్ టిడిపి వాళ్ళను తిట్టడానికి ప్రెస్ మీట్ లు పెట్టడానికి టైం వాడుతుంటే ఇంకా ప్రజలను ఏం కాపాడతారు. ఏం డ్యూటీ చేస్తారు. దీని మీద గవర్నర్ కూడా ఫిర్యాదు చేస్తాం స్వర్ణలతను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో సిపి ఆఫీస్ ఎదురుగా ధర్నా చేస్తాం తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళ ప్రధాన కార్యదర్శి గనగళ్ల సత్యవతి, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ ధ్యేయంగా పని చేస్తాను

### -ప్రతి ఒక్కరు సమస్య నా సమస్యగా భావిస్తాను -నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులోని ఉంటాను -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమ ధ్యేయంగా పని చేస్తాను అని ప్రతి ఒక్కరు సమస్య నా సమస్యగా భావిస్తాను నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులోని ఉంటాను సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన, వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు సోమవారం ఉదయం 8గంటలకు 92వ వార్డు పరిధి గోపాలపట్నంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 400మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తనని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్య ను నా సమస్యగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. ఈసందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం 91వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామి నాయుడు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాస్ క్లస్టర్ ఇంచార్జ్ గేదెల మురళీకృష్ణ ఏపీ సిష్ట కర్ణ డైరెక్టర్ గోవింద్ వైఎస్ఆర్సీపీ నాయకులు బి గోపి, అప్పలరావు సిహెచ్ కుమార్, వల్లి నమ్మి, కంపర సత్తిబాబు నీలాపు శ్రీనివాసరావు, సాలాపు మారయ్య, కంపర కోటేశ్వరరావు ఇంతిన నాగరాజు, బల్ల రమణ, అభి బాలు కంపర రామకృష్ణ, బండారు నాగేశ్వరరావు సచివాలయం కన్వీనర్లు బి శ్రీను, నవిజయలక్ష్మ, వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు

### -కార్యాలయాలు అధికారులు చుట్టూ ప్రజలు తిరిగే దానికి స్వస్తి పలుకుదాం

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

ప్రజలు ఇబ్బందులు పడకూడదు జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు కార్యాయాలు అధికారులు చుట్టూ ప్రజలు తిరిగే దానికి స్వస్తి పలుకుదాం అని ఇకపై సమస్య ఉందని ఏ ఒక్కరు అనకూడదు అన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం దుయం 10.30గంటలకు జీవీఎంసీ పరిధి 60వ వార్డు లోని మాజీ సైనిక ఉద్యోగుల కాలనీ, ఇందిరానగర్-2లో నిర్వ హించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పశ్చి మ నియోజకవర్గం సమన్వయకర్త, ఏపిఎంఎస్ ఎంఈ డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొని మాట్లాడుతు ధ్రువ పత్రాలు విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడ కూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ధ్రువపత్రాలు ఇతర ఏ సేవలు నిమిత్తమైనా అధికారుల చుట్టూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ప్రజల పడే ఇబ్బందులకు ఈ కార్యక్రమం ద్వారా స్వస్తి పలుకుదామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మాకు ఈ సమస్య ఉందని ఏ ఒక్కరు బాధపడకూడదు అనే లక్ష్యంతో ఆడారి ఆనంద్‌కుమార్ ఈ కార్యాక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న ఆడారి ఆనంద్‌కుమార్ పరిష్కరిస్తారని ఈసందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పేదలకు మేలు చేయాలని లక్ష్యం తోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 100శాతం మంది అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాద్ 60వ వార్డు కార్పొరేటర్ పి వి సురేష్, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, 60వ వార్డు నాయకులు అంగా రాంప్రసాద్, జివిఎల్ నరేష్, ధనలత, సంతోష్, పత్నీరావు, హనుమంతురావు మనోహర్ ఆర్ అనిల్‌కుమార్, సూర్యారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.



## హులాహుప్స్ కూచిపూడిలో హంసిక ప్రపంచ రికార్డు

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త





హులాహూప్‌స పిన్స్ ధరించి ఎక్కువ సమయం కూచిపూడి నృత్యం చేసిన బి హంసిక ప్రపంచ రికార్డు నెలకొల్పింది అతి పిన్న వయస్సులో నడుమకు హులాహూప్స్ పిన్స్ ధరించి రెండున్నర నిమిషాలకు పైగా కూచిపూడి నృత్యం చేసిన తొమ్మిదేళ్ళ హంసిక వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. విశాఖలోని ప్రెసిడెన్సియల్ స్కూల్లో అయిదవ తరగతి చదువుతున్న హంసిక మయూరి నృత్యానికేతన్ లో కూచిపూడి నృత్యం అభ్యసిస్తోంది.

## సిస్టమ్ మోడలింగ్‌పై గీతం ఇఇసిఇ సదస్సు

రుషికొండ, జూలై 10, ప్రభాతవార్త

సిస్టమ్ మోడలింగ్ మరియు కంట్రోలర్ డిజైన్‌పై అధ్యాపకులకు, పరిశోధకులకు అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెకా ్నలజీ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సదస్సును సోమవారం నిర్వహించారు. ఎన్ఐటి రాయపూర్ అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర సుభజిత్ ఘోస్ ముఖ్య అతిధిగా హాజరై విఎల్ఎస్ఐ డిజైన్, సిగ్నల్ ప్రొసెసింగ్, కంట్రోల్ సిస్టమ్స్ పై అవగాహన కల్పించారు. ఇంజనీరిర్ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ మాట్లాడుతూ కంట్రోల్ సిస్టమ్స్ లో పరిశోధనలకు గల అవకాశాలను వివరించారు. ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెన్‌లైన్ కార్యక్రమం కోఆర్డినేటర్‌లు డాక్టర్ పి నరేష్, ఎమ్ రాము తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ



అనకాపల్లి, జూలై 10, ప్రభాతవార్త

సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 52ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కర వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారుల నునంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకునివారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు.

**ఫిర్యాదు దారులు:**

సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన బి విజయభాస్కర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డు లో మెడికల్ క్యాంపులో పాల్గొన్న కె కె రాజు





విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు జగ్గారావు బ్రిడ్జ్ సచివాలయం వద్ద జరిగిన మెడికల్ క్యాంపు పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బొడ్డేటి కిరణ్ డా.రమేష్, డా.నూరి పర్వీన్ డా.ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో 'జగనన్న సురక్ష'



ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల సంజయ్‌గాంధీకాలనీలో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతిదాస్ ఆధ్వర్యంలో సోమవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె చేతులు మీదుగా 400 మందికి వివిధ సర్టిఫికెట్స్ సంబంధించి పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ముద్దాడ పాపారావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు శంకువానిపాలెం సచివాలయం లలిత నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్కూల్కి వెళ్లె పిల్లలు దగ్గర నుంచి 60సంవత్సరాలు దాటిన వృద్ధులు వరకు కూడా అందరికీ అన్ని రకాలుగా నవరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథఖాలు ప్రదేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజయితీ నిబద్ధత , పట్టుదల కష్టపడి పనిచేసే తత్వాన్ని మనం అందరం కూడా ఆదర్శం గా తీసుకొని భవిష్యత్తులో మనందరం జగన్మోహన్‌రెడ్డి కి అండగా నిలబడాలని కోరారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ రాయుడు, శ్రీను, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బోడ్డేటి కిరణ్, 26వ వార్డు నాయకులు అమ్మాజీ, సునీల్ నవాబు శ్యామల , హరి శేషు, బాబ్ జాన్, ఫరూకి విజయ్ పాల్, సుశీల రమాదేవి, వరలక్ష్మీ, స్వరూప్ , ప్రకాష్, వెంకటేశ్, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## అపోలోలో అరుదైన శస్త్ర చికిత్స

ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త



వేపగుంట ప్రాంతానికి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మధుమేహం, హైపర్‌టెన్షన్ క్యాడ్ మరియు పోస్ట్ యాంజియోప్లాస్టీతో తీవ్రమైన శ్వాసలోపం మరియు అయోర్టిక్ వాల్వ్ స్టెనోసిస్ అండ్ పల్మనరీ ఎడెమాతో బాధపడుతున్న వృద్ధునికి ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో కార్డియాలజీ బృందం విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు కార్డియాలజీ వైద్య నిపుణులు డాక్టర్ డి.కె. బారువా తెలిపారు. ఈ మేరకు సోమవారం అపోలో ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటు విలేఖర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ బారువా మాట్లాడుతూ రామ్‌నగర్ అపోలో ఆసుపత్రిలో ఓ వృద్ధుడు తీవ్రమైన శ్వాస లోపంతో అడ్మిట్ అయ్యారని, ఆ పేషెంట్‌కు సిటీ స్కాన్ పరీక్షలో భారీగా కాల్సిఫైడ్ బృహద్ధమని కవాటం మరియు సైనసెస్ ఆఫ్ వాల్సల్వలను చూపించడంతో రెండు వైపులా ఉన్న బాహ్య ఇలియాక్ నాళాలు తక్కువ పరిమాణంలో కుచించుకున్నాయన్నారు. ఈ ఫెషెంట్ నార్మల్ కండిషన్‌కి తీసుకు వచ్చినంతరం పెషెంట్ బంధువులతో డాక్టర్లు చర్చించి టిఎవిఆర్ ప్రక్రియ సరి అయినదని కార్డియాలజీ బృందం నిర్ధారించారు. బాహ్య ఇలియాక్ నాళాలు, పరిమాణంలో చిన్నవిగా ఉన్నందున, ఇది మొదట పెరిఫెరల్ బెలూన్ విస్తరింపచేయడం జరిగిందన్నారు. తర్వాత 16ఎఫ్ఆర్ ఫైధాన్ షీత్‌తో కుడి ఇలియాక్ నాళం పెద్దది చేయడం జరిగిందన్నారు. 29 మిమీ మైవల్ బృహద్ధమని కవాటంని తెరవటం జరిగిందని, పూర్తిగా నార్మల్ కండిషన్ లోనికి తీసుకురావడం జరిగిందని డాక్టర్లు తెలిపారు. శస్త్ర చికిత్స జరిగి మూడు రోజులకు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లు డాక్టర్లు తెలిపారు. కొత్త ప్రొసీజర్ అందుబాటులో ఉండడం వల్ల అతని జీవన నాణ్యత మెరుగుపడిందని, ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపవచ్చునని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో అపోలో కార్డియాలజీ బృందం డా॥ ఎన్.కె.పాణిగ్రహి, డా॥ చక్రధర్ పెడాడ, డా॥ శశాంక్, డా॥ రవికాంత్, కార్డియాక్ సర్జన్ డా॥ జైదీప్‌కుమార్ త్రివేది పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా భారత్ వికాష్ పరిషత్ 60 వసంతాల వేడుక

### -నిరుపేదలకు బియ్యం అందచేత

జగదాంబ, జూలై10, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్ధేవి పాఠశాలలో భారత వికాష్ పరిషత్ (బివిపి) విశాఖ శాఖ ఆధ్వర్యంలో బివిపి స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సేవాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారత్ వికాష్ పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, నగర శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖ బిజెపి స్థాపించిన డాక్టర్ సూరజ్‌ప్రకాష్ సేవలను కొనియాడారు. అనంతరం వందమంది నిరుపేదలకు ఒకొక్కరికి 5 కేజిలు చొప్పున బియ్యం అందచేసారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాష్‌పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్, ప్రాంతీయస్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, రాష్ట్ర సంస్కార్ ప్రముఖులు ఎంవి రాజశేఖర్, బివిపి రాన్సీలక్ష్మీబాయి మహిళా శాఖ అధ్యక్షురాలు సత్యశ్రీ, ప్రతినిధి ఎంఎస్ఎన్ శైలజ, నగరశాఖ క్యాదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జిఎస్‌వి మాణిక్యాలరావు, నగర శాఖ సభ్యులు సిహెచ్.వి.సత్యనారాయణ, కొణతాలరాజు, ఎస్.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సెంటర్ (కోడ్ - 05016), కలెక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం-530002.
ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)
1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ సత్య రత్న అసోసియేట్స్ ...
2) లోన్ పేరు మరియు అకౌంట్ నెంబరు : క్యాష్ క్రెడిట్ లోన్ ఖాతా నెం.10039439755 & GECL లోన్ ఖాతా నెం.39498612804
3) చెల్లించవలసిన బకాయి మొత్తము: తేది.01.06.2023 నాటికి ...
4) డిమాండు నోటీసు తేదీ : 01.07.2023 ఎన్‌పిఏ తేదీ : 29.05.2023
5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు ...
సం/- అధీకృత అధికారి
తేది : 10.07.2023 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్,
ప్రదేశం : విశాఖపట్నం కలెక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం

## జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 800 మందికి 11 అంశాలకు సంబంధించిన సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే అవసరం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 అంశాలకు సంబంధించిన ధృవ పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆర్డీవో జయరాం మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, యాదగిరి శేషు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పాలనలో గిరిజన గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

హుకుంపేట, జూలై 10, ప్రభాతవార్త

సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనతోనే గిరిజన గ్రామలు అభివృద్ధి చెందుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మారు మూల పట్టం పంచాయితీ కేంద్రాలతో పాటు డాబవలస గ్రామల్లో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయ గ్రామాలకు 122గడపలకు వెల్లి పథకాలపై వివరించారు. గ్రామల్లో మౌళిక సదుపాయలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరాగా ఆయన స్పందించారు. ఆయన మాట్లాడుతు గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విదంగా ప్రభుత్వం ఏజేన్సీ గ్రామలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కష్ట కాలంలో కూడా గిరిజనులకు ఎలాంటి సమస్యలు లేకుండా కాలంలో కూడా గిరిజనులకు ఎలాంటి సమస్యలు లేకుండా గిరిజనులకు పథకాలు అందిస్తు కాపాడిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. శివారు గ్రామల్లో సైతం అభివృద్ధితో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రేగం మత్యలింగం, జిల్లా వాణిజ్యా విభాగం అధ్యక్షుడు ఒంటుబు సామ్యేల్ జేసీయస్ మండల ఇన్‌చార్జీ కే.రామకృష్ణా, స్థానిక సర్పంచ్ కించాయి కృష్ణ, సచివాలయ సిబ్బంది, నాయకులు తతలు పాల్గొన్నారు.

## బోర్ నిర్మాణానికి శంకుస్థాపన



హుకుంపేట, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని గత్తుం పంచాయితీ సెల్తాంగొంది గ్రామంలో జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం సోమవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో జడ్పినిధులు రూ. 1.20లక్షల వ్యయంతో మంజురైన బోర్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందన్నారు. జడ్పి నిధులతో డ్రైనేజీ, బోర్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామలభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతురాజు, ఎంపిటీసీ కొండమ్మ, నాయకులు కామారాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దేవుడిచ్చిన వరం ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి

### సర్టిఫికెట్ల పంపిణీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విద్యార్థుల పాలిట కల్పతెరువు, దేవుడు అందించిన గొప్ప వరం ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి సేవలు అని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కొనియాడారు. సోమవారం ఉదయం ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ కార్యాలయంలో హిందీ ప్రాథమిక, మాధ్యమిక పరీక్షల విభాగాల్లో ఉత్తీర్ణులైన 26 మంది విద్యార్థులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు చేతులమీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ద్వారా విద్యార్థులకు హిందీలో మంచి తర్ఫీదును ఇస్తున్నారని అన్నారు. ఇలాంటి శాఖ భీమిలిలో ఉన్నందుకు, ఆ శాఖ ద్వారా విద్యార్థుల కోసం అహర్నిశలు కష్టపడి పిల్లల భవిష్యత్ కోసం కృషి చేస్తున్న కృష్ణారావు మాస్టర్‌కి కృతజ్ఞతలు అని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ సధావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి సేవలను ఉపయోగించుకొనే విధంగా తగిన సూచనలు పిల్లలకు ఇవ్వాలని గంటా నూకరాజు కోరారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ హిందీపట్ల విద్యార్థుల్లో ఒక అవగాహన ఉందని, రోజురోజుకు విద్యార్థులు పెరగడమే దీనికి నిదర్శనమని అన్నారు. మొన్న జరిగిన వేసవి శిబిరంలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యారని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందనలో ఐదు అర్జీలు

భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 05 అర్జీలు వచ్చినవని జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం 02, ఇంజనీరింగ్ విభాగానికి-02, ప్రజారోగ్యం విభాగం-1 వచ్చినవి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## ఘనంగా విజయరామరాజు సంస్మరణ



భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లా మెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో పద్మనాభ యుద్ధం గురించి విద్యార్థులకు అసెంబ్లీ సమావేశంలో వివరించారు. విజయరామరాజు సంస్మరణ దినాన్ని ఏటా పద్మనాభయుద్ధ ఘటనగా నిర్వహించుకోవడం ఉత్తరాంధ్రలో ఆనవాయితీగా వస్తున్నదని పద్మనాభయుద్ధానికి గుర్తుగా రెండో విజయరామరాజు సమాధిని, స్మారక మందిరాన్ని మండల కేంద్రమైన పద్మనాభంలో నిర్మించారని తెలియజేశారు. పద్మనాభ యుద్ధం 1794, జూలై 10న విశాఖపట్నం జిల్లా, పద్మనాభం వద్ద జరిగిందని ఈ యుద్ధం మద్రాసు గవర్నరు జాన్ ఆండ్రూస్ తరపున వచ్చిన బ్రిటిష్ కల్నల్ పెండర్‌గాస్ట్‌కు విజయనగర రాజులకు మధ్య జరిగిందని యుద్ధంలో చిన్న విజయరామరాజు మరణించాడని యుద్ధ పర్యవసానంగా విజయనగరం పూర్తిగా బ్రిటిష్ పాలనలోకి వచ్చిందని విద్యార్థులకు వివరించారు. విజయనగరం జమీందారు నిర్వహించలేని పేష్కస్ పెంచడానికి, అతని సైనిక బలాన్ని తగ్గించడానికి, అతడి నుండి ఏనిమిదిన్నర లక్షల పేష్కస్ బకాయిలను వసూలు చేయడానికి ఆంగ్లేయులు ప్రయత్నించారని తాను వాటికి లొంగలేదని అతడు యుద్ధానికి సిద్ధపడ్డాడని ఆంగ్లేయులు 1793 ఆగష్టు 2న విజయనగరాన్ని ఆక్రమించారని రాజ్యంలోని రైతులు ఆంగ్లేయులకు భూమి శిస్తు చెల్లించడానికి నిరాకరించారని అందువలన ఆంగ్లేయులు చిన విజయరామరాజుకు నెలకు 1200 రూపాయల పింఛనుతో మచిలీపట్నానికి వెళ్లవలసిందిగా ఆదేశించగా దానిని లెక్కచేయకుండా విజయరాజు విజయనగరం, భీమునిపట్నం మధ్యనున్న పద్మనాభం చేరగా ఆంగ్లేయుల సేనలు చిన విజయరామరాజును ముట్టడించి యుద్ధంలో ఓడించి వధించాయని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరూపారాణి, రేవతి, జగత్ ప్రకాష్, బగత్ మల్లేశ్, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

## 12 నుంచి డిఇఎల్ఈడి కోర్సు సప్లమెంటరీ పరీక్షలు

భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో గల ప్రభుత్వ డైట్, ప్రైవేటు డైట్ కళాశాలలో 2015-17 నుండి 2018-20 వరకు డిఎల్ఈడి కోర్సు చదివి మొదటి సంవత్సరం ఫైనల్ లెసన్ టీచింగ్ (ప్రాక్టికల్) పరీక్షలకు హాజరు కాని వారు, ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలను జూలై 12 నుండి 15 వరకు సప్లిమెంటరీ (ప్రాక్టికల్ పరీక్షలు (4పాఠాలు) నిర్వహించబడును. కాబట్టి ఆయా సంవత్సరాల విద్యార్థులు వారు చదివిన కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించవలెనని భీమునిపట్నం డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ తెలియజేశారు. 2021-23 రెగ్యులర్ విద్యార్థులు రెండవ సెమిస్టర్ ఫైనల్ లెసన్ టీచింగ్ (ప్రాక్టికల్స్) పరీక్షలు జూలై 12 నుండి 15 వరకు నిర్వహించబడును అని ఆయన తెలియజేశారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపిన వాలంటీర్లు



భీమునిపట్నం, జూలై 10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి ధనార్జి వ్యవస్థ లేకుండా పైసా అవినీతికి తావు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ గడప గడపకు వెళ్ళి పాలన అందించాలని ప్రతీ 50 ఇళ్ళకు ఒక వాలంటీర్‌ను నియమించి వాలంటీర్ వ్యవస్థ పెట్టి కరోనా సమయంలో కూడా ఒకరిని ఒకరు ముట్టుకునే పరిస్థితి లేని రోజుల్లో కూడా వైసిపి ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు నిబద్ధతతో సేవలు అందించారు. ఒకప్పుడు ఏదైనా పని కావాలన్నా సర్టిఫికెట్ కావాలన్నా ఏపని కావాలన్నా ప్రభుత్వ అధికారుల కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండేది అలాంటిది నేరుగా వారింటికి వెళ్లి పథకాలు అందిస్తున్న సేవకులు వాలంటీర్లు అలాంటి వారిపై ఎలాంటి ఆధారాలు లేకుండా తన నోటికి ఏది వస్తే అది మాట్లాడి వాలంటీర్ల మనోభావాలు దెబ్బతినే విధంగా ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు వాలంటీర్లు సమాచారం అందిస్తున్నారని నిందలు మోపడం ఎంత వరకూ సమంజసమా అని ప్రశ్నించారు. ఆయనలా 6 నెలలకు ఒకసారి బయటకు వచ్చి పైకి మూడు నాలుగు అరుపులు మూడు కేకలు వేసి మరల ఇంటికి పరిమితం అయ్యేటటువంటి పరిస్థితి మా వాలంటీర్లు ది కాదు కేవలం రూ.5 వేలు గౌరవ వేతనం తీసుకుంటూ సేవలు అందిస్తున్నాం మాపై లేనిపోని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లు అంతా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన భీమిలి నియోజకవర్గం అన్ని పొట్ట నిరసన తెలపడం జరిగింది. అనంతరం పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు గానూ వాలంటీర్లు పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరణ



పీఎం పాలెం, జూలై 10, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఐ.ఏ.ఎస్. వారు మాట్లాడుతూ ఫ్యామిలీ ప్లానింగ్ శస్త్ర చికిత్స కేంద్రాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను చేయాలని దానికి సంబంధించి డాక్టర్స్, పారా మెడికల్ సిబ్బంది ప్రణాళిక ఏర్పాటు చేసుకుని శస్త్ర చికిత్సలు ఆయా తేదీలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మధురవాడ, గాజువాక, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల యందు ఈ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ప్రణాళిక వేసుకుని కొత్తగా ప్రారంభించాలని తెలిపారు. విశాఖపట్నం కెజిహెచ్, విజిహెచ్ పి.పియూనిట్ నందు జరుగుచున్నవి. కావున మరింత ఎక్కువగా శస్త్ర చికిత్సలు జరగాలని తెలియచేశారు. డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో తాత్కాలిక పద్ధతులైన పిపిఐయుసిడి, 2022-2023 సంవత్సరానికి 1015, నిరోద్ యూజర్స్ 5300, నోటి మాత్రలు 4,188, అంతర ఇంజక్షన్లు 83, శాశ్వత పద్ధతులు ట్యూబెక్టమిలు 2022-2023 సంవత్సరానికి 4729, వేసిక్టమిలు 44 అయినవని తెలియచేశారు. ఈ నెల 11న ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని నినాదాలతో అవగాహన కలుగచేస్తారని ఈ సంవత్సరం నినాదం స్వాతంత్ర అమృత మహోత్సవంగా కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిద్దామని ప్రతిజ్ఞ చేద్దాము చిన్న కుటుంబం చింత లేని కుటుంబం అనే నినాదాలతో అన్ని పట్టణ/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లైసియుఎస్ డిపార్టుమెంటు వారితో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. డా.రాజేష్, డా.ఎస్సార్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్, బి.నాగేశ్వరరావు, డెమో, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఏటికొప్పాకలో జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 10, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామం సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిని పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాలు సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, ఎంపీడీవో అప్పలనాయుడు సర్పంచులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు వాలంటీర్ల నిరసన



యలమంచిలి, జూలై 10, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల వాలంటీర్లు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. పవన్ కళ్యాణ్ వెంటనే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తాము ఎంతో కష్టపడి సేవా దృక్పథంతో సేవ చేస్తున్నామని అలాంటిది మాపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లేనిపోని మాటలు అనడం దారుణమని ఆపోయారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపాలిటీలో గల వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర సంఘీభావంగా నేడు యలమంచిలిలో పాదయాత్ర



యలమంచిలి, జూలై 10, ప్రభాతవార్త

నేటితో యువగలం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తవుతున్న సందర్భంగా యువనాయకుడు లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా యలమంచిలి పట్టణంలో మూడు కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం యలమంచిలి పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడనాగేశ్వరావు మాట్లాడుతూ యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన ప్రజా గళం పాదయాత్ర ప్రజల్లో ముఖ్యంగా యువతలో భారీగా స్పందన రావడంతో రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ముఖ్య ఉద్దేశమని అన్నారు. యలమంచిలి పట్టణంలో యువగళం పాదయాత్ర సంఘీభావంగా మంగళవారం మూడు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పునాది లాంటిదని రాబోయే ఎన్నికల్లో సీనియర్ నేత పప్పలు చలపతిరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు టౌన్ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, జిల్లా నాయకుడు ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, తెలుగుదేశం నాయకుడు సుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు.


## ఈ-జిల్లా మేనేజర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, జూలై10,ప్రభాతవార్త

జిల్లా కలెక్టరు వారి కార్యాలయ పరిధిలో ఈ-జిల్లా మేనేజర్ నియామకానికి అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం కాంట్రాక్టు ప్రాతిపదికన జిల్లాకు ఈ- మేనేజర్ పోస్టును నెలకు రూ.22,500 (ఇరువది రెండువేల ఐదువందలు) నిర్దిష్ట వేతనంతో పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన మంజూరు చేసిందని, అర్హతల మేరకు అభ్యర్థిని తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేయటం జురుగుతుందని కలక్టర్ తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ ఉదయం 10గం.ల నుండి 26వ తేదీ సాయత్రం 5గం.లోపు (కార్యాలయ పని దినములలో మాత్రమే) జిల్లా కలెక్టరు వారి కార్యాలయంలో గల తపాలా విభాగం ప్రత్యేక కౌంటర్ నందు స్వయముగా దరఖాస్తులు సమర్పించి తగిన రసీదు పొందాలని లేదా రిజిస్టరు పోస్ట్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని కోరారు. తుది గడువు తరువాత కార్యాలయమునకు పోస్ట్ ద్వారా గాని లేదా స్వయముగా గాని అందిన దరఖాస్తులు పరిగణించబడవని ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారక వెబ్ సైట్ హెచ్‌టిటిపిఎస్//:అల్లూరి సీతారామరాజు. ఏపి.జిఓవి.ఇన్‌ను సందర్శించాలన్నారు.

## సమస్యల పరిష్కారంకై కదం తొక్కిన అంగన్వాడీలు


### ఐటిడిఏ వద్ద 36గం.లు మహాధర్నా



పాడేరు, జూలై10, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఐటిడిఏ కేంద్రం వద్ద 36గం.లు మహాధర్నా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అధికారం రాకముందు వైసిపి జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఓట్లు రాబట్టడం కోసం అనేక రకమైన హామీలు ఇచ్చారని ఏమి నెరవేర్చలేదని తెలిపారు. తెలంగాణ కంటే అదనంగా జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చారని.. మాట తప్పను మడమ తిప్పను అన్న మాటలు ఏమయ్యాయని అంగన్వాడిని రాష్ట్ర ప్రభుత్వం జగన్ మోసం చేశారని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు కనీస వేతనాలు గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అంగన్వాడీలంటే ప్రభుత్వాలకు చిన్న చూపుగా ఉందని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచే ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని లేకుంటే రాజధాని కేంద్రాన్ని ముట్టడిస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చెన్నయ్య పడాలి మాట్లాడుతూ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తించడం లేదని అన్నారు. ఐసిడిఎస్ బడ్జెట్ను పెంచాలని డిమాండ్ చేశారు. ధరలు పెరిగి పోతున్న వేతనాలు పెరిగిపోవడంతో అంగన్వాడీలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని పని ఒత్తిడి భారం గా ఉందని అన్నారు. పనికి తగ్గ వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్బిఐ పోతురాజు, భగత్ రామ్, సహకార దర్శి కిలో మొస్సాయ, సన్నీ బాబు, శంకర్రావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మ, గిరిజన సంఘం నాయకులు ఎల్ సందర్భంగా, అంగన్వాడి జిల్లా నాయకులు కళావతి, కొండమ్మ, వెంకటలక్ష్మి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిషాలో శివభక్తుల యాత్రలో పాల్గొన్న వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు : కోడాలి సింహాద్రి



పాడేరు, జూలై10, ప్రభాతవార్త

ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా పాడువలో గల శివుడు ఆలయంలో పవిత్ర పూజలు నిర్వహించుటకు గాను కులసింగి పంచాయితీ, పాత్రోంగి పంచాయితీ హాట్ గూడ, తుంబ కోట, పామ్ముల పుట్టు, గొడ్డి పుట్టు, కువిగుడ, కంట,శోభ పుట్టు పాడువ పూజారి పుట్టు చట్టువ తదితర గ్రామాల నుంచి శివ భక్తులు కమాండలాలను చేత బూని రెండు కంచు చెంబులపై రెండు కొబ్బరికాయలు ఉంచి కావడినీ భుజంపై మూసుకొని కాషాయ వస్త్రాలు ధరించి పాదయాత్రగా వస్తున్న సందర్భంలో ఆ పరమశివుని ఆశీస్సులతో ఈ యాత్రలో కొద్దిసేపు భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నానని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడా సింహాద్రి పాత్రికేయులకు తెలియజేశారు. భక్తులతో మాట్లాడుతూ దైవ భక్తి వలన మనసు ప్రశాంతంగా ఉండడమే కాకుండా గ్రామాల మధ్య పంచాయతీల మధ్య జిల్లాల మధ్య మనిషికి మనిషి మానవ సంబంధాలు పెంచుకోవడానికి భక్తి అనేది ఒక మంచి మార్గమని భక్తులతో ముచ్చటించారు. కోడా సింహాద్రి భక్తులతో మాట్లడుతూ ఎక్కడ నుంచి ఎక్కడి వరకు పాదయాత్ర చేస్తున్నారని అడగగా ఈ జిల్లాలో నలుమూలల నుండి పాడువా వరకూ శివ భక్తులు పాల్గొంటున్నారని భక్తులు కేశబ్, పాత్రో తెలిపారు.

## ఐఐటిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన పీఓ అభిషేక్



పాడేరు, జూలై 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి, పాడేరు, విశాఖపట్నం వారి ఆధ్వర్యం, సంయుక్త పర్యవేక్షణలో నడుపబడుచున్న ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ, మారికవలస, విశాఖపట్నం నందు ఐఐటీ జెఇఇ, నీట్, లాసెట్ కొరకు శిక్షణ పొందిన విద్యార్థుల ఫలితాలు ఈవిధంగా ఉన్నాయి. నీట్ 2023 ప్రవేశ పరీక్షకు 28 మంది విద్యార్థులు హాజరవగా, ఈదుల బయలు గ్రామానికి చెందిన కె.సత్తిబాబు అనే ఒక బీద వ్యవసాయ కూలీ, కె.మహేశ్వరీల కుమారుడైన కె.ఇస్సాకు అనే విద్యార్థి 420 మార్కులు, 3073వ ఆలిండియా ర్యాంకును కైవసం చేసుకుని గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ సీటు వచ్చే అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. ఐదవ తరగతి వరకు ఎంపీపీ స్కూల్ చిన్నకొత్తూరు గ్రామంలోనూ, 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు జిటిడబ్ల్యుఎ స్కూల్, డౌనూరు లోను, ఇంటర్, నీట్ శిక్షణను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు విద్యను అభ్యసించాడు. చింతపల్లి మండలం లోని పాతకిన్నెర్ల అనే మారుమూల గ్రామంలో ఒక ఆదిమ గిరిజన తెగకు చెందిన పి.బంగారాజు అనే వ్యవసాయ కూలీ, పి.నీలమ్మల కుమారుడైన పి.మత్స్య రాజు 319 మార్కులను, 10,371వ ఆలిండియా ర్యాంకును కైవసం చేసుకుని గవర్నమెంట్ కళాశాలలో బి.డి.ఎస్ కోర్సులో సీటు పొందే అవకాశం సంపాదించాడు. ఐదవ తరగతి వరకు ఎంపీపీ స్కూల్, పాత కిన్నెర్ల లోను, 10వ తరగతి వరకు జెడ్పీ హై స్కూల్ బోయి పాలెంలోను, ఇంటర్, నీట్ శిక్షణ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు పొందాడు. అలాగే హుకుంపేట మండలం ఈదుల గరువు గ్రామానికి చెందిన జి.ప్రసాద రావు అనే వ్యవసాయ కూలీ, జి.లక్ష్మిల కుమారుడైన జి.గోపాలరావు 283 మార్కులను, 14,651వ ఆలిండియా ర్యాంకు కైవసం చేసుకుని గవర్నమెంట్ కళాశాలలో బి.డి.ఎస్ కోర్సులో సీటు పొందే అవకాశం సంపాదించాడు. పదవ తరగతి వరకు ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్ అరకు వ్యాలీ లోనూ, ఇంటర్, నీట్ శిక్షణను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు పొందాడు. ఐఐటి జేఈఈ మెయిన్స్ -2023 పరీక్ష ఫలితాలు విడుదలవ్వగా పరీక్షకు హాజరైన 38 మంది విద్యార్థులలో అరకు వ్యాలీ మండలానికి చెందిన పి.రాహుల్ అనే విద్యార్థి కంప్యూటర్ ఇంజనీరింగ్ కావాలన్న లక్ష్యంతో కష్టపడి 86.1546 పెర్సెంటైల్‌ను సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. కె.రవి శంకర్ అనే విద్యార్థి పీడబ్ల్యూడి కేటగిరీలో ఆల్ ఇండియా పిడబ్ల్యుడి 47వ ర్యాంకును సాధించాడు. మొత్తం 38 మంది హాజరు కాగా 03 (ముగ్గురు) విద్యార్థులు 70 పైన పెర్సెంటైల్‌ను సాధించగా 27 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్‌కు క్వాలిఫై అయ్యారు. జెఈఈ అడ్వాన్స్-2023 ప్రవేశ పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవగా డుంబ్రిగూడ మండలంలోని పింపలగూడ గ్రామానికి చెందిన జి.అర్జున్ అనే సాధారణ వ్యవసాయ కూలి కుమారుడైన జి.సంతోష్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 483వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అలాగే హుకుంపేట మండలంలోని ముళ్ళుమెట్ట గ్రామానికి చెందిన కె.సన్యాసి రావు అనే రైతు కుమారుడైన కె.సందీప్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 583వ ర్యాంకును, గూడెం కొత్తవీధి మండలంలోని సిహెచ్ గంగవరం గ్రామానికి చెందిన పి.సోమరా అనే కూలీ కుమారుడైన పి.మోహన్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 1625వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈవిధంగా వెనుకబడిన కుటుంబ ఆర్థిక పరిస్థితులలో నుండి వచ్చిన గిరిజన విద్యార్థులను జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ఎంబిబిఎస్, ఐఐటీ/ ఎన్ఐటీలలో ఇంజనీరింగ్ వంటి ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే అవకాశాన్ని అందుకునేలా ప్రోత్సహిస్తున్న ఐటీడిఏ పాడేరు ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, కలెక్టర్ సుమిత్ కుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు ఐఐటీ నీట్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎల్.శివ ప్రసాద్ తెలిపారు.

## ధృవపత్రాలు మంజూరు 13,950, పంపిణీ 6,024 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై10, ప్రభాతవార్త

సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 6,024 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 మండలాల పరిధిలోని 15 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 13,969 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 11,861 వినతులు రాగా, 15,724 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 13,950 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 6,024 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 71 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 7,885 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## సొంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు : హౌసింగ్ పీడీ రామామణి



నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

పేదవాళ్లకు సొంత స్థలం ఉంటే జగనన్న కాలనీలో భాగంగా ఇల్లు కట్టుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని హౌసింగ్ పీడీ కొయ్య రమామణి చెప్పారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జగనన్న లేఔట్లు నిర్మాణాలపైన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇంతవరకు మండలంలో జగనన్న కాలనీ మంజూరై ఇల్లు నిర్మించుకోకపోతే వారికి అవగాహన కల్పించి త్వరిగతంగా పూర్తి అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. అదే కాకుండా ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉంటే అత్యంత వేగంగా వారికి ఉన్న సొంత స్థలం, వాటి వివరాలు సేకరించి ఇల్లు మంజూరుకు అనుమతులు మంజూరు చేస్తామని వారికి తెలియజేయాలని సూచించారు. ఏ పరిస్థితుల్లో కూడా ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లులు ఆలస్యం కాకుండా చూడాలని ఏఈ డి.ఎ.రాజుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ పివిఎస్ఎన్ఆర్.ప్రసాద్, పాయకరావుపేట డివిజన్ ఇంజనీర్ విజయుడు, ఏఈ ప్రతాప్, పలు అసిస్టెంట్లు ఉన్నారు.

## నెలాఖరు నాటికి 15 వేలు గృహ నిర్మాణాలు పూర్తి



నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

జూలై నెలాఖరు నాటికి అనకాపల్లి జిల్లాలో 15వేల వరకూ జగనన్న కాలనీ గృహనిర్మా గణాలు పూర్తవుతాయని, ఇప్పటికే 13,453 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని జిల్లా గృహనిర్మాణశాఖ పీడీ కొయ్య రమామణి చెప్పారు. సోమవారం ఉదయం నక్కపల్లిలో తనను కలిసిన విలేఖర్లతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 58,084 గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 11,452 గృహాలకు సంబంధించి పునాదులు పూర్తయ్యాయని, 23,723 గృహాలు బేస్మెంట్ లెవెల్లో వున్నాయని, 2,927 గృహాలు శ్లాబ్ స్థాయి లో వున్నాయని, 1657 గృహాలకు సంబంధించి శ్లాబులు పూర్తయ్యాయని చెప్పారు. లబ్దిదారులు త్వరితగతిన ఈ గృహనిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన సహకారం తాము అందిస్తున్నామని చెప్పారు.

## పేరూరి కొండబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు




నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

వైకాపా నాయకుడు పేరూరు కొండబాబు కుటుంబాన్ని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు సోమవారం పరామర్శించారు. దేవవరంలో ఉంటున్న కొండబాబు ఇంటికెళ్లి ఇటీవల తన కుమారుడు వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయంపై కుటుంబ సభ్యులకు కొండబాబుకు ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో వైకాపా నాయకులు గొర్ల నరసింహమూర్తి, దండు బలరామరాజు, ఎలమంచిలి తాతబాబు, అంగరాజు రాము, సీరం నరసింహమూర్తి, అల్లు రమణతోపాటు ఎలమంచిలి సూరి సత్యనారాయణ ఉన్నారు.

## క్విజ్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలికోన్నతపాఠశాల విద్యార్థినులు


### మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో స్థానిక బాలికోన్నత పాఠశాలల చిన్నారులు గొర్ల నిత్య(10వ తరగతి), నాగస్వాతిలు ఎంపికయినట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తెలియజేశారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఎంపికైన వీరిని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి, జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మలు ప్రత్యేకంగా చిన్నారులను అభినందించినట్లు ఆయన తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందరరావు, ఉపాధ్యాయులు సంధ్యారాణి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రత్యేక శిక్షణ నందించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ నెల 14న రాష్ట్ర స్థాయిలో విశాఖలో నోవాటెల్ హొటల్‌లో క్విజ్ పోటీలు ఉంటాయని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీలకు పర్యవేక్షకులుగా నాగ ప్రవీణ్ వ్యవహరించనున్నారన్నారు.

## పేద ప్రజలు కష్టాలు పడకూడదు.... అందుకే ఈ జగనన్న సురక్ష : వీసం



నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

సమాజంలో పేద బడుగు బలహీనవర్గాలు ఏ ఒక్కరు కూడా ఎటువంటి కష్టాలు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ప్రధానంగా ఆర్థికపరమైన కష్టాలు ఉండకూడదని లక్ష్యంతో నవరత్నాలు పేరుతో ప్రవేశపెడుతున్న పథకాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండలంలోని దొంకాడ గ్రామంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజల ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లా డారు. ముందుగా గ్రామానికి సంబంధించి ఉచితంగా ప్రభుత్వ అందజేసే ధ్రువపత్రాలు వివరాలను సర్పంచ్ కొండలరావు సమక్షంలో ఎండిఓ సీతారామరాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావులకు తెలియజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం అంతా అర్హతలు ఉంటే ప్రభుత్వ పథకం అందాల్సిందే అందుకు ఏ ధృవపత్రాలు అవసరమో ఆ ధృవపత్రాలు ప్రత్యేక కార్యక్రమం ద్వారా అందించాలని ఏకైక లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పెట్టారని, ఎంతో ప్రయోజనం ఉన్నదని అన్నారు. ధృవపత్రాలకు దరఖాస్తు చేసుకున్న అందరికీ వారి చేతుల మీదుగా అందజేశారు. మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది సచివాలయ కార్యదర్శి ఉన్నారు.

# కాలుష్య నియంత్రణకు సహకరించండి

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విశాఖను కాలుష్య నియంత్రణకు పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలందరూ కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె విధి నిర్వహణలో భాగంగా కాలుష్య నియంత్రణకు తమ క్యాంపు కార్యాలయం నుంచి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో చేరుకొని డైలీ యువర్ మేయర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలను ముగించుకొని ఆర్టీసీ బస్సులో తిరిగి తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో కాలుష్యం నివారణకు కృషి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రవేటు సంస్థల ఉద్యోగులు నగర ప్రజలు వివిధ వ్యాపార సంస్థల విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించే వారంలో ఒక్క రోజు ప్రజారవాణా ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి సోమవారం తనతో పాటు జివిఎంసి ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

# శారీరక ఆరోగ్యం, మానసిక సామర్థ్యం బాగుంటే ఉన్నత పదవులకు పోటీ చేసే నాయకుల వయస్సు ప్రజాస్వామ్య దేశాల్లో ఓటర్లకు ప్రధానాంశం కాదేమో!

7వ పేజీ తరువాయి

సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధాని అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ వయస్సు అప్పటికి 71 ఏళ్లు. పదేళ్ల ప్రధానమంత్రిగా కొనసాగాక 2014 మే నెలలో పదవి నుంచి దిగిపోయినప్పుడు మన్మోహన్ జీ వయస్సు 81 సంవత్సరాలు. 16వ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రావడంతో 2014 మేలో 63 సంవత్సరాల వయస్సులో తొలిసారి ప్రధానిగా ప్రమాణం చేశారు నరేంద్రమోదీ. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ జీ ప్రధానమంత్రి పదవికి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి మూడోసారి ప్రధాని అయ్యేటప్పటికి ఆయన 78 ఏళ్ల ఆరు నెలల వయస్సులో 2029 మే నెలలో ఉన్నత పదవి నుంచి దిగిపోయే అవకాశం ఉంది. దేశంలో ప్రధాని పదవి చేపట్టిన ప్రముఖుల వయస్సు గురించి ఇప్పుడు రాజకీయ పరిశీలకులు ప్రస్తావించడానికి కారణాలు లేకపోలేదు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జోసెఫ్ (జో) బైడెన్ పదవిలో ఉండగా 80వ పుట్టినరోజు జరుపుకున్న మొదటి దేశాధినేతగా చరిత్రకెక్కారు. అంతేగాక, ఈ వయస్సులో ఆయన కొద్ది నెలల క్రితం తాను రెండోసారి అధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్నట్టు ప్రకటించారు. ఒకవేళ బైడెన్ పార్టీ టికెట్ సంపాదించి 2024 నవంబర్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధిస్తే 81 సంవత్సరాల వయస్సులో 2025 జనవరి 20న దేశాధ్యక్షునిగా ప్రమాణం చేసే తొలి నాయకుడిగా కొత్త రికార్డు నెలకొల్పుతారు. 1951లో పూర్తి చేసిన రాజ్యాంగ సవరణ ఫలితంగా అమెరికా అధ్యక్ష పదవిని రెండుసార్లు మించి నిర్వహించకూడదనే నిబంధన అమలులోకి వచ్చింది. అంతేగాని, దేశాధ్యక్ష పదవికి పోటీచేయడానికి అమెరికాలో గరిష్ఠ వయోపరిమితి లేదు. అంతేగాక, అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు, గవర్నర్ పదవులు సహా అన్ని చట్టసభల పదవులకు పోటీ చేయడానికి ఎలాంటి వయోపరిమితి లేదు. ఇండియాలో ఏ పదవి కోసమైనా ఎన్నికోరియునా లేదా ఏ వయస్సులోనైనా పోటీ చేయడానికి భారత రాజ్యాంగం అవకాశం కల్పిస్తోంది. పదవులకు పోటీచేసే నాయకుల శారీరక, మానసిక సామర్థ్యం బాగుంటే నేతల వయస్సుపై జనం పెద్దగా చర్చించరు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త

నగర పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వజోన్ 18వ వార్డు పరిధిలోని ఎంవిపి డబుల్‌రోడ్డు, సమతాకాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ నిరంతరం జరుగుతుందని, అయినా కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ఎంవిపి డబుల్‌రోడ్డులో పారిశుధ్య నిర్వహణ సరిగా జరగడం లేదని, సమతాకాలనీ వద్ద డస్ట్‌బిన్ నిండి దాని చుట్టూ చెత్తపేరుకుపోయిందని వార్డు శానిటరీ ఇన్స్‌పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను వెంటనే తొలగించి ఆ ఫోటోలను వాట్సాప్‌లో పంపించాలని ఆదేశించారు. ప్రతిరోజు చెత్త తరలించే వాహనాలు వస్తున్న ఇంటి చెత్త ఎందుకు వస్తుందని ఆరా తీశారు. వ్యర్థాలు బయట వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, చెత్త అధికంగా పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలో డ్రైన్లలో ఉంచుకుని కాలువలు శుభ్రం చేసి దోమల మందు పిచికారి చేయాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టడంతో పాటు ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఓట్లు నమోదు చూసుకోవాలి

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు వార్డు కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు, సమన్వయంతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 21వ తేదీన జరుగుతున్నటువంటి బూత్ లెవెల్ ఆఫీసర్‌తో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని ఓట్లు లేనివో ఓటేలను చేర్పించుకొని అలాగే 18 సంవత్సరాలు దాటిన యువత యువకులు ఓట్లు నమోదు చూసుకోవాలని వార్డు నాయకులకు సూచించడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు పెద్ద వాల్తేర్ విశాఖ ఐ హాస్పిటల్ దగ్గర నుంచి శ్రీకాకుళం పోలమాంబ అమ్మవారి గుడి వరకు నాయకులు కార్యకర్తలు పాద యాత్రగా వెళ్లి అమ్మవారిని దర్శించుకొని అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమం విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భోడే వెంకట వల్లభరామ్ జోన్-1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతనరెడ్డి, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బొట్ట వెంకటరమణ, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుదుమూరి గోవింద్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు అన్ని వార్డుల అధ్యక్షులు క్లస్టర్ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సిఎం హైస్కూల్ 1978-79 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త



ఆర్‌సిఎం హైస్కూల్ పెద్దవాల్తేరులో చదువుకున్న 1978-79 బ్యాచ్ ఆత్మీయసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మిత్రులందరూ కలుసుకుని వారి వారిఅనుభవాలను ఆనందాన్ని పంచుకున్నారు. మిత్రుడు ఎం.సాయిబాబు రిటైర్‌మెంట్‌సందర్భంగా అనాటి ఉపాధ్యాయులు ఆనందరావు,అప్పారావు, శంకరరావు పాపారావు మాస్టారులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాస్టారు మాట్లాడుతూ మీరు పిల్లలకోసం వారి అభివృద్ధికోసం, వారితో ప్రేమను పంచుకోవడంతో పాటుపడాలని, క్రమశిక్షణలో పెంచాలని సూచించారు. ఇప్పుడు మొబైల్ వాట్సాప్ ప్రభావం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని, పిల్లలను దీని నుంచి కట్టడిచేయాలన్నారు. మన తల్లి తండ్రులను ఎలా గౌరవిస్తామో, అలాగే అత్త, మామలను కూడా అలాగే గౌరవించాలన్నారు. ఆర్‌సిఎం స్కూల్లో 34 సంవత్సరాలు, ప్రతిభా స్కూల్లో 19 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పాఠాలు భోధించానని చెప్పారు. శంకరరావు మాట్లాడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రిటైర్‌మెంట్ సామాన్యంగా వస్తుందని, క్రమశిక్షణతో మీరంతా పెరగడం వల్ల డాక్టర్లు, న్యాయవాదులు పెద్ద పెద్ద ఉద్యోగస్తులయ్యారిన ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాపారావు మాస్టారు మాట్లాడుతూ మిమ్మల్నందర్నీ చూడటం నాకు ఎంతోసంతోషంగా ఉందని, మీ పిల్లలతో ప్రేమాభిమానాలను పంచుకోవాలన్నారు. అప్పారావు మాష్టారు మాట్లాడుతూ మీ అందరిని చూస్తే పాత రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రుడు సాయిబాబు, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్,ముంబాయి రిటైర్‌మెంట్ సందర్భంగా జరిగింది. దీనిని వైవివి, ఫణి, ప్రసాద్, ఎవిఆర్‌కె, ప్రకాష్, సత్తిబాబు కార్యక్రమం జరగడానికి సహకరించారు.

# స్వచ్ఛ పక్వాడా ప్రచార రథాలను ప్రారంభించిన జివిఎంసి కమిషనర్

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు మహావిశాఖపట్నం నగరపాలక సంస్థతోపాటు హెచ్‌పిసిఎల్ ఎంతోకృషి చేస్తుందని జివిఎంసి కమిషనర్ సాయి కాంత్‌వర్మ అన్నారు. సోమవారం ఆయన మల్కాపురంలోని హెచ్‌పిసిఎల్ రిఫైనరీలో హెచ్‌పిసిఎల్ సంస్థ ఏర్పాటు చేసిన స్వచ్ఛత పక్వాడ ప్రచారరథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో హెచ్‌పిసిఎల్ సంస్థ 2014 నుండి సహకారం అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ కోసం హెచ్‌పిసిఎల్‌సంస్థ జివిఎంసి పరిధిలోని 8 జోన్లలో స్వచ్ఛ సర్వేక్షన్ ప్రసారంకోసం 8 ఆటోలను ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. ఈ ఆటోలతో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై జూలై 15వ తేదీ వరకు ప్రచారం చేయడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇవే కాకుండా రేడియో ఎఫ్‌ఎంల ద్వారా ప్రసారం చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాలుపంచుకొని జివిఎంసికి సహకరిస్తున్న హెచ్‌పిసిఎల్ రిఫైనరీ సంస్థ జనరల్ మేనేజరును వారి యాజమాన్యాన్ని కమిషనర్ అభినందించారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఐటిడిఏ ముందు అంగన్‌వాడిల నిరాహారదీక్ష

చింతూరు జూలై 10 ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చింతూరు ఐటిడిఎ ముందు 36 గంటల నిరాహార దీక్షలకు పిలుపునిచ్చింది. దాంట్లో భాగంగా నాలుగు మండలాల నుంచి అంగన్‌వాడి కార్యకర్తలు ,వర్కర్లు భారి ఎత్తున సోమవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయం వద్దకు చేరుకొని నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. నిరాహారదీక్షా శిభిరాన్ని వి.ఆర్.పురం యంపిపి కారం లక్ష్మి,సిఐటియు నాయకులు పూనెం సత్యనారాయణ,కొమరం పెంటయ్యలు ప్రారంభించారు. కార్యక్రమములో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడిలను చిన్నచూపు చూస్తున్నారని, కార్మికులకు ఉన్న హక్కులను ఎత్తివేస్తున్నారని, ఐసిడిస్‌కు నిధులు పెంచకుండా ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా చేయటంతో పాటు కనీస ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతం అమలుకావటం లేదని, సుప్రిం కోర్టు తీర్పును అమలుచేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరాహారదీక్షకు మద్దతు:తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సోమవారం చింతూరులో చేట్టిన నిరాహారదీక్షలకు గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, ఐద్వా నాయకులు ముర్ర ం రంగమ్మ, యుటియపన నాయకులు పండా క్రిష్ణయ్య, కుర్స ం బ్రహ్మయ్య తదితరులు మద్దతు తెలిపారు. ఈ నిరాహాదీక్ష కార్యక్రమములో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మన్, సిఐటిడియు నాయకులు దిలీప్, అంగన్‌వాడి ప్రాజెక్టు నాయకులు వెంకటరమణ, కనకదుర్గ, రాజేశ్వరి, సూర్యకుమారి, ముత్తమ్మ, అన్నపూర్ణ, వీరమ్మ, అర్జమ్మ, పార్వతి, జయ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కార వేదిక గడపగడపకు మన ప్రభుత్వం : డిప్యూటీ సీఎం బూడీ

మాడుగుల, జూలై 10, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలు నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగుల మండలం కింతలి కే.వల్లాపురం సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కింతలి, శరబన్నపాలెం, పనుకు గదభవీధి, వేలంపాడు, కేవల్లాపురం గ్రామంలో గడపగడపకు వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో కూడా జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా శివారు గ్రామాల్లో రహదారులు కాలువలు నిర్మించాలని కోరారు. శరబన్నపాలెంలో సామాజిక భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. పి.గదభవీధికి రూ.59లక్షలతో నిర్మించిన రోడ్డును ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. కింతలీలో రూ.10లక్షలతో నాడు నేడు కింద పాఠశాలకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అలాగే ఈ గ్రామ త్రాగునీటి అవసరాలు దృష్టిలో పెట్టుకొని రూ.80 లక్షలతో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు మంత్రి ముత్యాల నాయుడు తెలిపారు. ఆయా గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను సందర్శించి చిన్నారులతో ముచ్చటించి అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. పంచాయితీలలో పారిశుధ్యం మెరుగుపరచడంలో మరింత శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఎంపీపీవీ రామధర్మజ, జడ్పిటిసి కే.రమణమ్మ, మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారామ్, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు స్పష్టత ఇవ్వని బహిరంగ సభ : సిపిఎం నాయకులు విమర్శ

కూనవరం, జూలై 10, ప్రభాతవార్త



విలీన మండలాల్లోని పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మిలు ఏ స్పష్టమైన హామీని ఇవ్వలేదని సిపిఎం మండల కార్యదర్శి సాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావులు విమర్శించారు. కూనవరంలో ఆదివారం జరిగిన బహిరంగ సభ కేవలం వారి రాజకీయ మనుగడ కోసం ఏర్పాటు చేసినట్లు ఉందని కూడా విమర్శించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బల ప్రదర్శన ద్వారా అధిష్టానం మెప్పు పొందేందుకు ఏర్పాటుచేసిన సభ వలె ఉందని అన్నారు. గత ఏడాది వరదల్లో మొఖం చూపని వారు ముంపు ప్రాంతాల ప్రజలకు ఏం న్యాయం చేస్తారని విమర్శించారు. 40సం.ల అభివృద్ధిని విమర్శించిన ఎమ్మెల్యే ఈ ఐదు సంవత్సరాలలో ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని సిపిఎం పార్టీగా తాము చాలెంజ్ చేస్తున్నట్లు అన్నారు. సిపిఎం పార్టీపై నిందలు వేయటం మానుకోవాలని హితవు పలికారు. ఆవుల మురళి, శ్రీనివాసరావు, నాగరాజు, షణ్ముఖరావు, బొర్రయ్య పాల్గొన్నారు.

# ధృవపత్రం లేక పథకం అందలేదు అనే మాట వినకూడదు....

## ఇది నా ధ్యేయం... చిన్నతీనార్ల సభలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త



మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతలు ఉండి ప్రభుత్వం ఇచ్చే ధృవపత్రం లేక ప్రభుత్వ పథకం పొందలేకపోయామనే మాట వినకూడదని, అందరికీ న్యాయం జరిగింది అనే మాట వినాలని పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబురావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్న తీనార్ల సచివాలయానికి వచ్చిన ఎమ్మెల్యే బాబురావు తహశీల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణల ఆధ్వర్యంలో సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ ఎరుపల్లి శీనులతోపాటు పలువురు మండల సాయి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పలు ధృవపత్రాలకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆయనకు సచివాలయ కార్యదర్శి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇంటి వద్దకే పాలన అనే మాట ప్రకారం ఇంటి వద్దకే కుటుంబానికి అవసరమైన ధృవపత్రాలు అంటూ ఉచితంగా అందజేస్తున్నారని, దేశంలో ఎక్కడ కూడా ఈ విధంగా జరగలేదని అన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని ప్రభుత్వం ఇచ్చే ధృవపత్రం లేక నష్టపోయాను అనే మాట రాకూడదని అన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో మంజూరైన ధృవపత్రాలను గ్రామస్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, జిల్లా విద్యార్థి విభాగపు కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, సీనియర్ పార్టీ నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, మనబాల తాతారావులు ఉన్నారు.

# నకిలీ నోట్లపై అధికారుల ఆరా...!

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా వున్న పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులో దొంగనోట్లు బయటపడిన విషయమై పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు సోమవారం అధికారులు ఆరా తీశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నక్కపల్లి సీఐ వి.నారాయణరావు పర్యవేక్షణలో ఎస్ఐ శిరీష పోలీస్ వెల్ఫేర్పెట్రోల్ బంకు సిబ్బంది, నిర్వాహకులతో మాట్లాడారు. ఆదివారం నగదు లెక్కించే సమయంలో కొన్ని రూ.500 నోట్లు నకిలీ నోట్లుగా బయటకు వచ్చాయని చెప్పారు. దీంతో బ్యాంకు సిబ్బంది సమక్షంలో బయటపడిన నోట్లను పరిశీలించారు. బంకులో వున్న నగదు లెక్కించే యంత్రాన్ని పరిశీలించారు. అందులో సాంకేతిక లోపం వున్నందునే కొన్ని నకిలీ నోట్లుగా బయటపడంతో సిబ్బంది అవి నకిలీ నోట్లుగా భావించారని, కానీ వాస్తవానికి నకిలీనోట్లు కావని ఎస్ఐ శిరీష స్థానిక విలేఖర్లకు చెప్పారు. బ్యాంకు అధికారులు ఈ నోట్లను తనిఖీ చేసి మంచినోట్లేనని నిర్ధారించారని, కేవలం యంత్రంలో వున్న లోపం కారణంగా సిబ్బంది దొంగనోట్లుగా అపోహపడ్డారని ఆమె చెప్పారు. బంకులో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై శిరీష సూచించారు.

# వాలంటీర్లకు శిక్షణ

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి సచివాలయంలో జగన్ అన్న సురక్షలో భాగంగా శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మండల జెసిఎస్ ఇన్‌చార్జి వియ్యపు శ్రీనివాసరావు, ఎంఎల్‌ఓ సురేష్, కన్వీనర్లు, వాలంటీర్ల గృహ సారథులు పాల్గొన్నారు.

# జెట్టి నిర్మాణం నిర్దేశించిన స్థలంలోనే నిర్మించాలి

## జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి...

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త



మత్స్యకారులు ఎంతో సంతోషంగా జట్టి నిర్మాణం జరుగుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారని, ఆ ఎదురుచూపులకు అనుగుణంగా మండలంలోని రాజయ్యపేట-బోయపాడు మధ్య మార్గంలో నిర్మించాలని అందులో ఎటువంటి సందేహ పడవద్దు అని ఆ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు సోమవారం జిల్లా కలెక్టర్, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావులను కలసి వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ జెట్టి నిర్మాణం మా ప్రాంతంలో వస్తుందని ఆశతో వేటలేక ఇబ్బందులు పడుతున్న మాకు కొంత ధైర్యం కలిగిందని ఆ మేరకు నిర్మాణం జరిగితే మా జీవితాల్లో వెలుగులు నింపుతారని వారికిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమతి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ జెట్టి నిర్మాణం జరుగుతుందని, ఆశ్రమ ప్రాంత ప్రజల్లో చోటుచేసుకుందని ఎట్టి పరిస్థితిలో ఈ జెట్టి నిర్మాణ విషయంలో ఎటువంటి సందేహాలకు తావు లేకుండా నిర్మాణం చేపట్టాలని అందుకు సహకరించాలని కోరారు. మత్స్యకార నాయకులు ఎరుపల్లి నగేష్‌తో పాటు రాజయ్యపేట బోయపాడు ప్రాంతాలకు చెందిన పలువురు ఉన్నారు.

# ప్రజాసేవకులకు సన్మానాలు

పాయకరావుపేట, జూలై 10 ప్రభాతవార్త



పాయకరావుపేట హైమానేత్రాలయంనందు కంట శివైద్యాదికారి పసగడుగుల శివ రాజప్రసాద్ ఆధ్వర్యంలో పాయక రావుపేట, తుని జంట నగరాలలో రోటరీక్లబ్ వంటి సంస్థనందు ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి రోటరీక్లబ్ కమిటీ సభ్యులనుండి అలాగే ప్రజలనుండి ఆదరాభిమానాలు పొందిన వారి సేవలను గుర్తించి వారికి ఆయారంగాలలో రోటరీక్లబ్ నుండి కొత్తగా పదవులు కేటాయించారు. పేటటిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, తుని వైఎస్సార్ పార్టీ చైర్మన్ ఏలూరిబాలు ముఖ్యఅతిదులుగా విచ్చేసిన ఈకార్యక్రమంలో రోటరీక్లబ్‌నందు పదవులకు ఎన్నికైన వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో భాగంగా కాకినాడ రోటరీక్లబ్ గోల్డెన్‌జూబ్లీ బెస్టుసెక్రటరీగా అవార్డుగ్రహీత వడ్డాదిఆదిత్య, తుని రోటరీక్లబ్ ప్రెసిడెంటు పదవీస్వీకారం చేసిన వర్మ, తునిరోటరీక్లబ్ సెక్రటరీగా కిశోర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్‌గా జిబుచ్చిరాజు, జిల్లాసెక్రటరీగా నాగభూషణం, గవర్నమెంట్ డాక్టర్‌గానేకాకుండా వైద్యరంగంలో ప్రజలకు అనేకసేవాకార్యక్రమాలను చేసిన మురళీకృష్ణారెడ్డి వీరందరినీ అభినందించారు. ఈకార్యక్రమంలో ధన్యంసాయి, అడపాప్రకాష్, వంకాశ్రీను, జాన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లుగా త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్న నర్సిపుట్టు గ్రామస్తులు

## నర్సిపుట్టు గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్ రమేష్... శభాష్ సర్పంచ్ రమేష్ అంటున్న గ్రామస్తులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ముంచంగిపుట్టు, జూలై 10, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయితీ నర్సిపుట్టు గ్రామంలో సుమారు 40 కుటుంబాలు 200 మంది జనాభా ఉన్న ఆ గ్రామంలో గత నాలు గేళ్లుగా గ్రామ ప్రజలు తీవ్ర మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారు. అయితే ఆ గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ మోటారు మరమ్మతులకు గురికావడంతో వారు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. అయితే తమ గ్రామంలో ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యపై సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన సుజనకోట పంచాయతీ సర్పంచ్ వెంగడ. రమేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లడం తో స్పందించిన సర్పంచ్ రమేష్ మరమ్మతులకు గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ మోటార్‌ను మరమ్మతు చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి జేజేఎం నిధులతో సోమవారం వాటిని మరమ్మత్తులు చేయించి నర్సిపుట్టు గ్రామస్తులకు త్రాగునీటి సమస్య తీర్చారు. తాము చెప్పిన వెంటనే స్పందించి తమ గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చినందుకు ఆ గ్రామ ప్రజలు సర్పంచ్ రమేష్‌కు కృతజ్ఞతలు తెలపడమే కాకుండా శభాష్ సర్పంచి రమేష్ అని ఆయన సేవలను కొనియాడుతున్నారు.

# అర్జీ చేసుకున్నవారికి ఉచితసేవలతో వారి వద్దకే వెళ్ళి అందించడమే జగన్నన సురక్ష : యంపిటిసి కనిగిరి గంగదుర్గ

రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి, లోదొడ్డి సచివాలయాల వద్ద సోమవారం జగన్నన సురక్ష కార్యక్రమాలు జరిగాయి. రాజవొమ్మంగి..1 సచివాలయం వద్ద యంపిడిఓ యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యంపిటిసి కనిగిరి గంగదుర్గ మాట్లాడుతూ జగన్నన సురక్ష కార్యక్రమంలో 11 రకాలు సేవలల్లో అర్జీ చేసుకున్న వారికి ఉచితంగా ధ్రువపత్రాలు వారి వద్దకే వెళ్ళి ఇవ్వడం ఒక బృహత్తర కార్యక్రమమని అన్నారు. 926 అర్జీలు రాగా, వాటిలో 419 ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ప్రత్యేకాధికారి యల్. దేవమణి, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వో గొర్లె సూర్యాకాంతం, వైసిపి నాయకులు చీడిపల్లి అప్పారావు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి వీరబాబు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. లోదొడ్డిలో తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. 510 అర్జీలు రాగా వాటిలో 205 అర్జీలను సర్పంచ్, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, యంపిటిసి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, తహాశీల్ధారు వైవి.సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, విఆర్వో విశ్వయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైసిపి నాయకులు జుర్రా జాన్‌బాబు, రుంజా మరియ్యమ్మ, బూసరి దేవుడు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో అభ్యంతరాలు ఉంటే గ్రామసభల్లో తెలుపండి : ఎస్సార్పీ సూర్య

రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త



గత ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఈఏడాది మార్చి నెలాఖరు వరకూ జరిగిన ఉపాధిహామీ పనుల్లో అభ్యంతరాలు ఉంటే గ్రామసభల్లో నేరుగా అర్జీలు ద్వారా తెలుపాలని సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ సూర్య అన్నారు. సోమవారం దూసరపాము సచివాలయం వద్ధ సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. 2022సం. ఏప్రిల్ నెల నుండి 2023సం. మార్చి నెలాఖరు వరకూ దూసరపాము పంచాయితీలో రూ.1కోటి 2 లక్షలు విలువైన 30 పనులు జరిగాయని, వాటిలో భూమి అభివృద్ధి పనులు, చెరువుల పనులు కలిపి 28 ఉన్నాయని డిఆర్పీ అరుణ్‌వర్మ అన్నారు. ఒక సచివాలయ నిర్మాణానికి రూ.19 లక్షలు నిధులు పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో పనులు జరిగాయన్నారు. దూసరపాము నుండి మొల్లిమెట్ల వరకూ గతంలో జరిగిన పనికి రూ.1.74 లక్షలు ఫైనల్ బిల్లు ఇచ్చారని డిఆర్పీ వివరించారు. మార్చి నెలాఖరుకి దూసరపాము పంచాయతీ పరిధిలో 509 జాబ్‌కార్డుల ద్వారా 946 మంది వేతనదారులు పనిచేసారని, 129 మంది 100 రోజులు పూర్తి చేసుకున్నారని వివరించారు. మస్తర్లు, కొలతలుల్లో స్వల్ప తేడాలను ఆడిట్ వారు గుర్తించారని ఎస్సార్పీ సూర్య ప్రభాతవార్తకు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఏపిఓ సురేష్‌కుమార్, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, టిఏ సుబ్బారెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ కె.వీరబాబు, వేతనదారులు పాల్గొన్నారు. లబ్బర్తిలో సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈపంచాయతీలో రూ.1కోటి 60 లక్షలు విలువైన ఉపాధిహామీ పనులు జరుగగా వాటిలో సచివాలయ నిర్మాణానికి రూ.6లక్షలు వెచ్చించారని, 867 జాబ్‌కార్డులు ద్వారా 1,346 మంది వేతనదారులు పనిచేసారని డిఆర్పీ డి.గోవింద్ తెలిపారు. కొలతలు, మస్తర్లులో చిన్న చిన్న వ్యత్యాసాలు ఉన్నట్లు ఆడిట్ బృందం గుర్తించినట్లు ఎస్సార్పీ సూర్య అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సత్యవతి, ప్రజాప్రతినిధులు, టిఏ రాజబాబు, ఫీల్డ్‌అసిస్టెంట్ ఈకా సత్యనారాయణ, వేతనదారులు పాల్గొన్నారు.

# గడప గడపకూ మనప్రభుత్వం..గిరిజన సంక్షేమమే లక్ష్యం

## బూదరాళ్లలో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,నేతలు

కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త



గడపగడపకూ వెళ్లి, సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ప్రభుత్వఉద్దేశ్యమని, గిరిజనసంక్షేమమే ప్రభుత్వ ప్రధానలక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని బూదరాళ్లసచివాలయం పరిధిలోని బూదరాళ్ల, బి.కొత్తూరు గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 135గడపలను భాగ్యలక్ష్మి సందర్శించి ప్రజాసమస్యలను నేరుగా అడిగితెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి సాదరస్వాగతం లభించింది. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం సంక్షేమపథకాల రూపంలో అందించిన సాయాన్ని ఎమ్మెల్యే గణాంకాలవారీగా వివరించారు. అర్హత ఉండికూడా ఇప్పటికీ సంక్షేమపథకాలు పొందనివారు ఉంటే ఎలా పొందాలో? భాగ్యలక్ష్మి వివరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం రూపొందించడమే ఓ చారిత్రాత్మకమన్నారు. భారతదేశచరిత్రలో ప్రజాసమస్యలను ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం ఇదే ప్రథమమన్నారు. అందుకే ప్రతీగడపగడపలో తమకు సాదరస్వాగతం లభిస్తుందన్నారు. ఎప్పుడు తాము ఎమ్మెల్యేలను చూడలేదని, ఈ కార్యక్రమం పుణ్యమాని చూస్తున్నామని ప్రజలు అంటుంటే ఆనందంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో పనిచేస్తున్నందుకు తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బూదరాళ్ల సర్పంచ్ సాగినముత్యాలమ్మ, ఎంపిటిసి వంతలకుమారి, మాజీసర్పంచ్ సుమర్లసూరిబాబు, సచివాలయ కన్వీనర్ తిరుపతి, ఎంపిపి బడుగురమేష్ , వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలకన్వీనర్ బండిసుధాకర్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఏఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్‌లు నత్తూరుసోమన్నదొర, నేతలు గాడిసత్యనారాయణ, పాటిచంద్రశేఖర్, పొట్టికపోతురాజు, పెద్దబ్బాయి, రమణబాబు, గాడిఅచ్చిరాజు, లాలంశేఖర్, సూరెడ్డి నర్సింహమూర్తి, ధోనిబాబ్జీ. నర్సిక్రిష్ణ, మంపవాసు, కొండబాబు, తహశీల్దార్ తిరుమలరావు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, ఎస్‌ఎంఐ జెఇ రామకృష్ణ, ఎఓ ఉమాదేవి, ఎపిఓరాజు , సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు ఇస్తున్నదెవరంటే.. 'వెంకటరమణ తమ్ముడు'

## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రశ్నకు ఓ మహిళ ఆసక్తికర'బదులు'

కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త

పెన్షన్లు ఎవరిస్తున్నారంటూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అడిగిన ప్రశ్నకు 'వెంకటరమణబాబు' అంటూ పింఛన్‌లబ్ధిదారురాలైన ఓ మహిళ టక్కున చెప్పిన సమాధానం చెప్పడంతో అక్కడ అంతా నవ్వులుపువ్వులు పూసాయి. ఆసక్తికరంగా, ఆశ్చర్యకరంగా, హాస్యాస్పదంగా ఉన్న ఈ సంఘటన సోమవారం మండలంలోని బూదరాళ్ల గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో చోటుచేసుకుంది. యధాప్రకారం కార్యక్రమంలోభాగంగా గ్రామంలో ఇంటింటికివెళ్లిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఓ ఇంటివద్దనున్న పెన్షన్‌లబ్ధిదారురాలైన ఓ మహిళకు ప్రభుత్వంద్వారా అందిన సంక్షేమపథకాలను వివరిస్తూ, వాటివల్ల వచ్చిన ఆర్థికలబ్ధిని గణాంకాలతో సహావివరించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, పనిలోపనిగా పెన్షన్లు ఎవరిస్తున్నారంటూ ఆ మహిళను అడగ్గా, ఆ మహిళ తడుముకోకుండా ఠక్కున 'వెంకటరమణతమ్ముడు' అంటూ బదులివ్వడంతో ఎమ్మెల్యేతోపాటు అక్కడున్నవారంతా ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. ఎవరీ వెంకటరమణబాబు అనిఆరాతీస్తే గ్రామవాలంటీర్ జుర్రా వెంకటరమణబాబు అని తెలిసింది. దీనితో ఒక్కసారిగా నవ్వుకుని వాలంటీర్లు పెన్షన్లు దగ్గరకు తెచ్చిఇస్తారు, కాని వాటిని మంజూరుచేసింది మాత్రం ముఖ్యమంత్రి జగన్ అంటూ ఎమ్మెల్యేతోపాటు అక్కడున్న నేతలు వివరించకతప్పలేదు. ఈ హాస్యాస్పదసంఘటనతో అక్కడున్న అధికారులు,నేతలు విరగబడినవ్వుకోవడం కనిపించింది. ఇదిలాఉండగా వాలంటీర్ల ప్రభావం ప్రజలపై ఏస్థాయిలో ఉందోనంటూ మరికొంతమంది చర్చించుకోవడం వినిపించింది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త

# ఇలా అయితే ప్రమాదాలు జరగవా

## చేయిజారితే అనంత లోకాలకే



**శృంగవరపుకోట, జూలై 10 ప్రభాతవార్త**

ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం సురక్షితం కాదు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అంటారు. అయితే ఇలా చూడండి మరి. బొడ్డవర నుంచి ఎస్.కోట వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సులో డోర్ వద్ద వేలాడుతూ విద్యార్థులు ప్రయాణిస్తున్న దృశ్యం. మరి బస్సు కండక్టర్ డోర్ వద్దే తన సీటులో కూర్చునే ఉన్నాడు. విద్యార్థులు వేలాడుతున్న దృశ్యాన్ని చూస్తూనే ఉన్నాడు కాని పట్టించుకోలేదు. ఒకవేళ జేయిజారి ప్రమాదం జరిగితే విద్యార్థులకు మృత్యువు తప్పదు. అయితే ఇంతకి ఎవరిది తప్పు వేలాడుతూ ప్రయాణీస్తున్న విద్యార్థులుదా! ఆర్టీసీ సిబ్బందిదా మీరే చెప్పండి.

# మోదవలస పంచాయతీలో ఇంటింటికి జనసేన కార్యక్రమం



**భోగాపురం, జూలై 10 ప్రభాతవార్త**

నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలంలోని మోదవలస పంచాయతీలో లోకం మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం చపట్టడం జరిగింది. మోదవలసలోని ప్రతి గడపగడప కి తిరిగిన మాధవి వైసీపీకి బైబై చెప్పి జనసేన ప్రభుత్వాన్ని స్వాగతించాని ప్రజలనుకోరారు. ప్రజలు మాట్లాడుతూ మోదవలస పంచాయతీ నాయకులకు ఎన్నికల సమయంలో గుర్తుకొస్తుందని, ఈనాటికి పంచాయతీలోని అభివృద్ధి శూన్యమని, ఇప్పటివరకు కాలువలు కట్టించలేదని వర్షాలు వస్తే తాము ఎంతో ఇబ్బందులకు గురవుతన్నామని తెలిపారు. అలాగే ఎంతో మంది అర్హులైన పెన్షన్లు రావట్లేదని వాపోయారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేలా తాను సంబంధిత అధికారులకి సంప్రదించి పోరాడుతామని లోకం తెలియజేశారు. తుమ్మిలక్ష్మిరాణి మాట్లాడుతూ జనసేన ప్రభుత్వం వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మిరాజ్, సీనియర్ నాయకులు దిండి రామారావు, తొత్తడి ప్రకాష్, పిన్నింటి రాజారావు, తుమ్మి అప్పలరాజు, రమేష్, సురేష్, పి.శ్రీను, బంగార్రాజు, సూరిబాబు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో ఫిజియోథెరిఫీ కార్యక్రమం



**రామభద్రపురం, జూలై 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల భవిత కేంద్రంలో ఫిజియోథెరిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎ.తిరుమల ప్రసాద్ పాల్గొని ఫిజియోథెరిఫీ కార్యక్రమాన్ని పరిశీలించి ఫిజియోథెరిపిస్టు బి.యామని అడిగి ఫిజియోథెరిపి ఏఏ వైకల్యాలకు అందిస్తున్నారు. ఎంత మంది పిల్లలు హాజరయ్యారు అని అడిగితెలుసుకున్నారు. తరువాత ఫిజియోథెరిపి రెగ్యులర్‌గా చేయడం వల్ల పిల్లల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని, ఇంటివద్ద కూడా ప్రతీ రోజు ఫిజియో థెరిపిస్టు చెప్పిన వ్యాయామాలను తల్లిదండ్రులు చేయించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనభరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరిఫిస్ట్ బి.యామిని, ఐఇఆర్‌పి బి.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి

**తెర్లాం, జూలై 10 ప్రభాతవార్త**



జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా నిర్వహించి, అవసరమైన ధృవపత్రాలను లబ్దిదారులకు అందజేయాలని ఎంపిడిఒ శంబంగి రామకృష్ణ ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు, జగనన్న సురక్ష, కేంద్ర బృందాలు, సామాజిక తనిఖీలు, చెత్త నుంచి సంపద కేంద్రం నిర్వహణ పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమీక్షను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చాలా గ్రామ పంచాయతీలలో పెండింగ్ అని వినతులు వస్తున్నాయని త్వరగా గౌరవ సర్పంచ్‌ను సమన్వయం చేసుకుని వేతనాలను పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని, జగనన్న సురక్ష కార్యక్రమంను పక్కాగా నిర్వహించాలని ఇక మీదట మనం అందించే సేవల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు మళ్ళీ మళ్లీ తిరగకుండా సర్వే నిర్వహించి వారికి కావాల్సిన వాటికి వినతులను సేకరించి సచివాలయ షెడ్యూల్లో సంబంధిత సమయంలో లబ్దిదారునికి సేవను అందజేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పేరకుపోయిన చెత్త, వ్యర్థాలు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, తాగునీటి ట్యాంకులు, బ్లీచింగ్‌తో శుభ్రం చేయాలని, త్వరలో కేంద్ర బృందం సామాజిక తనిఖీలు ఉన్నందున తగు సమాచారంను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

# ఘనంగా బొత్స జన్మదిన వేడుకలు



**గుర్ల, జూలై 10 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోగల వైఎస్సార్‌సిపి కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. వైసీపి జిల్లా ప్రదాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ పరిశీకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, డిఎల్‌డిఎ ఛైర్మన్ బంగారునాయుడులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకుని ప్రజలు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అట్టాడ రామకృష్ణ, సర్పంచ్‌లు బడిగంటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# జలాసన ప్రక్రియను తిలకించాలి

**విజయనగరం టౌన్, జూలై 10 ప్రభాతవార్త**



డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం ఉదయం స్థానిక కంటోన్మెంట్ ఆక్వాస్విమ్మింగ్‌ఫూల్‌లో ప్రదర్శించనున్న జలాసన ప్రక్రియను తిలకించేందుకు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని వైసిపి నగర్ అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ాట్లాడారు. అంతర్జాతీయ స్మిమ్మింగ్‌డే సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జలాసనం వేసి స్విమ్మింగ్‌పై విస్తృత చైతన్యం తీసుకురానున్నారన్నారు. మూడు సంవత్సరాల క్రితం విజినిగిరి యోగానంద స్వామి వేసిన జలాసనానికి ఆకర్షితులైన అకుంఠిత దీక్షతో అలాంటి అసనాన్ని తాను వేయాలని ఎంతగానో కృషి చేశారన్నారు. దాని ఫలితంగా తర్ఫీదు పొందిన అనంతరం వీరభద్రస్వామి జలాసనం చేయనున్నారన్నారు. ఈత పట్ల ప్రతీ ఒక్కరూ చైతన్యవంతులై స్విమ్మింగ్ నేర్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీక్ష పట్టుదల ఉంటే ఎంతటి పనినైనా సాధించవచ్చని వీరభద్రస్వామి నిరూపిస్తున్నారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ జలాసన ప్రక్రియను తిలకించేందుకు మంగళవారం ఉదయం 8 గంటలకు కంటోన్మెంట్లోని ఆక్వా స్విమ్మింగ్ పూల్‌కి తరలిరావాలని కోరారు. ఈ జలాసన ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్రఉపముఖ్యమంత్రి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్రవిద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, స్పీకర్ తమ్మినేని సీతారాంలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో కోలగట్ల కృష్ణారావు, తమ్మన్నశెట్టి, వివిద డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణులకు రక్తపరీక్షలు

**దత్తిరాజేరు, జూలై 10 ప్రభాతవార్త**



మండలంలోని కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోవైద్యాధికారి డాక్టర్ స్రవంతి గర్భిణీ స్త్రీలకు రక్తపరీక్షలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. స్త్రీలకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు. రక్తహీనతపై ఐరన్, పోలిక్‌మాత్రలు వాడటం ఐరన్ కలిగి ఉండే ఆమార పదార్థాలైన ఆకుపచ్చ కూరగాయలు పండ్లు డ్రైప్రూట్స్, బీట్రూట్ జ్యూస్ వంటి పదార్థాలు తీసుకోవడం ద్వారా రక్తంలో ఐరన్ శాతం పెంచుకోవచ్చు. కాబట్టి వాళ్ళు తీసుకున్న ఆహార పదార్థాలు ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. అప్పుడే పుట్టబోయే బిడ్డతల్లి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అత్యవసరం పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు, ఆరోగ్య పర్యవేక్షకురాలు కె,రత్నమ్మ, ఎ.ఎన్.ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాతో నిరుద్యోగులకు చక్కటి అవకాశం

**గజపతినగరం, జూలై 10 ప్రభాతవార్త**

ఈ నెల 14న మెంటాడ రోడ్డులో ఉన్న గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జెసి మయూర్ అశోక్ తెలిపారు. 16 ప్రముఖ కంపెనీలలో సుమారు వెయ్యి పోస్టులను టెన్త్ నుంచి పిజి వరకు క్వాలిఫికేషన్‌తో నెలకు 50 వేల వరకు వేతనాన్ని అందించే ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9000102013 నెంబర్‌కి సంప్రదించాలన్నారు.

# గ్రామాల్లో భవన నిర్మాణాల్లో జాప్యానికి వీల్లేదు

## మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలు



**వేపాడ, జూలై 10 ప్రభాతవార్త**

గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు హెల్త్‌క్లినిక భవనాల నిర్మాణాలను వచ్చే రెండు నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ భవనాల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల అంశంగా భావిస్తోందని, దీనిని గుర్తించి తుది దశల్లో నిర్మాణంలో ఉన్న భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. భవన నిర్మాణంలో సమస్యలేమైనా ఎదురైతే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలించే ప్రయత్నం చేస్తామన్నారు. పనులకు బిల్లుల చెల్లింపు బాధ్యత తమదని చెప్పారు. భవనాలకు అవసరమైన సిమెంటు సరఫరా కోసం రాష్ట్రస్థాయి అదికారులతో మాట్లాడి సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. నిర్మాణం పూర్తయితే భవనాలను తగిన సమయం కేటాయించి ప్రారంభించడం ద్వారా వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును కోరారు. మండలంలోని వల్లంపూడిలో గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో నిర్మాణం జరుగుతున్న భవనాల పనులపై గ్రామాల వారీగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కా ంట్రాక్టర్లతో సమీక్షించారు. శ్లాబ్ స్థాయిలో ఉన్న భవనాలను నెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మండలంలో ఎంపిపిలు, జడ్పీటీసీలు తదితర ప్రజాప్రతినిధులు కూడా ఈ భవనాల నిర్మాణంపై నిరతరం పర్యవేక్షణ చేస్తూ త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. జామి మండలంలో నిర్మాణం పూర్తయితే 22 గ్రామ సచివాలయం భవనాలను నెలరోజుల్లో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇ రమేష్ గుప్తా నియోజకవర్గంలో భవన నిర్మాణాల పరిస్థితిపై మంత్రికి వివరించారు. 104 గ్రామ సచివాలయ భవనాలను గాను 67 పూర్తయినట్లు తెలిపారు. 97 రైతుభరోసా కేంద్రాలను గాను 45 పూర్తయ్యాయని మరో 20 వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. 85 హెల్త్ క్లినిక్ భవనాలు మంజూరు కాగా 30 పూర్తయ్యాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎం.పి ఎం.వి.వి సత్యనారాయణ, జిల్లాపరిసత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్. డుమా పి.డి ఉమాపరమేశ్వరి, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి నిర్మలాదేవి, ఎంపిడిఒ బి.ఎస్.ఎస్ పట్నాయక్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీరు, కరెంటు సౌకర్యం కల్పించాలని గిరిజనుల డిమాండ్

**మక్కువ, జూలై 10 ప్రభాతవాం**



సీబిల్లి పెద్దవలస పంచాయతీ కాముడువలస గిరిజన గ్రామానికి మంచినీరు,కరెంటు సౌకర్యం కల్పించాలని సోమవారం ఉదయం 11 గంటలకు సీబిల్లి పెద్దవలస సచివాలయం వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో దర్నా జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకులు తాడంగి ప్రభాకర్ మాట్లాడుతూ సీబిల్లి పెద్దవలస పంచాయతీలో గిరిజనులు కొత్తగా కాముడువలస దగ్గరలో గ్రామాన్ని నిర్మించుకుని గత 15 సంవత్సరాలుగా కొండపోడు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. సాలూరు మండలం కొడమ పంచాయతీలో ఉన్న వీరు కొండపై సరైన జీవనాధారం లేక వైద్య సౌకర్యాలు లేక ఆకలితో, జబ్బులతో చనిపోయే పరిస్థితులు ఏర్పడుతున్న కారణంగా కొండపై జీవించలేక కిందన గ్రామం ఏర్పాటు చేసుకున్నారన్నారు. కిందకు వచ్చిన తరువాత పోడు వ్యవసాయం చేసుకుని, కూలి పనులు చేసుకుని జీవం సాగిస్తున్నారన్నారు. వీరికి తాగడానికి మంచినీరు సౌకర్యం లేక గెడ్డనీరు తాగి జ్వరాలు, జబ్బులు బారిన పడుతున్నారని, కరెంటు సౌకర్యం లేక రాత్రిపూట పాములు ఇతర విష పురుగులు కరిచే ప్రమాదం ఉందని కాముడువలస గ్రామానికి మంచినీరు, కరెంటు సౌకర్యం కల్పించాలని రెండు పర్యాయాలు కలెక్టర్ స్పందన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు మంచినీటి బోరు వేయలేదని, విద్యుత్ సౌకర్యం కల్పించలేదన్నారు. పంచాయతీ సర్పంచ్, గ్రామ సచివాలయ కార్యదర్శిని కలిస్తే గిరిజనులకు ఓట్లు లేవని చెబుతున్నారని, ఓట్లు లేకపోతే మంచినీరు ఇవ్వరా అని ప్రభాకర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాముడువలస గిరిజనులకు మంచినీరు బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని లేకపోతే భవిష్యత్‌లో ఎంపిడిఒ కార్యాలయం వద్ద గిరిజనులు దీక్షలు చేపట్టాల్సి వస్తుందన్నారు. దర్నా అనంతరం ఎస్ పెద్దవలస గ్రామ సచివాలయం కార్యదర్శి కొండ గొర్రె రామస్వామికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దాడి చిన్నయ్య, గిరిజన సంఘం నాయకులు బిరుసు, ఇతర గిరిజనులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు రైన్ కోట్లు వితరణ



**బాడంగి, జూలై 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో పట్టణానికి చెందిన చెందన్‌సింగ్ మెహెరా జ్ఞాపకార్థం వారి కుమారుడు సందీప్, కోడలు శాంతిశ్రీలు వారి బంధువు బేతనాపల్లి పార్వతి చేతుల మీదుగా ఐదు వేల విడువగల 15 రైన్‌కోట్లు దివ్యాంగులకు వితరణ చేశారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే దివ్యాంగులు వర్షానికి తడిచిపోకుండా రైన్ కోట్లు వితరణ చేయడం ఆనందంగా ఉందని మా పాఠశాలలో వసతుల కోసం ప్రభుత్వంతో పాటు చాలా మంది దాతలు ముందుకు రావటం వల్ల దివ్యాంగులకు సాధారణ విద్యార్థులకు మంచి సౌకర్యాలు లభిస్తున్నాయని పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సేవలను ఇతర రాష్ట్రానికి చెందిన వారు సామాజిక మాధ్యమాలు ఆయన ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌లో చూసి సాయపడటం గొప్ప విషయమని వీరి లాగే దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులకు సాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్.ఎం త్రినాధరావు, ఉపాధ్యాయులు, ఉత్తరాపల్లి రామారావు, రమేష్, సత్యనారాయణ, ఈశ్వరరావు, తిరుపతి, పి.డి బంగారునాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.


# గిరిజన సంఘం మండల మహాసభ

**సాలూరు, జూలై 10 ప్రభాతవార్త**



మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గేమ్మాల బాబాయ్ అధ్యక్షతన సోమవారం గిరిజనసంఘం మండలం సభ జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిదరపు అప్పారావు మాట్లాడుతూ విజన హామీలో భాగంగా వచ్చిన గిరిజన యూనివర్సిటీ జిల్లాలో వెంటనే ఏర్పాటు చేయాలని, తరగతులు ప్రారంభించాలని కోరారు. అలాగే గిరిజన చట్టాలను అమలు చేయాలి బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చవద్దు గిరిజనులు చేస్తున్న అటవీ బంజరు భూములను సర్వేలు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో గిరిజనులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని గిరిజన గ్రామాలకు కనీస సౌకర్యాలు లేవని వైద్యం కోసం 10 కిలో మీటర్లు డోలలు కట్టాల్సి వస్తుందని అనేక సమస్యలు తెలిపారు. నాయకులు సూక్రు,గంగయ్య, బంగార్రాజు, సీదరపు సుందరరావు, మర్రి శ్రీనివాసరావు, జన్ని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సానుకూలమైన పరిష్కారం చేయాలి



**విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త:**

వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులకు ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సానుకూలంగా సంతృప్తికరంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయాశాఖల అధికారులు, సిబ్బంది స్వయంగా ఆర్జీదారులతో మాట్లాడి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పేర్కొన్నారు. దీనివల్ల సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించలేనప్పటికీ కొంత వ్యవధిలో ఆ సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం అర్జీదారులలో ఏర్పడి అర్జీల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసే అవకాశం ఉంటుందన అనరు. జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గత వారంలో అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతులపై జాయింట్ కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరంలో అధికారులతో సమీక్షించారు. జగనన్నకు చెబుదాంలో వచ్చే వినతులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయకుండా తగిన చర్యలు పూర్తికాకుండా మూసివేయవద్దని స్పష్టం చేశారు. విద్యుత్, సాంఘికసంక్షేమ, గృహన నిర్మాణ తదతరశాఖల నుంచి అసంతృప్తికరమైన వినతులపై ఆయా శాఖాధికారుల వివరణ అడిగారు. కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వమించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల నుంచి 313 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డీఒ సూర్యకళ, ఎస్‌డిసిలు సూర్యనారాయణ, పద్మలత తదితరులు వినతుల స్వీకరణలో పాల్గొన్నారు.

# పెద్దగెడ్డ జలాశయం నుంచి నీరు విడుదల చేసిన డిప్యూటీ సీఎం

**పాచిపెంట, జూలై 10 ప్రభాతవార్త**



ఉమ్మడి జిల్లాల్లో పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం పరిధిలోగల పాచిపెంట మండలం పాచిపెంట సమీపంలో గల పెద్ద గెడ్డ రిజర్వాయర్ సాలూరు మండలంలో వెంగళరాయ సాగరు, మెంటాడ మండలంలో ఆంధ్ర రిజర్వాయర్ మూడు ప్రాజెక్టు నుంచి 53 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ప్రాజెక్టులు ఉమ్మడి జిల్లాల్లో ఒక్క సాలూరు నియోజకవర్గంలో మూడు ప్రాజెక్టులు ఉన్నాయని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. సోమవారం మండలంలో గల పెద్దగెడ్డ జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్ డిప్యూటీ సీఎం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంక చినప్పలనాయుడు నీరును విడుదల చేశారు. ఈ సందర ంగా ఆయన మాట్లాడారు. పెద్దగెడ్డరిజర్వాయర్ జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్ 12,500 ఎకరాలు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మూడు మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అప్పట్లో పెద్దగెడ్డ రిజర్వాయర్‌ను ప్రారంభించారని ఆయన అన్నారు. ఆయన కుమారుడు ఆయిన జగన్మోహన్‌రెడ్డి రైతులు పక్షపాతిగా రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కు దక్కిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, కోటికిపెంట సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి డోల బాబ్జి, ఎంపిపి ప్రతినిధి పి.వీరంనాయుడు, పాచిపెంట మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, ఆర్.రామద్రపురం, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈఈ ఆర్.అప్పలనాయుడు, డీ కనకారావు, మండల ఉపాధ్యక్షుడు కోరిపల్లి రవీంద్ర, మాజీ మండల ఉపాధ్యక్షుడు టి.గౌరీశ్వరరావు, ఎంపిటిసి సభ్యుడు డి.ఏడుకొండలు, కొటికిపెంట మాజీ సర్పంచ్ సలాది అప్పలనాయుడు తదతరులు పాల్గొన్నారు.



# స్పీడు బ్రేకర్లు వేయండి

**గరివిడి, జూలై 10 ప్రభాతవార్త**

మండలంలోని కోనూరు -పర్ల గ్రామాల మధ్య గల రహదారి మలుపు నిరంతరం ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ప్రమాదాఉల జరుగుతుండటంతో ఆ ప్రాంత ప్రజానీకం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మలుపువద్ద అనేక మంది ప్రమాదాలకు గురై క్షతగాత్రుల య్యారు. మలుపువద్ద సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్పీడు బ్రేకర్లు నిర్మించాలని ఆ గ్రామ ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతోంది. చీపురుపల్లి నుంచి పర్ల మీదుగా కోనూరు అర్తమూరు, తదితర గ్రామాల ప్రజల నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత శాఖ ప్రమాదాల నివారణలో భాగంగా రహదారి ముంపు వద్ద వేగ నియంత్రణకు సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజానీకం కోరుతోంది.

# ఊరిస్తున్న వర్షాలు - ఉసూరుమంటున్న రైతన్నలు

**గరివిడి, జూలై 10 ప్రభాతవార్త**



తొలకరి జల్లుతోనే వర్షం ఆగడంతో రైతులు దిగాలు పడ్డారు. ఆలస్యంగానైనా రుతుపవనాలు వచ్చాయి, వరుణుడు కరుణించాడన్న ఆనందంలో ఉండే అన్నదాతకు వర్షం ఊరిస్తుండటంతో వారిలో నైరాశ్యం చోటు చేసుకుంది. వర్షపు చినుకు కోసం పరితపించే రైతులకు వరుణుడు ఆశించిన స్థాయిలో కరుణించలేదు. వర్షం కోసం ప్రకృతి వంక చూసే పరిస్థితి కనిపిస్తోంది. ఎండకాలం మాదిరిగానే వర్షకాలం ఉండటంతో విత్తనాలు జల్లే రైతుల్లో దిగులు చోటుచేసుకుంది. ప్రకృతి కరుణిస్తేనే పంటలు పండే పరిస్థితిలో జూలై రెండోవారంలో కూడా చినుకు చుక్క కోసం అన్నదాతలు ఆత్రంగా నిరీక్షించే దయనీయ స్థితి ఎదురవడం ఎంతైనా బాధకరం. ప్రకృతిని నమ్ముకునే రైతులు వరుణుడు కరుణిస్తారని గంపెడాశతో నిరీక్షిస్తున్న తరుణంలో వర్షం నిరాటకంగా కురవాలని ఆశిద్దాం. అన్నదాత కళ్లల్లో ఆనందం పొంగిపొర్లాలని ఆకాంక్షిద్దాం.



# సైనిక పాఠశాల ప్రిన్సిపాల్‌గా శాస్త్రి

**విజయనగరం రూరల్, జూలై 10 ప్రభాతవార్త**

కోరుకొండ సైనిక పాఠశాల ప్రిన్సిపాల్‌గా గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్ శాస్త్రి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా కల ్నల్ అరుణ్‌కులకర్ణి పనిచేశారు. ఆయన బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్.ఎస్.శాస్త్రి నియమితులయ్యారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన డిజిటల్ తరగతులు

**పార్వతీపురం, జూలై 10 ప్రభాతవార్త:**



ఆంధ్రవిశ్వవిద్యాలయం అకాడమిక్ సెనేట్ మెంబర్ డాక్టర్ కుమార్ రాజా వితరణతో ఇటీవల ఆధునీకరించిన డిజిటల్ ఆడిటోరియం విద్యార్థుల ఉపయోగంలోనికి తీసుకురావడం జరిగింది. ఆడిటోరియంలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహణ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ డిజిటల్ తరగతుల బోధన అభ్యసన కార్యక్రమాల పట్ల విద్యార్థులతో ఉత్సాహం చూపుతూ ఉన్నారు. త్వరలోనే పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని తరగతులకు ఐఎఫ్‌పిలు ఏర్పాటు చేయబడతాయి. అదేవిధంగా విద్యార్థులకు ట్యాబ్‌లు కూడా ప్రభుత్వం చే పంపిణీ చేయబడతాయి.

# ఆలయాలకు వితరణగా రంగులతో సుందరీకరణ

## జరజాపుపేట టిడిపి నేత మద్దిల సూరిబాబు ఉదారత



**నెల్లిమర్ల. జూలై 10 ప్రభాతవార్త**

ఏడాదికి ఒక సారి సామాజిక సేవా కార్యక్రమం చేయడం ఆ కుటుంబం అలవాటుగా చేసుకుంది.మరణించిన తన తండ్రి పేరిట ఈ సామాజిక సేవా కార్యక్రమాలను చేయాలని నిర్ణయించుకుంది. గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా ఆ కుటుంబం సామాజిక సేవా కార్యక్రమాలుచేస్తూ పలువురి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. జరజాపుపేటకు చెందిన 20వ వార్డు టిడిపి నాయకుడు మద్దిల సూరిబాబు తన తండ్రి స్వర్గీయ మద్దిల పోతునాయుడు స్మారకార్థం మద్దిల సూరిబాబు, రాణి దంపతులు 2021లో వార్డులోని సుమారు 450 ఇళ్లకు వేసవిలో గ్లూకోజ్ డబ్బాలను వితరణగా పంపిణీ చేశారు. 2022లో జరజాపుపేటలోని సత్యసాయి మందిరానికి సుమారు 85 వేల రూపాయిలు ఖర్చు చేసి వితరణగా ఆలయానికి రంగులువేయించారు. ఈ ఏడాది మండంలోని మొయిదలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు లక్షన్నర రూపాయిలు ఖర్చు చేసి రంగులు వేయించారు. ఈ సందర్భంగా సూరిబాబు, రాణి దంపతులను ఆలయ అర్చకులు ఆచంట శ్రీనివాసశర్మతో పాటు ఆలయ నిర్వహణ కమిటి ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా సూరిబాబు కుమా రుడు యువ ఎలక్ట్రికల్ ఇంజినీర్, టిడిపి నాయకుడు మద్దిల శ్రీనువాసరావు మాట్లాడుతూ తమ తాత అయిన స్వర్గీయ మద్దిల పోతు నాయుడు స్మారకార్థం ఏటా ఏదో ఒక రకమైన సామాజిక సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

**శృంగవరపుకోట, జూలై 10 ప్రభాతవార్త**



టీడీపీ ప్రభుత్వంలోనే రాష్టాభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని కొట్టాం, దర్మవరం గ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడలో ప్రకాశరావు మాస్టారికి ఘన సత్కారం

**ఎన్‌టిఆర్ గోల్డెన్ బ్రష్ అవార్డు అందజేత**



**నెల్లిమర్ల, జూలై 10 ప్రభాతవార్త**

విజయవాడలోని బాలోత్సవ భవనంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జరజాపుపేటకు చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు, చిత్రకారుడు కడలి ప్రకాశరావు ఎన్‌టిఆర్ చిత్రకళ గోల్డెన్ బ్రష్ అవార్డుతో ఘన సత్కారం జరిగింది. ప్రశంసా పత్రం, మెమెంటోతో సత్కరించారు. అంజి ఆర్ట్స్ అధ్యక్షుడు అంజి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి చిత్ర కళల పోటీల్లో ప్రకాశరావు మాస్టారికి ఈ అవార్డు దక్కిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ చిత్రకారుడు దాసోజు శివప్రసాద్,జెఎన్‌టియు ఫైన్ ఆర్ట్స్ అధినేత రిజిస్ట్రార్ సుందర్‌కుమార్, నంది పురస్కార గ్రహీత, రంగస్థల నటులు కృష్ణ, 64 కళల సారధి కళా సాగర్ తదితరుల చేతుల మీదుగా ప్రకాశరావు మాస్టారిని సత్కరించారు. మాస్టారికి జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, కుటుంబీకులు అభినందనలు తెలిపారు.

## రామాలయం నిర్మాణానికి రూ.30 వేలు విరాళం

**టిడిపి నేత బంగారాజు ఉదారత**

**విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త**



మండల కేంద్రం పూసపాటిరేగ ఎస్సీ కాలనీలో శ్రీరామాలయ నిర్మాణానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి,నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు 30 వేల రూపాయలను ఆలయ కమిటీ ప్రతినిధులకు సోమవారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, ఎంపీటీసీ పిన్నింటి లక్ష్మీనాయుడు,నియోజక వర్గ తెలుగుయువత అధ్యక్షుడు పిన్నింటి కిషోర్,మాజీ ఎంపీటీసీ మురపాల బోగేష్, మాజీ ఉపసర్పంచ్ పిడిఎ ప్రసాద్,టిడిపి నాయకులు పట్నాన శ్రీనివాసరావు,పిన్నింటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ అభివృద్ధికి కృషిచేయండి



**చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు**

**విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త**

సెంచూరియన్ విశ్వవిద్యాలయం అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఊటిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పికె.మహంతి,రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి,పూర్వ రిజిస్ట్రార్ డీన్ ప్రొఫెసర్ పిఎస్ వి రమణారావులకు ఛాన్సలర్‌తో పాటు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ జిఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ నాక్ సందర్శన ఉన్నందున అధ్యాపకులు పరిశోధన పత్రాలు తయారు చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని అన్నారు. నూతన వైస్ చాన్సలర్ మహంతి మాట్లాడుతూ అధ్యాపకులు తమకు సత్కారం చేయడం కాదని, తామే సత్కారం చేసే స్థాయికి వారు చేరుకోవాలని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ అందరూ కలిసి విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ కెజె కృష్ణమూర్తి,డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్ఎన్ ఆచార్యులు, డీన్ సన్నిడియోల్, డీన్ ప్రొఫెసర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలి



**రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్ససత్యనారాయణ**

**విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త**

జాతీయ రహదారుల నిర్మాణం వల్ల గ్రామస్తులకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అధికారులను రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. విజయనగరం -రాజాంల్లో 516 జాతీయ రహదారి నిర్మాణం వల్ల తాటిపూడి, మధుపాడ, మదనాపురం, కొత్తవలగాడ, తామరాపల్లి, తదితర సమీప గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం, రైతులు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆ యా గ్రామాల రైతుల సమస్యలను తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణం వల్ల మధుపాడ నుంచి తాటిపూడి శివాలయానికి రోడ్డు లేకుండా పోయిందని తాటిపూడి వద్ద పిఎస్ఆర్‌పురం కల్వర్ట్ మూసుకుపోయిందని యుటిలిటీ రోడ్డు మూసుకుపోయినందున కాలువ దెబ్బతినలేదని, ఎప్రోచ్ రోడ్డు కావాలని సీతమ్మ చెరువు నుంచి వర్షపు నీరు బయటకు పోయే కాలువ మూసుకుపోయిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే బావబందన నుంచి అదనపు నీరు వెళ్ళే కాలువ పూర్తిగా మూసుకుపోయిందని, కొండకామరావల్లి వద్ద ఉన్న కాలువ కూడా పూర్తిగా మూసుకుపోయిందని వివరించారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ గ్రామస్తులు పరిష్కరించిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు పోయేందుకు కాలువలను నిర్మించడానికి భూసేకరణ చేయాలని, అందుకు రైతులు కూడా సహకరించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జడ్పీఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్డీఓ ఎం.వి సూర్యకళ, గంట్యాడ జడ్పీటీసీ వర్రి నర్సింహమూర్తి , తహశీల్దార్ రాఘవ, డి.టి స్వర్ణకుమార్, తాటిపూడి ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు బోలెం ఎర్రినాయుడు, తాటిపూడి సర్పంచ్ కొడెల ముత్యాలనాయుడు, మదనాపురం సర్పంచ్ జె.అప్పలరావు, ఇతర నాయకులు, ఇరిగేషన్ నేషనల్ హైవేస్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## అర్జీదారుల్లో ఆర్జిని చూడండి!

**పార్వతీపురం, జూలై 10 ప్రభాతవార్త :**



అర్జీదారుల్లో ఆర్జిని చూడాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంపై జిల్లా, మండల అధికారులకు, గ్రామవార్డు సచివాలయాల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆర్జీదారులు అనేక కష్టనష్టాలకు ఓర్చి జిల్లా కేంద్రానికి చేరుకుంటున్నారని చెప్పారు. సచివాలయం, మండలస్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు మాత్రమేనని ఆయన అన్నారు. సచివాలయం, మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సచివాలయ స్థాయిలో అర్జీదారులతో మర్యాదపూర్వకంగా సమాచారం అందించడంలో లోపం ఉన్నట్లు భావిస్తున్నామని, దీనిని తక్షణం సరిదిద్దుకోవాలని ఆయన అన్నారు. అర్జీదారుల పట్ల ప్రేమ పూర్వకంగా ఉండాలని, వారి సమస్యను అర్థం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనేక వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రం వరకు రావాల్సిన అవసరం లేదని, సచివాలయ పరిధిలోనే పరిష్కారం జరుగుతుందని ఆయన చెప్పారు. సచివాలయం పరిధిలో పరిష్కారం కానివి మండల స్థాయిలో పరిష్కారం అయ్యేవిధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వందకు పైగా ఆర్జీలు జిల్లా కేంద్రం వరకు రావడం, సచివాలయాలు, మండల స్థాయిలో పరిష్కారం కోసం ప్రయత్నం చేయకపోవడంలో అర్జీదారు పరిష్కారం కావడం జరుగుతుందని ఆయన వివరించారు. ఆర్జీదారుల ముఖాల్లో మన కుటుంబీకులు అయిన తాత, నానమ్మ, అమ్మమ్మ వంటి వారిని చూడాలని ఆయన హితవు పలికారు. మనం అందరం చిన్నస్థాయి కుటుంబాల నుండి ఎదిగినవారిమే అవడం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భగవంతుడు ఒక మంచి అవకాశం కల్పించారని దానిని సద్వినియోగం చేసుకుని మంచి సేవలు అందించి అర్జీదారుల కష్టాలు తీర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జి.వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో తెదేపా పాదయాత్ర

**లక్కవరపుకోట, జూలై 10 ప్రభాతవార్త**



రాష్ట్రంలో టీడీపీ పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రలో రెండు వేల కిలోమీటర్ల పూర్తి చేసిన సందర్భంగా ఆయనకి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ మద్దతుగా ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో పాదయాత్ర మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర రంగరాయపురం గ్రామమైన రెస్టెంట్ జంక్షన్ నుంచి ఎల్.కోట మండల కేంద్రం వరకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు 8 గంటలకు తరలి రావాలని లలిత కుమారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## దేశం పార్టీ నాయకులు మోసపూరిత మాటలు నమ్మవద్దు

**పాచిపెంట, జూలై 10 ప్రభాతవార్త :**



తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుతోవ పట్టించే విధంగా టీడీపీ పార్టీ నాయకులు నోటికి వచ్చినట్లు వైఎస్సార్ పార్టీపై బురదజల్లుతూ చేసిన వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం రాజన్నదొర బహిరంగ చర్చకు సిద్దమేనా అంటూ సవాల్ విసిరారు. మండడల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశ భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేశారని విమర్శలు చేస్తున్నారని పచ్చకామెర్లు వారు కళ్లలో లోకమంతా పచ్చగా అన్నట్టు వారి మాటలు ఉన్నాయని అన్నారు. దేశంపార్టీ నాయకులు మాజీ స్పీవకర్ ప్రతిభా భారతి రాష్ట్రం అభివృద్ధి చెందలేదని అప్పులు పాలు చేశారని లేనిపోని విమర్శలు చేసిన ఆమె గత ఎన్నికల్లో ఎందుకు ఓటమి పాలయ్యారని అభివృద్ధి చేసినట్లయితే టీడీపీ పార్టీ అధికారంలోకి ఎందుకు రాలేదని బూటకపు మాటలు ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికలకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చయకపోవడంతో 2019 ఎన్నికల్లో వైస్సాఆర్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని ఆయన దేశం పార్టీ నాయకులకు గుర్తు చేశారు. సాలూరు నియోజకవర్గంలో ఎవరు హయాంలో నియోజకవర్గ అభివృద్ధి చెందిందన్న విషయంలో సాలూరు నడిబొడ్డులో గల బోసుబొమ్మ సెంటర్లో బహిరంగ చర్చకు సిద్దమేనా అంటూ మాజీ ఎమ్మెల్సీ సభ్యురాలు జి.సంధ్యారాణికి మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్‌కి సవాల్ విసిరారు. దేశంపార్టీ హయాంలో సాలూరు నియోజకవర్గంలో ఏ రంగంలోనైనా అభివృద్ధి ఎంత జరిగిందో అన్న వివరాలతో సహ పక్కాగా ఆధారాలతో రుజువు చేయగలరని ఆయన అన్నారు. తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ ఆది నాయకులు లేనిపోని విమర్శలు అర్థరహితంగా విమర్శలు చేస్తూ వారి స్థాయిని దిగజార్చుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజలు అంత గమనిస్తున్నారని మీ మాయమాటలు ఎవరు నమ్మరని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి బి.ప్రమీల, ఎంపిపి ప్రతినిధి వీరంనాయుడు, వైస్ ఎంపిపి రవీంద్ర, జిల్లా వైఎస్సార పార్టీ ప్రదాన కార్యదర్శి డోల బాబ్జి, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జి.ముత్యాలనాయుడు, మండల మాజీ వైస్ ఎంపిపి గౌరీశ్వరరావు, కొట్టక్కి పెంట సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సలాది అప్పలనాయుడు, పాచిపెంట ఎంపిటిసి సభ్యులు ఏడుకొండలు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు పర్యటన

**విజయనగరం, జూలై 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆమార కమిషన్ సభ్యులు బి.కాంతారావు విజయనగరం పట్టణంలో సోమవారం పలు హోటళ్ల పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా బొబ్బాదిపేట ఎండియు వాహనానికి మెమో జారీ చేశారు. బాలాజీ నగర్ ఎండియు వాహనంలో గోధుమపిండి వంద కేజీలు, మూడువందల కేజీల రైస్ తక్కువ రావడంతో కేసు నమోదు చేశారు. కొత్తమర్చిపేట రేషన్ డిపో పరిశీలించి డిపో బయట స్టాక్ వివరాలు పెట్టాల్సిందిగా ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరులో భాగంగా సంస్కృత కళాశాల విద్యార్థులతో కలిసి ఆహార నాణ్యతను పరిశీలించడం జరిగింది. సాయంత్రం విజయనగరం -2వద్ద గల ఎంఎల్ఎస్ పాయింట్‌ని తనిఖీ చేసి దానిని వాటి బరువు నాణ్యత పరిశీలించి కార్మికులతో మాట్లాడి కూలీల జీతాలు, బిల్లులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలి



**దత్తిరాజేరు, జూలై 10 ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించాలని తహశీల్దార్ బి.గురుమూర్తి అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒ, బిఎల్ఒతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఒలు గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్ళి అర్హత ఉన్న వారందరికీ ఓటు హక్కును చేర్చించుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో రైతులకు రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి, జగనన్న సురక్ష కార్యక్రమానికి అవసరమైన పత్రాలను సిద్దం చేయాలని విఆర్ఒలను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రమేష్, రీ సర్వే డి.టి రత్నం, సిఎస్‌డిటి దనం పాల్గొన్నారు.

## రోటరీ ద్వారా సామాజిక సంక్షేమ కార్యక్రమాలు



**విజయనగరం టౌన్, జూలై 10 ప్రభాతవార్త**

రోటరీ ద్వారా సామాజిక సంక్షేమ కార్యక్రమాలు ఈ ఏడాది మరింతి విస్తృతంగా నిర్వహిస్తామని విజయనగరం రోటరీ ప్రదాన క్లబ్ నూతన అధ్యక్షురాలు డాక్టర్ కె.కృష్ణ శాంతి పేర్కొన్నారు. సోమవారం రోటరీ సామాజిక భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోటరీ సంస్థచే నిర్వహిస్తున్న సేవా, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఈ ఏడాది మరిన్ని కార్యక్రమాలను అదనంగా చేపట్టేందుకు కార్యాచరణ సిద్దం చేశామన్నారు. సామాన్య, పేద, మద్యతరగతి కుటుంబాలకు చెందిన సుగర్ రోగుల కోసం ప్రత్యేకంగా రోటరీ డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రోటరీ గొప్పతనాన్ని తెలిపిన విధంగా పట్టణంలో రోటరీ టవర్‌ను నిర్మిస్తామన్నారు. పట్టణ ప్రజలకు నిరంతరం రక్తం యూనిట్లను కొరతలేకుండా రోటరీ బ్లడ్ బ్యాంకు ద్వారా అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వివిధ కారణాలవల్ల డిప్రెషన్‌కు గురవుతున్న గృహిణులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలు, ఆత్మహత్యల కట్టడికి కృషి చేస్తామన్నారు. కంటి రోగుల కోసం సంచార కంటి చికిత్స వాహనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ పూర్వపు గవర్నర్ ఆర్కేజైన్, రోటరీ పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ కె.తిరుమల ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, అంచాలియ, నూతన కార్యదర్శి నీతు విజా ్యనీ, ప్రతినిధులు బి.సూర్యలక్ష్మి, ఉసిరికల చంద్రశేఖర , బలభద్రుని నానాజీ, మాటూరు మురళీకృష్ణ, డాక్టర్ పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలు

**లక్కవరపుకోట, జూలై 10 ప్రభాతవార్త**



మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలు స్వగ్రామం అయిన వెలుగు ఎల్.కోట తలారి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా మండల వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్నేహితులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో యువత గ్రామస్తులు సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టన రోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సంధర్బాన్ని పురస్కరించుకుని గ్రామంలో కోలాటం నేర్చుకున్న మహిళా గ్రూప్ సభ్యులకు 26 వేలు దాసుల్లపాలెంలో మరో గ్రూప్‌కి 26 వేలు విలువగల రెండు మైక్ సెట్లను అందజేయడంతో పాటు క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆర్.జి.పేటకు చెందిన రిపోర్టర్ కుటుంబీకులకు పది వేలు అందజేశారు. అలాగే పలువురు పేదలకు సహయం అందించారు. ఈ సందర్బంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులకు వైసిపి పార్టీ కార్యకర్తలకు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అవకాశం ఉన్నంత వరకు పార్టీకి అలాగే ప్రజలకు సేవ చేస్తూ అందరి అభిమానం పొందేందుకు కృషి చేస్తానన్నారు.



## స్పందనకు వినతుల వెల్లువ

**సీతంపేట,జూలై 10ప్రభాతవార్త**

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించి స్పందన కార్యక్రమానికి వినతులు అధికసంఖ్యలో వచ్చాయి.భూ పట్టా మంజూరు చేయాలని పుట్టూరు గ్రామానికి కె భవానీ కోరారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇప్పించాలని కుంబిగాంకు చెందిన సవర సోన్య పీవోను కోరారు.పవర్‌వీడర్ ఇప్పించాలని పెద్దిమిలికి చెందిన సావిత్రి,ధరణికోటకు రహదారి మంజూరు చేయాలని సవర గురుమూర్తి,లంబగూడలో బోరు నిర్మించాలని సవర రౌంతి,కంపూ ్యటర్ కాటా ఇప్పించాలని పెద్దపొల్లకు చెందిన లవకుశలు స్పందనలో పీవో కల్పనకుమారిని కోరారు.ఇలా అనేక సమస ్యలు పరిష్కారం కోరుతు 134వినతులు వచ్చాయి.స్పందనలో పీవోతో పాటు ఏపీవో రోస్‌రెడ్డి,టిడబ్ల్యు ఇఇ సింహాచలం,డిడి శ్రీనివాసరావు,డిప్యూటి డిఇఓ లిల్లీరాణి పలు శాఖలకు చెందిన ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు



**సీతంపేట,జూలై 10ప్రభాతవార్త**

అర్హులైన వారందరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి అన్నారు.సోమవారం మండలంలోని మర్రిపాడు సచివాలయం పరిధిలోని ఎగువ దారబంధం,దిగువ దారబంధం, రేగులగూడ, మూలగూడ,గూడిగుడ్డి, తోటగూడ గ్రామాల్లో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా అని అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ హెచ్ మోహనరావు,సర్పంచ్ వూయిక రమ,ఎంపిటిసిలు,ఏట నిమ్మల మాస తదితరులు పాల్నొన్నారు.

## వాలంటీర్లకు పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలి



**గుర్ల, జూలై 10 ప్రభాతవార్త**

వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తున్నారని వారి మీద తప్పుడు వాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నవాలంటీర్లందరికీ క్షమాపణ చెప్పాలని లేదలంటే నిరసనలు తీవ్రస్థాయికి తీసుకెళా ్తమని జిల్లా వైస్సార్ పార్టీ ప్రదాని కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, డవల్డీఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వాలంటీర్లు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి రాష్ట్రంలో చుట్టిముట్టి ప్రజలు అందరూ ఇంట్లో ఉన్న కష్టకాలంలో ఎవరు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితుల్లో కూడా ఈవాలంటీర్లు వ్యవస్థ ప్రాణాలకు తెగించి కష్టపడ్డారని గుర్తు చేశారు. మీరు ఆ రోజు కనబడలేదు పాంహౌస్‌లో వెళ్ళి దాక్కుండిపోయి ఈ రోజు రాజకీయాల కోసం మా మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 18 వేలు అమ్మాయిలు రాష్ట్రంలో కనిపించడం లేదని మీకు తెలియజేసిన ఆ నిఘా వర్గాలు వారు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు మాట్లాడుతూ అవ్వా తాతలకు సూర్యుడు ఉదయించక ముందే ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ ఇంటి వద్దకే తీసుకుని వెళ్ళి ఇస్తున్నామని అలాగే ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు నేరుగా అందేలా చూస్తున్నామని అలాంటి మాపై తప్పుడు వాఖ ్యలు చేసిన మీకు పుట్టగతులు ఉండవన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, సర్పంచ్‌లు రెడ్డి అప్పలనర్స య్య, వై.ప్రసాద్, ఎంపిటిసిలు అట్టాడ అప్పలరాజు, సీతారాం, వాలంటీర్లు, తదితరులు నేతలు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించిన జగన్మోహన్‌రెడ్డి మరోసారి ఆశీర్వదించండి

**గుర్ల, జూలై 10 ప్రభాతవార్త**



ఈ రాష్ట్రంలో సుస్తిరపాలన అందించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ప్రజలను కోరారు. మండలంలో పకీరు కిత్తలిలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని సోమవారం మంత్రి బొత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి ప్రమీల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్, సచివాలయం వ్యవస్థను ఏరాప్టఉ చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో వివిధ శాఖలకు చెందిన సుమారు 35 మంది ఉద్యోగులను నియమించి సేవలించేలా రూపొందించిన వ్యవస్థతో నిరుద్యో సమస్యను కూడా సీఎం జగన్ పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, ఎంపిపి ప్రతినిధి సన్యాసినాయుడు, డిఎల్‌డిఎ చైర్మన్ బంగారునాయుడు, తదితర సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నేడు రాజాంలో నూతన ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన



**రాజాం, జూలై 10 ప్రభాతవార్త**

రాజాంలో ఎట్టకేలకు పాత కాంప్లెక్స్‌కు ఆనుకుని రైతు బజార్ పక్కన ఉన్న 1.42 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1.48 కోట్ల రూపాయలతో నూతనం నిర్మాణం చేయబడుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్ పనులకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యన్నారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు విజయనగరం ఆర్టీసీ ప్రబంధకులు శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 10 ప్లాట్‌ఫామ్స్ ఉండేటట్లుగా ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన బస్సు సర్వీసులు ఇక్కడకు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. బస్సు గ్యారేజీ నిర్మాణ విషయంలో ఎటువంటి కార్యాచరణలు రాలేదని తెలిపారు.

## శిధిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ కార్యాలయాలు

**భయంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు**

**వీరఘట్టం, జూలై 10 ప్రభాతవార్త**



మేడిపండు చూడు మేలిమై యుండును, పొట్ట విప్పి చూడు పురుగులు ఉండు అన్న చందంగా ప్రభుత్వ కార్యాలయాలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రం లోనే శిశు సమగ్ర, ట్రాన్స్‌కో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పోలీస్‌స్టేషన్‌తో పాటు తూడి గ్రామంలోని పశువైద్యకేంద్రం శిధిలావస్థకు చేరుకోవడంతో విధులు నిర్వహించేందుకు ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కురుస్తున్న వర్షాల కారణంగా స్లాబ్ పైనుంచి వర్షపు నీరు కిందికి జారడంతో గోడలు నాని బీటలు వారుతున్నాయి. మరోవైపు వర్షపునీరు కింద పడడంతో విధులు నిర్వహించేందుకు ఉద్యోగులు అవస్థలకు గురవుతున్నారు. పనులు చేపట్టిన సమయాల్లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యత లేక కాలం చెల్లక ముందే భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో వీటిని చూస్తే అర్థం చేసుకోవచ్చును. ప్రజాధనం వృధా చేస్తున్నారు తప్పా అధికారుల పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం భవనాలు శిధిలావస్థకు చేరుకోవడం వలన ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందని ఉద్యోగులు భయంతో కాలం గడుపుతూ విధులు నిర్వహిస్తున్నారు.

## జెకెసి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**సంతకవిటి, జూలై 10 ప్రభాతవార్త**

మండలంలో నిర్వహిస్తున్న జెకెసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని స్థానిక ఎంపీడీఓ రవికుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్షతో పాటు జెకెసి గడపగడప వైఎస్సార్ పథకాలను పెద్దఎత్తున తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. అలాగే చింతలపేట, మల్లయ్యపేట, రామారాయపురం, తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు జగనన్న కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకోవడం కాకుండా వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. జెకెసి కార్యక్రమాన్ని కూడా నిర్వహించడంతో పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేకు, ప్రజాప్రతినిధులకు వ్యతిరేకత ఎదురవుతుంది. సర్టిఫికేట్లు జారీ చేయడానికి ఇటువంటి పథకాలు పెడుతున్నారా మాకు ఇచ్చేది ఏమిటంటూ ప్రజలు నిలదీస్తున్నారు.

## కదిలిన అధికారులు

**రేగిడి, జూలై 10 ప్రభాతవార్త**



రేగిడిలో యధేచ్ఛగా ఇసుక దోపిడి అనే కథనం వార్త దినపత్రికలో రావడం పాఠకులకు విధితమే. వార్త దినపత్రిక కథనం ప్రకారం ఇసుక అక్రమ రవాణా, దోపిడీపై దృష్టి సారించేందుకు అధికారులు కాస్త అడుగులు వేశారు. అయితే ఈ పత్రిక కథనం ప్రకారం స్పెషల్ ఆఫీసర్ డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్‌చక్రవర్తి దృష్టికి వెళ్లడం తహశీల్దార్‌కు ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలపై దృష్టి సారించాలని గ్రామంలో దండోరా వేయించాలని ఆదేశించడంతో స్థానిక తహశీల్దార్ టి.కళ్యాణ్‌చక్రవర్తి స్పందించి రేగిడి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇసుక అక్రమ రవాణా, ఇసుక అక్రమ నిల్వలు చేయరాదని దండోరా వేయించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు అరికట్టేందుకు అధికారులు కాస్త అడుగులు వేయడం దండోరా వరకే పరిమితమా? పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుని అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటారా అన్నది పూర్తిగా తేలాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాల్లో ఆరు మండలాలకు రేగిడి మండలంలోని నీటి సరఫరా జరగడం ఈ ఆరు మండలాల ప్రజలకు త్రాగునీరు ఇబ్బంది కలగకుండా ఇసుక అక్రమ రవాణాదారులపై చర్యలు పూర్తిస్థాయిలో తీసుకుంటారా? అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటారా? అన్నది తెలియాల్సి ఉంది.

## పార్టీ గెలుపుకు కష్టపడండి

**సీతంపేట,జూలై 10 ప్రభాతవార్త**



పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరు ఇప్పటి నుండే సైనికుల్లా పనిచేయాలని తెదేపా పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రం పాలకొండ పార్టీ కార్యాలయంలో తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణను మండల తెదేపా నాయకులు సన్మానించారు. పాలకొండ తెదేపా అభ్యర్థిగా జయక్రిష్ణను అధిష్టానం ప్రకటించడం పై మండల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా జయక్రిష్ణను దుశ్శాలువాతో సత ్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి జయక్రిష్ణ మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో తెదేపాను అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరు కష్టపడాలన్నారు.జయక్రిష్ణను కలిసిన వారిలో మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం,బిడ్డిక చంద్రరావు,నాగేశ్వరరావు,సొడంగ, క్రిష్ణ,ప్రకాశం,మురళీ ఉన్నారు.

# ఏ మేకప్‌బ్రష్ వాడుతున్నారు?



మేకప్ వేసుకోవాలనుకునే వారు మొదట ఆలోచించేది ఎలాంటి బ్రష్‌లు ఎంచుకోవాలనే! అసలు ఎన్ని రకాలున్నాయో తెలుసుకుంటే.. ఎంతందంగా వేసుకోవచ్చో అర్థమైపోతుంది.

**ఫౌండేషన్ బ్రష్ :** ఫౌండేషన్ ముఖమంతా సమానంగా పరుచుకునేందుకు ఈ బ్రష్‌ని వాడతారు. దీని కుచ్చులు కాస్త మందంగా ఉంటాయి. వాడే ముందు గోరువెచ్చని నీటిలో ముంచి తువాలు లేదా టిష్యూతో తుడిచి తర్వాత మేకప్ ప్రారంభిస్తే ముద్దలు ముద్దలుగా అతుక్కోదు .

**కన్సీలర్ బ్రష్..** ఇది కాస్త భిన్నంగా ఉండి ఒత్తైన కుచ్చులతో ఫ్లాట్‌గా ఉంటుంది. చివర కొనదేలినట్లుగా ఉండటంతో కళ్ల అడుగునా, మచ్చలు కనపడకుండా సులువుగా కన్సీలర్ వేసుకోవచ్చు.

**కాంపాక్ట్ బ్రష్ :** ఒత్తైన మెత్తని కుచ్చులతో గుండ్రంగా ఉంటుందీ బ్రష్, దీన్ని బ్రాంజర్ కోసమే కాదు,కాంపాక్ట్ వేసుకునేందుకూ వాడుకోవచ్చు. వేసుకున్నాక ఒకసారి దులిపేస్తే.. దానిపై పేరుకున్న దుమ్ము వదిలిపోతుంది. ఆపై సులువుగా రాసుకోవచ్చు.

**టాల్కం పౌడర్ బ్రష్:** ఇది లూజ్ పౌడర్ రాసుకునేందుకు ఉపయోగపడుతుంది. దీని బ్రిసిల్స్ వెడల్పుగా, విచ్చుకున్నట్లుగా ఉంటాయి. ఈ బ్రష్ వల్ల పౌడర్ సన్నని గీతలూ, చిన్నచిన్న లోపాలపై అదనంగా పేరుకోదు.

**ఐషాడో బ్రష్..** పొట్టిగా ఉండి మెత్తని కుచ్చులతో ఉన్న ఈ బ్రష్ కళ్లను మెరిసేలా చేస్తుంది. ఐ మేకప్ సమానంగా పరుచుకుంటుంది. ❑

# ఈ తరానికి సంప్రదాయం అందివ్వాలని..



'అమ్మ పెళ్లినాటిది', ఇది తమ్ముడు మొదటి జీతంతో కొన్నది'అలమరా తెరవాలే కానీ.. ప్రతిచీరతో మనకు ఏదొక జ్ఞాపకం ముడిపడి ఉంటుంది. భారతీయ సంప్రదాయానికీ ప్రతీక. అలాంటిదాన్ని 'అసౌకర్యం'పేరుతో ఈ తరం పక్కన పెట్టాడాన్ని తట్టుకోలేక పోయారామె. తన 'చీరస్మరణీయం' ద్వారా వాళ్ల మార్గంలోనే వెళ్లి దాని గొప్పదనాన్ని చాటుతున్నారు గొట్టాపు దుర్గప్రియ. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..

ఒకప్పుడు ఇంటి పని, బరువులు మోయడం, పొలం పని.. దేన్నైనా చీరలోనే చేసేవారు. ఇప్పుడు పండగలప్పుడు కాసేపు కట్టుకోమన్నా 'అమ్మో.. మావల్ల కాదు' అనేవారే ఎక్కువ. చుడీదార్, లెహెంగాలు సంప్రదాయ దుస్తులేగా అంటారు. మన తెలుగు సంప్రదాయమే చీర కదా! 'కంఫర్ట్ లేదని చెప్పి పక్కన పడేస్తే దాన్ని ముందుకెవరు తీసుకెళతారు అనిపించింది. అందుకే 2020 అక్టోబరులో ఫేస్‌బుక్‌లో చీరస్మరణీయం ప్రారంభించా. మాది విజయవాడైనా పెరిగిందంతా చెన్నై. అక్కడ స్థిరపడి తెలుగు దూరమయ్యానన్న భావనతో నాన్న మమ్మల్ని పట్టుపట్టి తెలుగు చదివించారు. భాష, సంప్రదాయాలను మర్చిపోకూడదనే వారాయన, చెప్పులు వదిలేసినట్లు ఇతర భాషలనూ గుమ్మం బయటే వదిలి రావాలనే వారు. ఆయన ప్రభావంతోనే తెలుగు సాహిత్యంలో బిఏ చేశా. మావారు కెమికల్ ఇంజినీర్, ఆయన ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లాం. మలేసియా తెలుగు సంఘంలో టీచర్‌గా చేశా. విదేశాల్లో ఉన్న తెలుగు వారికీ, ఇతరులకీ 16 ఏళ్లుగా తెలుగు బోధిస్తున్నా. నా విద్యార్థులు 3 వేలకు పైనే!

**ఆలోచన అలా...** విదేశాల్లో ఉన్నా.. ఏ కార్యక్రమమైనా నా ఎంపిక చీరే!

ఒసారి ఫేస్‌బుక్‌లో ఉత్తర భారతదేశానికి చెందిన చీర గ్రూపు చూశా. అందులో సంప్రదాయం కంటే గ్లామర్‌కే ప్రాధాన్యం. చీరను ప్రేమించే నాకు ఊపిరాడలేదక్కడ. వెంటనే బయటకు వచ్చేశా. కానీ నా మనసూరుకోలేదు. మనకో గ్రూపుంటే బాగుండునని కారులో వస్తూ 'చీరస్మరణీయం' ప్రారంభించా. నా ఆలోచన చెప్పినప్పుడు చీరకి గ్రూపేంటి అనడిగిందో అమ్మాయి. ఆడవాళ్లకి చీరంటే ఓ జ్ఞాపకం. అలమర తెరిస్తే చాలు.. 'తొలిసారి కట్టిన చీర, అమ్మ జ్ఞాపకం, ఫలానా వారు పెట్టారంటూ చెప్పుకొస్తారు. కొన్నాళ్లకు అది చిరిగి పోయినా ఫొటో దాన్ని గుర్తుకు తెస్తుందిగా అన్నా. అప్పుడామ్మాయే ఆలోచన భలేగుంది అంది. ఆనందంగా స్నేహితులందరినీ ఆహ్వానించా. తెలుగు పోస్టు, ఫొటోతోపాటు చీర ప్రత్యేకతను చెప్పమనేదాన్ని. ఒక్కక్కరుగా ఎందరో చేరారు. వీరిలో పెద్ద పెద్ద ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రచయిత్రులు, గాయనులూ ఇలా ఎందరో, వెయ్యి మంది అయ్యాక సాయం కోసం గ్రూపులో యాక్టివ్‌గా ఉండే వారు, వనితలను అడ్మిన్లుగా చేర్చుకున్నా.


**అదో కుటుంబం...** వారానికి రెండు థీమ్‌లు ఇస్తాం. వేసవిలో పచ్చడి పెడుతూ ఫొటోకి తయారీని జోడించమన్నాం. నువ్వు ఆవకాయ, నీరావకాయ, మెంతి ఆవకాయ, మాగాయ అంటూ ఎన్నిరకాల పోస్ట్ చేశారో! ఓల్డెన్ శారీ -గోల్డెన్ శారీ పేరుతో ఒకే చీరని కొన్నేళ్ల క్రితం, ఇప్పుడు కట్టుకొని దిగిన ఫొటోల్ను పంచుకోమన్నాం. నేను మా బాబు బారసాల రోజుది 28 ఏళ్ల తర్వాత కట్టుకుని పెట్టా. ఒకావిడ 39 ఏళ్లనాటి చీర ఆవిడని పెళ్లికూతురిని చేసినప్పటిది. ఇలా ఒక్కొక్కరూ జ్ఞాపకాలను పంచుకున్నారు.



కొందరు ఫొటోతో పాటు కవితలు రాస్తుంటారు. ఇంకొకరు తిరుపతి విశేషాలు చెబుతుంటారు. పుస్తకాలు మంచి కథనాలు.. 70-80 ఏళ్లనాటి చీరలు.. పలస, పుట్టపాక, బొబ్బిలి కాటన్, పొందూరు, బందారు లంక.. అంటూ నేత ప్రత్యేకతలెన్నో పంచుకుంటూ ఉంటారు. మా గ్రూపులో దాదాపు 3 వేల మందున్నారు. మూడేళ్లలో ఒక్కసారీ ఇబ్బంది ఎదురవలేదు. ఓసారి నా ఆరోగ్యం బాగోకపోతే గ్రూపువాళ్లు ఎక్కడెక్కడి నుంచో చూడటానికి వచ్చారు. అది చూసి మా ఇంట్లో ఆశ్చర్యపోయారు. అందుకే చీరస్మరఫీయాన్నీ కుటుంబమని చెబుతుంటా. చీరకట్టుకునే సందర్భాన్ని ఆసక్తిని కలగజేయడమే మా గ్రూపు ఉద్దేశం. అలాగైనా తర్వాతి తరాలు దీన్ని కొనసాగించేలా చేయొచ్చన్న కోరిక. కొన్ని రాష్ట్రాల్లో 10 వేల మంది చీరలో మారథాన్ చేశారు. బైకు ప్రయాణాలు, డ్యాన్స్ వ్యాయామం వంటి ప్రయోగాలూ జరుగుతున్నాయి. అలా మన దగ్గర

# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్న వారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరికాదంటున్నారు నిపుణులు.



◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం, కడుపులో ఇన్ఫెక్షన్. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్లు తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే పప్పులో కాలేసినట్లేగా !

◆ ఈ నెట్టింట ఆధారపడే తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే.. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసర కంగారు, ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.

◆ తీసుకెళ్లే వాళ్లు లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే.. ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికీ దెబ్బే ! ❑

# చెలి చిట్కా

గారెల పిండి పల్చనయితే వడలు నూనెలో వేయగానే చిటపటలాడతాయి కదా. అలాంటప్పుడు ఆ పిండిలో కాస్త నెయ్యి కలిపితే ఈ సమస్య ఉండదు.



# కండరాల నొప్పులా ?

రోజులో గంటసేపైనా వ్యాయామాలు చేయాలని కొంతమందికి ఉంటుంది. అయతే రెండు మూడు రోజులకే కండరాలు, పాదాల నొప్పులు మొదలవుతాయి. దాంతో మూడు నాలుగు వారాల పాటు వర్కవుట్లకు దూరమవు తారు. గాయాల పాలవకుండా ఫిట్‌నెస్‌ను కాపాడు కోవడమెలా..



**స్మార్ట్‌గా..** వర్కవుట్లు చేసేటప్పుడు ధరించే దుస్తుల నుంచి పాదరక్షల ఎంపిక వరకు జాగ్రత్త వహించాలి. వ్యాయామం మొదలుపెడుతున్నామనే ఉత్సాహంతో రంగు నచ్చిందనో, డిజైన్ బాగుందనో నచ్చిన వాటిని కొనేయారాదు. ఎంత దూరం నడిచినా పాదాలకు అలసట తెలియని, కండరాలపై ఒత్తిడి కలిగించని మేలిరకం వాటిని ఎంచుకోవాలి. పాదాలకు చెమట పట్టినా దుర్వాసన ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేసేవాటికి పెద్దపీట వేయాలి. ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకంగా స్పోర్ట్స్ వేర్ లభ్యమవుతున్నాయి. చెమటను పీలుస్తూ, శరీరానికి సౌకర్యవంతంగా అనిపించాలి. బిగుతుగా ఉంటే కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది.

**సరైనరీతిలో..** వ్యాయామాలను ఎంచుకొనేటప్పుడు శిక్షకుల సలహాలను పాటించాలి. శరీర బరువుతోపాటు, వయసునూ దృష్టిలో ఉంచుకొని ఎంచుకోవాలి. ఏయే వ్యాయామం ఎంతసేపు, ఎన్నిసార్లు ఎలా చేయాలో అవగాహన పొందాలి. కొత్తగా మొదలుపెట్టేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. లేదంటే కండరాలు, ఎముకలు గాయపడే అవకాశా లెక్కువ. దీంతోపాటు వ్యాయామాలు చేసేటప్పుడు, ఆ తర్వాత తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తెలుసుండాలి. డీహైడ్రేట్ కాకుండా ద్రవ పదార్థాలు, పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి.

**రన్నింగ్‌లో..** వాకింగ్ లేదా రన్నింగ్ చేయానలు కున్నప్పుడు మొదటిరోజే ఎక్కువ దూరం ప్రయత్నించడం మంచిది కాదు. ఇది కండరాలు , ఎముకలను ఆయాలపాలు చేస్తుంది. వ్యాయామం మాట అటుంచి, వారాల తరబడ విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. తక్కువ దూరంతో మొదలుపెట్టి క్రమేపీ దూరం పెంచాలి. అలాగే రోజూ కిలోమీటర్ల కొద్దీ పరుగుపెట్టాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. వారంలోనాలుగైదు రోజులపాటు రన్నింగ్, మిగతా రెండు రోజులు వేరే రకమైన వ్యాయామాలు చేస్తే చాలని సూచిస్తు న్నారు. ఇందుకు నిపుణులు లేదా శిక్షకుల సలహాలను పాటిస్తే మంచిది. ❑

# మెంతికూర చికెన్



**కావాల్సినవి :**

బేబీ మెంతికూర కట్ట - ఒకటి, చికెన్-500 గ్రా, ఉల్లి పాయలు - రెండు, టమాటా-ఒకటి (గుజ్జుచేసుకోవాలి), అల్లంవెల్లుల్లిముద్ద - చెంచా, పెరుగు- పావుకప్పు, పసుపు- తగినంత, కారం- చెంచా, జీలకర్రపొడి - అరచెంచా, ధనియాలపొడి - అచెంచా, గరం మసాలా- అర చెంచా, లవంగాలు- మూడు, దాల్చిన చెక్క - చిన్నముక్క, జీడి పల్లీలు - ఐదు (నానబెట్టి రుబ్బి పెట్టుకోవాలి), ఉప్పు, నూనె- తగినంత


**తయారీ చేయు విధానం :**

అడుగు మందంగా ఉన్న కడాయిలో నూనె పోసి వేడెక్కాక.. ఉల్లిపాయ ముక్కలని దోరగా వేయించి, స్టౌ కట్టేయాలి. చల్లారిన తర్వాత పెరుగుతో కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు మరో పాత్ర తీసుకుని చెంచా నూనె వేసుకుని మెంతికూరని పైపైన వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసుకుని అందులో లవంగాలు, దాల్చిన చెక్కవేసి వేయించి.. అందులో ముందుగా రుబ్బి పెట్టుకున్న పెరుగు, ఉల్లి పాయ ముద్ద.. టమాటా గుజ్జు వేసుకోవాలి. అవి ఉడికిన తర్వాత కారం, పసుపు, జీలకర్ర పొడి, ఉప్పు, ధనియాలపొడి, అల్లంవెల్లుల్లి ముద్ద కూడా వేసుకోవాలి. రెండు నిమిషాల తర్వాత చికెన్ వేసి కూరని దాదాపుగా ఉడికిపోనివ్వాలి. చివరిగా జీడిపప్పు పేస్ట్, వేయించిన బేబీ మెంతికూర, గరంమసాలా వేసి కూరని మరో పది నిమిషాలపాటు ఉడికించుకుని దింపుకోవాలి. ❑

# ఈజీగా ట్విస్ట్ బన్ ..

**ట్రెడిషనల్, మోడ్రన్..** అవుట్‌ఫిట్ ఏదైనా బన్ హెయిర్‌స్టైల్‌తో లుక్ పూర్తి చేయడం ఈ కాలపు అమ్మాయిలకు కామనైపోయింది. ఈ క్రమంలోనే హై, లో, ట్విస్ట్, టాప్ నాట్, మెస్సీ.. తరహా బన్ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఇవి వేసుకోవడం కష్టమనుకుంటారు కొందరు. కానీ కొన్ని గ్యాడ్జెట్స్ వల్ల వీటిని క్షణాల్లోనే వేసేసుకొని అందంగా ముస్తాబైపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటిదే ఈ 'ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్'

**ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్...** పొడవాటి క్లిప్‌లా ఉండే దీనికి మధ్యలో చీలిక ఉంటుంది. ఇరువైపులా రెండు హుక్స్ ఉంటాయి. ఇప్పుడు బన్ హెయిర్‌స్టైల్ కోసం.. ముందు జుట్టును నీట్‌గా దువ్వి పోనీ వేసుకోవాలి. ఆపై ఆఖర్లో కాస్త హెయిర్ వదిలేసి రబ్బర్ బ్యాండ్ పెట్టేసుకోవాలి. ఇప్పుడు ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్ చీలికలో జుట్టు చివర్లను ఉంచి.. గుండ్రంగా పైవైపుగా చుట్టుకుంటూ రావాలి. ఆపై రౌండ్‌గా మలిచి రెండు హుక్స్‌ని ఒక దాంట్లో ఒకటి తొడిగేయాలి. ఇక చివరగా బన్ మొత్తాన్నీ సమానంగా పరచుకునేలా వెంట్రుకల్ని సర్దుకోవాలి. అంతే.. చూడ్డానికి ఎంతో అందంగా కనిపించే ఈ ట్విస్ట్ బన్



వేసుకోవడమూ సులభమే కదా! ఇలాంటి ట్విస్ట్ బన్ హెయిర్ క్లిప్స్ ప్రస్తుతం మార్కెట్లో విభిన్న ఆకృతుల్లో, డిజైన్లలో లభ్యమవుతున్నాయి. ❑

# ఆహారశుద్ధి

ఆధ్యాత్మికం

భగవద్గీతలో శ్రీ కృష్ణపరమాత్ముడు 'యుక్తాహారం'ను గూర్చి చెబుతాడు యుక్తాహారం అంటే శాఖాహారమేనని కొందరు, కాదు మితాహారం అని కొందరు వ్యాఖ్యానిస్తారు. ఇతర కులస్థులు వండిన ఆహారాన్ని చద్ది అన్నాన్ని తినరాదన ఇమరి కొందరంటారు. మనకు తెలిసిన శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణ మహర్షి ఇతర కులస్థులు వండిన ఆహారేన్ని, చద్ది ఆహార పదార్థాలను తిననట్లు వారి జీవిత చరిత్రలు తెలుపుతాయి. ధర్మ బద్ధంగా సంపాదించిన సొమ్ముతో చేయబడిన ఆహారం, శుభ్రంగా చేయబడిన ఆహారం స్వీకరింపదగినవంటూ గురునానక్ తన జీవితంలో ఆచరించి చూపారు. అయితే వారంతా అవతార పురుషులు, కారణ జన్ములు, దైవాంశ సంభూతులు, వారు ఏమి తిన్నా చెల్లు తుంది. మనం అలా చేయరాదు. మన కులస్థులు లేదా మనకంటే ఉన్నత కులానికి చెందిన వారు వండిన దాన్నే తినాలి, ఇప్పుడు చేసిన దాన్నే తినాలి, చద్దన్నాన్ని తినరాదు, అంటారు కొందరు. మన శారీరక, మానసిక, ఆధ్యాత్మికాభివృద్ధి అంతా ఈ ఆహారంపైనే ఆధారపడిందనుకొంటారు. 'ఆహారం' అంటే నోటితో గ్రహించేదొక్కటేకాదు, కళ్ళతో గ్రహించేదీ, చెవులతో గ్రహించేదీ కూడా. ఆ ఆహారం మంచిదికాకపోతే మన మనస్సే కుళ్ళి పోయి భయంకర మానసిక రుత్మతలకు కారణమవుతుంది. ఆధ్యాత్మిక పతనానికి హేతువవుతుంది. నిమ్న కులాలవారి వంట, వారు శుభ్రంగా దాన్ని చేసి ఉంటే అది ఎలాంటి కీడు చేయదు. నీచ మనస్సు కలవారు చేసిన వంట చెప్పలేని హానిని కల్గిస్తుంది. రాత్రి చేసిన చద్దన్నం, సరైన జాగ్రత్తలు తీసుకొని నిల్వచేసింటే, చెప్పుకోదగ్గ శారీరక రోగాల్ని కల్గించదు. కానీ ఎప్పుడో ఏండ్ల క్రింద జరిగిన విషయాలను వనస్సులో భద్రంగా నిల్వచేసికొంటే అవి కుళ్ళి కంపుకొట్టి మనసును శరీరాన్ని, యావజ్జీవితాన్ని నాశనం చేస్తాయి. అందుకే ప్రస్తుతంలో జీవించు అని మహాత్ములంతా బోధిస్తారు. ఎక్కువ కాలం నిల్వచేసిన భౌతిక ఆహారం శారీరక ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. ఎక్కువ కాలం నిల్వచేసిన మానసిక ఆహారం శరీరాన్ని మనస్సుని బుద్ధిని భ్రష్టుపట్టిస్తుంది.

**రాచమడుగు శ్రీనివాసులు**

# పిల్లలకు వీటిని అలవాటు చేద్దాం !

చిన్న పిల్లలన్నాక ముద్దు చేస్తాం.. మారాం చేస్తుంటే మరి మురిపెంగా చూస్తుంటాం.. ఏడిస్తే అక్కున చేర్చుకుంటాం. కానీ అన్ని సమయాల్లోనూ ఇది మంచిది కాదంటున్నారు నిపుణులు.

ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులైతే పిల్లలతో గడిపే సమయం తగ్గుతోంది. దీంతో వాళ్ల అడిగిందల్లా కొనివ్వడం జరుగుతోంది. ఈ క్రమంలోనే వారికి కొన్ని అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్‌లో తల్లిదండ్రులు. స్నేహితులు, బంధువులతో ఎలా మెలగాలనేది వారికి అలవడుతుంది.

**అభ్యర్తన...** మీ పిల్లలకు బంధువులు స్నేహితుల నుంచి తమకు కావల్సిన వస్తువులేవైనా కావాల్సివస్తే వాటిని అభ్యర్థన పూర్వకంగా ప్లేజ్ అనే పదాన్ని వినియోగించి అడగాలని చెప్పాలి. ఈ పదాన్ని ఎప్పుడు. ఎక్కడ ఉపయోగించాలో దాని ప్రాముఖ్యతను వివరించాలి. అలా చెప్పడం వల్ల వారికి ఏ విధంగా మాట్లాడాలో తెలుస్తుంది.

**క్షమాపణ...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజం. అయితే అన్ని వేళలా ఇది శ్రేయస్కరం కాకపోవచ్చు. దీనిని వారికి వివరిస్తూ తప్పు చేసినప్పుడు 'సారీ' చెప్పమనండి. ఇలా చేయడం వల్ల అవతలి వ్యక్తికి తమ పట్ల కలిగే భావనల్ని వివరించాలి. దానివల్ల జరిగే ప్రయోజనాన్ని చెప్పాలి. తప్పు చేశామనే అపరాధ భావన కలిగినప్పుడు క్షమాపణలు చెప్పడం నేర్చుకుంటారు.



**అనుమతి కోరడం..** ఒకరి వస్తువుని తీసుకునే ముందు వారి అనుమతి కోరమని చెప్పండి. ఇలా చెప్పడానికి మీరే వాళ్ల వస్తువులను అనుమతి అడిగి తీసుకుని ఉదాహరణగా చూపించండి. వారికి సులభంగా అర్థమవుతుంది.

**ధన్యవాదాలు..** స్నేహితులు, బంధువుల దగ్గర సాయం తీసుకుంటే వారికి 'థాంక్స్' చెప్పడం అలవాటు చేయండి. మీరు కూడా సాయం పొందినప్పుడు ధన్యవాదాలు తెలపడం మర్చిపోవద్దు.

**మధ్యలో మాట్లాడనివ్వద్దు..** కొంతమంది పిల్లలు పెద్దలు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మాట్లాడుతుంటారు. అలా చేయకూడదని చెప్పాలి. వారైదైనా చెప్పాలంటే పెద్దవాళ్ల సంభాషణ పూర్తయ్యేదాకా ఆగమని చెప్పండి. మరీ ముఖ్యమైన విషయమైతే ఇద్దరికీ సారీ చెప్పి, అప్పుడు తను చెప్పదలచుకున్నది వివరించాలని తెలపండి. ❑



## మోదీ హయాంలో సంక్షేమ పాలన

ఇచ్ఛాపురం, జూలై 10 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నేతృత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో దేశంలో సంక్షేమ పాలన అందుతుందని బిజెపి జిల్లా ఇన్‌చార్జ్ నీలాపు విజయానందరెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూడి తిరుపతిరావు, భిర్లంగి ఉమామహేశ్వరరావు, తవ్వాన ఉమామహేశ్వరి, బర్రి రామ్మూర్తి, ఆశి సత్యం, విశ్వనాథం, కృష్ణవేణి, నీలవేణి, హేమ, శశి, ప్రశాంత్‌కుమార్, మోహన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహంలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు

ఇచ్ఛాపురం, జూలై 10 ప్రభాతవార్త



స్థానిక బెల్లుపడ కాలనీ బిసి బాలుర వసతి గృహంలో ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. జెసిఐ క్లబ్ సౌజన్యంతో 55వేల రూపాయల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్ తహశీల్దార్ టి.మీనాదేవి ప్రారంభజంచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, స్వరూప్‌కుమార్, షన్ముఖరావు, నవీన్‌కుమార్, ఢిల్లేస్, పవన్, ప్రేమ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు

ఇచ్ఛాపురం, జూలై 10 ప్రభాతవార్త



జగన్ ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ధర్మపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ పిట్ట రుక్మిణి, కారంగి మోహనరావు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్, ఎపిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తేలుకుంచిలో జరిగిన సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీచేసిన టీడీపీ కౌన్సిలర్

ఇచ్ఛాపురం, జూలై 10 ప్రభాతవార్త



11వ వార్డు కస్పా గౌడవీధికి చెందిన కిషోర్‌చంద్ర బెహర మృతి చెందారు. ఈ కుటుంబానికి మంజూరైన పది వేల రూపాయల వైఎస్సార్ బీమా తక్షణ పరిహారం కౌన్సిలర్ ఆశి లీలారాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా మేనేజర్ జానకిరామారావు, సచివాలయం అడ్మిన్ షేక్ జీనద్, వెల్ఫేర్ సెక్రటరీ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు త్రాగునీరు ప్రతి సెంటుకు సాగునీరు

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూలై 10 ప్రభాతవార్త



ఈ నియోజకవర్గంలో ప్రతి గడపకు త్రాగునీరు ప్రతి సెంటుకు సాగునీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం బెలమాం గ్రామంలో సుమారు 50లక్షల నిధులతో మరియు లద్దలపేట గ్రామంలో సుమారు 35 లక్షల నిధులతో జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో దేశానికి, రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పీకర్ తమ్మినేని అన్నారు. బెండి గాంధీ, సీపాన మల్లేశ్వరరావు, పాపారావు, తమ్మినేని గురునాధరావు, పూజారి సూర్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగు పడి మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన లోతుగెడ్డ

కొత్తూరు, జూలై 10 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మదనాపురంగ్రామంలో ఇటీవల నాటుబండితో ఇసుక తెస్తూ పిడుగుపాటుకు గురై రెండుపోతులతో పాటు గెల్లంగి గోపాల్ మృతి చెందిన ఘటన పాఠకులకు తెల్సిందే. ఇదే విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నేత కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు సోమవారం తన అనుచరులతో కలిసి మృతుడు గెల్లంకి గోపాల్ కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే మృతుడు గోపాల్ కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యాన్ని ఇవ్వడం విశేషం. కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు వెంటన కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, శేపాన విక్రమ్, మాజీ ఎంపీటీసీ గోవిందరావు, తిరుపతిరావు, గెల్లంగి హేమంత్ తదితరులు ఉన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా రాడ రాజు నియామకం

కొత్తూరు, జూలై 10 ప్రభాతవార్త



కొత్తూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొత్తూరు నందు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నివగాం గ్రామానికి చెందిన రాడ రాజును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్లు కోర్టు వర్గాల ద్వారా తెలిసింది. ఇదే విషయాన్ని న్యాయవాది రాడ రాజును ప్రభాతవార్త అడుగగా కొత్తూరు జూనియర్ సివిల్ జడ్స్ కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా తనకు ఉత్తర్వులు అందిన మాట నిజమేనంటూ ఆయన స్పష్టం చేశారు. అలాగే తనకు ఈ అవకాశం రావడంతో మొదటినుంచి కీలకపాత్ర పోషిస్తూ సహకారం అందించిన పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన మీడియా ద్వారా తెలిపారు.

## గిరిజన గ్రామాల్లోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: నిమ్మక అప్పన్న

కొత్తూరు, జూలై 10 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కారిగూడ పంచాయతీ పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నెలకొని ఉన్న గ్రామ సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు నిమ్మక అప్పన్న అన్నారు. సోమవారం కారిగూడ పంచాయతీ ఎగువ, దిగువ దొడమాను గూడలు, అడ్డాయిగూడ గ్రామ సమస్యలపై స్థానిక లబ్బ సచివాలయ సెక్రటరీకి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మక అప్పన్న మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గూడల్లో ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం గిరిజన సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కారం చూపడం లేదని, ఈ కారణంగా సమస్యలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగి జీవనాధారానికి గండి కొండుతున్నాయని అప్పన్న అన్నారు. కావున తక్షణమే ఎగువ, దిగువ దొండమానుగూడ, అడ్డాయిగూడ గ్రామాల్లో వాన వరదలకి అడ్డుగా వరదగోడ నిర్మాణాలు చేపటాట్లని, అలాగే దిగువ దొండమాను గూడ జంక్షన్ నుంచి ఎగువ దొండమాను గూడ జంక్షన్ నుంచి ఎగువ దొండమానుగూడ సిసిరహదారికి మరమ్మతులు చేపట్టాలని, ఇళ్లు బిల్లులు తక్షణమే చెల్లించాలని, దిగువ దొండమాను గూడలోని వీధిస్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని దిగువ దొండమాను గూడ గ్రామంలో మంచినీళ్ల ట్యాంక్ కోసమై పైపులైన్లు ఏర్పాటు చేయాలని, ఎగువదొండమానుగూడ గ్రాగునీరు ట్యాంకు ఏర్పాటు చేయాలని సెక్రటరీకి కోరారు. కార్యక్రమంలో సవర సురేష్, సవర రవి, సవర మోహనరావు, సవర మహేష్, సవర ఆది, సవర వెంకి తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి

పాతపట్నం, జూలై 10 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని మూడు సచివాలయాలకుచెందిన వాలంటీర్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకు వినతిపత్రం అందజేశారు. పవన్‌కళ్యాణ్ వెంటనే వాలంటీర్లందరికీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



## విశ్వేశ్వరరావు ప్రతిభకు ప్రశంసలు

### గణితంలో ప్రత్యేక ప్రదర్శన -కొల్లివలస గురుకుల ప్రిన్సిపాల్ అభినందనలు

బూర్జ, జూలై10 ప్రభాతవార్త

మండలంలోని కొల్లివలస గురుకుల కళాశాల గణితం ఉపాధ్యాయుడు జయంతి విశ్వేశ్వరరావు గణితంలో ప్రదర్శించిన ప్రతిభకు ప్రశంసల వెల్లువ. ఈ నెల 7, 8 తేదీల్లో సిఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ఐఐఎస్ఇఆర్ ప్యూన్‌లో జరిగిన 5టీ హెచ్ సిటీఐఎస్ సమావేశంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన 44 అంశాలలో పికిటి గణితంపై ప్రత్యేకంగా ప్రదర్శనను నిర్వహించారు. ఈ గణిత ప్రదర్శన ఎంపిక కావడంతో నిర్వాహకులు ఆహ్వానితులు ప్రశంసాపత్రంతో అభినందించారు. ఈ సమావేశంలో ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల సంస్థ జాయింట్ సెక్రటరీ ఎన్.సంజీవరావు, చంద్రప్రకాష్ పాల్గొన్నారు. కొల్లివలస గురుకుల ప్రిన్సిపాల్ నూక రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రతిభ కనబర్చిన విశ్వేశ్వరరావుని అభినందించారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉండాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

## నాలుగు మండలాల నాయకులతో చర్చా సమావేశం

నందిగాం, జూలై 10 ప్రభాతవార్త



టెక్కలి బిజెపి కార్యాలయంలో నూతన రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుపాటి పురందేశ్వరి 13వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా టెక్కలి నియోజకవర్గంలో నాలుగు మండలాల నాయకులతో చర్చా సమావేశం బిజెపి టెక్కలి నియోజకవర్గం నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ నిర్వహించారు. సమావేశంలో నాగేశ్వరరావు, యుగంధర్, జగ్గారావు, డోల కృష్ణ, తమిరి వైకుంఠరావు, మెట్ట అప్పలనాయుడు, మూల వెంకటరావు పాల్గొన్నారు.

## అతివలు చేసిన అంతిమయాత్ర

పలాస, జూలై 10 ప్రభాతవార్త



ఓ అనాథ పార్థివ దేహానికి మహిళలే అంతిమ యాత్ర చేపట్టిన ఘటన శ్రీకాకుళం జిల్లా పలాసలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పలాసలో గల లలిత అనాథ మరియు వృద్ధాశ్రమంలో ఓ అనాథ వృద్ధుడు మృతి చెందాడు. అయితే మృతదేహాన్ని పాడి కట్టి మోసేందుకు ఆ నలుగురు పురుషులు లేని కారణంగా ఆశ్రమంలో పని చేస్తున్న అతివలే ముందుకొచ్చి అంతిమయాత్ర గావించారు. అన్నింటా ముందుంటాం మేమేమి తక్కువ కాదన్నట్లు మహిళామణులు పాడి మోసిన ఘటన పట్టణంలో పలువురిని ఆశ్చర్యపర్చింది. ఇది చూసిన పలువురు ఆడవాళ్లు మీకు జోహార్లు అని అంటున్నారు.



## పలాసలో దాహం కేకలు

పలాస, జూలై 10 ప్రభాతవార్త

పలాస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కూడా ప్రజలు మంచినీటి కోసం కిటకిటలాడుతున్న విషయం తెల్సిందే. ఈ మధ్యకాలంలో మంచి నీరు అందక పలు వార్డుల ప్రజలు వార్డు కౌన్సిలర్లును, అధికారులను వేడుకుని అలసిపోవడమే తప్పా అధికారులు చలించడం లేదని పలువురు వాపోతున్నారు. అయితే అదే క్రమంలో తాగునీరు అందివ్వడం లేదని పలాస బత్తులవీధి, రాజాం కాలనీ మహిళలు, పలాస మున్సిపల్ కార్యాలయంనకు చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అధికారులు మమ్మల్ని మనుషులుగా గుర్తించడం లేదని ఈ సంవత్సరం నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న విషయం ముందుగానే తెలిసినప్పటికి ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఈ రోజు త్రాగడానికి మంచినీటి కోసం కటకటాలాడాల్సిన పరిస్థితి మాకు దాపురించిందని తీవ్రంగా దుయ్యబట్టారు. వెంటనే తగు చర్యలు తీసుకుని మాకు మంచినీటిని సకాలంలో అందివ్వాలని లేకపోతే తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు.

## నారాయణపురంలో జగనన్న సురక్ష

మందస, జూలై 10 ప్రభాతవార్త



మండలం నారాయణపురం పంచాయతీలో మంత్రి డాక్టర్ అప్పలరాజు నిర్ణయం మేరకు సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ఎంపీపీ డొక్కరి దానయ్య అధికారులతో కలిసి పాల్గొనడం చాలా గర్వంగా ఉంది. నిస్వార్థంగా నిజాయితీగా గత నాలుగేళ్ల సిఎం జగనన్న సంక్షేమ పాలనలో 90శాతం అర్హులైన వారికి పథకాలను టీబిటి ద్వారా బటన్ నొక్కి ఇప్పటి వరకు అందించడం జరుగుతుంది. సాంకేతిక కారణాలతో ఇబ్బంది పడుతున్న అర్హులైన 10శాతం వారికి సంక్షేమ పథకాలు రాని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయంలో మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సమక్షంలో బహిరంగ మీటింగ్ చేసి 11 రకాలైన సర్టిఫికేట్‌లను ఇవ్వడం చాలా గర్వంగా ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలరావు, ఎంపీటీసీ గొరకల కేశవరావు, ఉపసర్పంచ్ మడియా శ్రీరాములు, డిటి, మండల యువజన అధ్యక్షుడు మడియా రామకృష్ణ, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అంబుగాం శివాలయంలో రుద్రాభిషేకం

మందస, జూలై 10 ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన అంబుగాం శివాలయంలో శివునికి రుద్రాభిషేకం ప్రధానార్చకులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తెల్లవారుజామున భక్తులు పూలదండలతో శివున్ని దర్శించుకుని రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు, యువకులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్లు నిరసన

పలాస, జూలై 10 ప్రభాతవార్త

గ్రామ, వార్డు వలంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేసిన నీచమైన వ్యాఖ్యలను ఖండిస్తూ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న వాలంటీర్లు. అందులో భాగంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో సచివాలయ వాలంటీర్లు రొడ్డెక్కారు. కాశీబుగ్గలో గల గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న గ్రామ, వార్డు వాలంటీర్లు నిరసన తెలిపారు. రాజకీయం చేసుకోవాలంటే చేసుకోవాలని అంతేగాని కోవిడ్ లాంటి సమయంలో సైతం నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న మాపై బురద చల్లి అవహేళన చేయడం మంచిది కాదని, పవన్‌కళ్యాణ్ వెంటనే చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని పలువురు వాలంటీర్లు డిమాండ్ చేశారు. అనంతరం పవన్‌కళ్యాణ్ డౌన్‌డౌన్ అంటూ ర్యాలీ నిర్వహించారు.

## జగనన్న సురక్షతో సత్వరమే ఉచిత సేవలు

ఆమదాలవలస, జూలై 10 ప్రభాతవార్త



జగనన్న సురక్షతో సత్వరమే 11 రకాల ఉచిత సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. సోమవారం చీమలవలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువు చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం జగన్ అందుబాటులోకి తీసుకు వచ్చారని,సచివాలయ పరిధిలో 11 రకాల సేవలు ఉచితంగా ప్రజలకు వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చిరంజీవినాగ్ అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాలు సంబంధించిన సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ వంటి పలు రకాలైన ధృవీకరణపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్పెషలాఫీసర్ కాలేశ్వరరావు, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, పంచాయతీ కార్యదర్శి పప్పల రాము, నాయకులు, ఎంపీటిసి ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, ఎన్ని రామచంద్రరావు, గురుగుబెల్లి చలపతిరావు, పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే

### టెక్కలి ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి

సంతబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త



నవరత్నాలు ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలు శతశాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలో నౌపడ సచివాలయం వద్ద సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ముంగిటకు అధికారులు వచ్చి సమస్యలు పరిష్కారం చేసేందుకు చక్కని వేదిక జగనన్న సురక్ష అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. నౌపడ సర్పంచ్ పిలక బృందాదేవి రవికుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, మండల ప్రత్యేకాధికారి పి.వి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ప్రేమలీల, తహశీల్దార్ చలమయ్య, ఎంపీటీసీ బచ్చల సుధాకర్, పీరుపల్లి రాజా, ఉపసర్పంచ్ వాడరేవు రవికుమార్, మోడీ భాస్కర్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## రాణ,చల్లవానిపేటలలో జగనన్న సురక్ష గ్రామసభలు

జలుమూరు, జూలై 10 ప్రభాతవార్త

మండలంలోని రాణ, చల్లవానిపేట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష గ్రామసభలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వానగోపి తెలిపారు. రాణ టీంకు ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు చల్లవానిపేట టీమ్‌కు ఎమ్మార్వో బి.సత్యం ప్రాతినిధ్యం నిర్వహిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ అవకాశములను అందరు వినియోగించుకోవాలని తెలిపారు.

## ఢిల్లేసు కుటుంబానికి నర్తు, విజయమ్మ పరామర్శ

కవిటి, జూలై 10 ప్రభాతవార్త

మండలం సిహెచ్ కపాసుకుద్ది గ్రామానికి చెందిన బడే ఢిల్లేసు అనే మత్స్యకారుడు ఆదివారం వేకువజామున మత్స్య వేట చేస్తూ అలల తాకిడికి గురై బోటు బోల్తా పడిన సంఘటనలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయమ్మ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ మత్స్యకార కుటుంబానికి భరోసాగా నిలుస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ విజయమ్మతో పాటు నర్తు రామారావు భరోసా ఇచ్చారు.

### ఢిల్లేసు కుటుంబానికి నర్తు ఆర్థికసహాయం

మృతుడు బడే ఢిల్లేసు కుటుంబానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు 5వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు. ఈయనతో పాటు స్థానిక ఎంపీపీ కడియాల పద్మప్రకాష్, స్థానిక సర్పంచ్ వాసుపల్లి దమయంతి భీమసేన్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములతో పాటు పలువురు వైసీపీ నేతలు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## విద్యుత్‌కు అంతరాయం

మెళియాపుట్టి, జూలై 10 ప్రభాతవార్త

సోమవారం 11 కెవి తిడ్డిమి ఫీడర్ మీద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, జలగలింగపురం నుంచి జంతూరు వరకు ఎలక్ట్రికల్ లైన్ కింద గల చెట్లును తొలగించుట జరుగుతుందని, కావున ఈ లైన్‌లో గల గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని మెళియాపుట్టి విద్యుత్‌శాఖ ఎఇ కోరారు.

## ఆక్రమణ తొలగించి మంచినీటికి సౌకర్యం కల్పించండి

### తహశీల్దార్ హైమావతిని వేడుకున్న ఎన్‌ఎంపురం గ్రామస్తులు

కంచిలి, జూలై 10 ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం పంచాయతీ నరసముకుందపురం గ్రామంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామస్తులు ఉపయోగిస్తున్న బావికి అడ్డంగా గేటు వేసి ఆక్రమించారని నూతికి వెళ్లకుండా ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని దీంతో సదరు వ్యక్తి ఆక్రమణలు తొలగించి గ్రామానికి మంచినీరు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులంతా సోమవారం గ్రామం వద్ద గల బావి వద్ద నిరసన గళం ఎత్తారు. సుమారు 50 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామస్తుల కోరిక మేరకు మూడు సెంట్లు స్థలంను ఉచితంగా ఇచ్చారని ఆ స్థలంలో మరో వ్యక్తి గ్రామస్తులకు సౌకర్యార్థం మంచినీటి బావిని తవ్వితే అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తప్పుడు పత్రాలతో ఆక్రమించి అడ్డంగా గేటు వేయడంతో బావికి వెళ్లకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై కంచిలి తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడంతో సోమవారం పరిశీలనకు వచ్చిన హైమావతి సర్వేయర్ నాగేశ్వరరావులు తాత్కాలికంగా గ్రామస్తులు నీరు తీసుకునేందుకు ఏర్పాటు చేశారు. అయితే గ్రామస్తులంతా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి ఆక్రమణలు తొలగించాలని కోరారు.

## న్యాయం కోసం నిరాహారదీక్ష చేపట్టిన సొండి కులస్తులు

కంచిలి, జూలై 10 ప్రభాతవార్త

కంచిలి మండలం మఠం సరియాపల్లి గ్రామంలో సొండికులస్తులు సంఘ భవనం కోసం న్యాయపోరాటం చేశారు. స్థానిక సొండివీధిలో సొండి కులస్తులు నిర్మించుకున్న సంఘ భవనానికి అదే గ్రామానికి చెందిన వ్యక్తి తమ ఇంటి ఎదురుగా సొండి భవనాన్ని తొలగించాలని అనేక ఫిర్యాదులు ఉన్నతాధికారులకు చేయడంతో గ్రామంలో గల 63 సొండి కుటుంబాలు పంచాయతీ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేపట్టాయి. ఎమ్మెల్యే నిధులు, పంచాయతీ నిధులతో తమ భూమిలో భవనం నిర్మిస్తే భవనానికి ఎదురుగా గల వ్యక్తి తమ స్థలమంటూ సొండికుల భవనాన్ని తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సొండికుల సభ్యులు నల్లాన లక్ష్మినారాయణ, నల్లాన భాస్కరరావు, నల్లాన కృష్ణారావు, నల్లాన వెంకటరమణ, నల్లాన ధర్మారావు, నల్లాన నాగేశ్వరరావు, నల్లాన ఢిల్లీరావు, నల్లాన హరిబందు, రత్నాల ఈశ్వరరావు, నల్లాన లోకనాథం, నల్లాన పాపారావు, నల్లాన రామారావు తదితరులు సొండి కులం మహిళలతో కలిసి దీక్ష చేపట్టడంతో విషయం తెలుసుకున్న తహశీల్దార్ హైమావతి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి వారి వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమింపజేశారు.

## సచివాలయమా పార్కింగ్ స్థలమా

కంచిలి, జూలై10 ప్రభాతవార్త

ఎంఎస్‌పల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గల సచివాలయం వద్ద సచివాలయం సిబ్బంది సచివాలయం కార్యాలయంకు వెళ్లేందుకు అడ్డంగా ద్విచక్రవాహనాలు నిలపడంతో ఇది సచివాలయమా, పార్కింగ్ స్థలమా అని చర్చించుకున్నారు. ప్రతిరోజు సిబ్బంది సచివాలయంకు అడ్డంగా తమ ద్విచక్ర వాహనాలు నిలపడంతో సమస్యలు కోసం వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వహనాలు ఉంచేందుకు చాలా మేరకు పార్కింగ్ స్థలం ఉన్నప్పటికి సచివాలయంకు వెళ్లే దారిలో ఉంచడంతో పలువురు దీనిపై విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సచివాలయంకు వెళ్లే దారిలో వాహనాలు నిలపకుండా ఉండేలా చూడాలని కోరారు.

## అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త

అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. సోమవారం మండలం శ్రీజగన్నాధపురంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రుసుం లేకుండా 11 రకాల వివిధ ధృవపత్రాలు ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారమవుతున్నప్పటికి పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి మరింత మంచి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పలువురు లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి నూక శైలజ సత్యరాజు, ఎంపీటీసీ సింగూరు కళ్యాణి, వాసు, ఉపసర్పంచ్ అన్నెపు భాస్కరరావు, ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఎంఈఓ ఎల్వి ప్రతాప్, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపినాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సూర్యనారాయణ పిల్లల కోసం రూ.20వేలు సహాయం

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త

మండలం తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామానికి చెందిన 18 నెలల చిన్నారి దేవాన్స్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెల్సిందే. చిన్నారి కుటుంబ సభ్యులకు సంతబొమ్మాళి మండలం కాపుగోదాయివలస గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ యువజన సేవా సంఘం పిల్లల కోసం 20వేల రూపాయలు సహాయం చేశారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త

మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన బి.అప్పయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులకు ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావులు సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుమార్తె పంకు లక్ష్మి కొత్తపల్లి ఎంపీటీసీగా వ్యవహరిస్తున్నారు. ఈపరామర్శలో వీరితో పాటు సర్పంచ్ బెలమర మహేష్, పంకు రాము, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు 50 స్టీల్ ప్లేట్లు వితరణ

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు ఎత్తురాళ్లపాడు గ్రామానికిచెందిన టీడీపీ కార్యకర్త కోట సంతోష్‌కుమార్ 50 స్టీలు ప్లేట్లు టీడీపీ కార్యాలయానికి అందజేశారు. ఈసందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి మహోత్సవాల్లో భక్తులకు అన్నప్రసాదం

పాతపట్నం, జూలై 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు అషాడ మాస శాకాంబరి మహోత్సవాల్లో భాగంగా పాతపట్నం గ్రామంలో కొలువై ఉన్న నీలమణిదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరిట రెడ్డి శాంతి పేరున ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి జగనన్న సురక్ష ద్వారా సహాయం చేయాలి

హిరమండలం, జూలై 10 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని ఎంపీడీఓ బి.శైలజ, ఎంఎల్ఓ సిహెచ్ రాజా అన్నారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెఎస్‌సి కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన హిరమండలం 1, 2, 3 సచివాలయాల్లో సచివాలయ కన్వీనర్‌లు, గ్రామ వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బందితో జగనన్న సురక్షపై ఒక్కరోజు శిక్షణ అవగాహన కార్యక్రమం వెలుగు కార్యాలయంలో, హిరమండలం 3వ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని 18వ తేదీన ఆయా సచివాలయాల పరిధుల్లో సర్టిఫికేట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సచివాలయస ఇబ్బంది, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు శుత్రువు ఇంటికైనా సమన్వయంతో వెళ్లి సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. సిఎం జగనన్న ప్రజాప్రతినిధులను నమ్మలేదని గ్రామ వాలంటీర్లును సచివాలయ సిబ్బందినే నమ్మారని ప్రతి ఇంటి వద్ద కనీసం 30నిమిషాలు వారి కష్టసుఖాలు తెలుసుకుని రావాలని తెలిపారు. పని చేయలేము అన్న గ్రామ వాలంటీర్లు రాజీనామా చేయవచ్చని ఎంఎల్ఓ రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవుదల సుందరమ్మ, పోలయ్య, ఉపసర్పంచ్ వి.బాలరాజు, ఈవోఎ నర్సింగరావు, వై.ప్రసాదరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

11-7Pg10:Layout 1 7/11/23 12:23 AM Page 1





## యాషెస్ 2023: ధోనీ రికార్డు బద్దలు కొట్టిన బెన్ స్టోక్స్!

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి విజయం సాధించింది. హెడింగ్లే వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 2 ,1 తగ్గింది. ఇదే జోరు కొనసాగించి నాలుగో టెస్టులో కూడా గెలవాలని ఇంగ్లండ్ అనుకుంటోంది. మూడో టెస్టు విజయంతో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ రికార్డును బద్దలుకొట్టాడు. హెడింగ్లేటెస్టులో ఇంగ్లండ్ 251 పరుగుల టార్గెట్‌ను కేవలం 50 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. దీంతో అత్యధిక సార్లు 250 స్కోర్లను ఛేజ్ చేసిన జట్టు కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ రికార్డు సృష్టించాడు. స్టోక్స్ కెప్టెన్సీలో ఇలా 250 స్కోరును ఛేజ్ చేయడం ఇంగ్లండ్‌కు ఇది అయిదో సారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్‌ధోనీ పేరిట ఉండేది. ధోనీ హయాంలో భారత జట్టు నాలుగు సార్లు 250 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ అయిదు వికెట్లతో చెలరేగాడు. ఒకానొక సమయంలో ఇంగ్లండ్ ఈ మ్యాచ్ గెలవడం అసాధ్యంగా కనిపించింది. అయితే యువ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అరుదైన ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన అతను ఈ క్రమంలో అత్యంత తక్కువ బంతుల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు క్రిస్‌వోక్స్ కూడా రాణించాడు. ఇక మార్క్‌వుడ్ కేవలం 8 బంతుల్లోనే 16 పరుగులతో అజేయంగా నిలిచాడు. బంతితో కూడా అతను చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసుకున్న అతను రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# కెకెఆర్ సంచలన నిర్ణయం

ఆట



## ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ 2023 సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారిపట్టడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆగ్రహంగా ఉంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసిన కెకెఆర్ 12 పాయింట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రింకూసింగ్ సెన్సేషనల్ బ్యాటింగ్ మినహా కెకెఆర్ అభిమానులకు సంతోషాన్నిచ్చే అంశం ఒక్కటి కూడా లేదు. కెప్టెన్‌గా నితీశ్ పర్వాలేదనిపించినా స్టార్ ఆటగాళ్ల వైఫల్యం జట్టు ఓటములకు కారణమైంది. ముఖ్యంగా ఆండ్రీరస్సెల్, సునీల్ నరైన్, ఉమేశ్‌యాదవ్, లాకీ ఫెర్గూసన్, లిటన్‌దాస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయారు. దాంతో కోల్‌కతా తరచూ టీమ్ కాంబినేషన్‌ను మార్చింది. యువ ఆటగాళ్లు నారయణ్‌జగదీషన్, మన్‌దీప్ సింగ్‌లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు ముగ్గురు భారత ఆటగాళ్లపై వేటు వేసేందుకు కెకెఆర్ సిద్ధమయింది. వెన్నుగాయంతో ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఇంకా కోలుకోకపోవడంతో అతన్ని వేలంలోకి వదిలేయాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో భారత ప్లేయర్‌ను తీసుకోవాలనుకుంటోంది. ఐపిఎల్ 2024 సీజన్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటే మాత్రమే అతన్ని కొనసాగించనుంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో మన్‌దీప్ సింగ్ దారుణంగా విఫలమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో తుది జట్టు నుంచి మన్‌దీప్ సింగ్‌ను కెకెఆర్ తప్పించింది. ఈ యేడాది డిసెంబర్‌లో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలానికి ముందు అతన్ని కెకెఆర్ వదిలేసే అవకాశం ఉంది. నారయణ్‌జగదీషన్ దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జగదీషన్ ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులే మాత్రమే చేశాడు. అత్యధిక స్కోర్ 36 మాత్రమే. ఓపెనర్‌గా ఒక్క ఇన్నింగ్స్ కూడా సరిగ్గా ఆడని జగదీషన్‌ను వదులుకునేందుకు కెకెఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వదిలేసుకునే ఆటగాళ్లతో కెకెఆర్ ఓ జాబితాను సిద్ధం చేసుకుంది.



## రోహిత్ ఒక్కడినే విమర్శించడం అన్యాయం: హార్భజన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి రోహిత్ శర్మ ఒక్కడినే బాధ్యుడిని చేస్తూ విమర్శలు గుప్పించడం సరికాదని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ అనేది టీమ్ గేమ్ అని, ఒక్కడి ప్రదర్శనతో ఫలితం రాదని తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యంతోనే టీమిండియా ఓటమిపాలైందని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌తోపాటు ఇతర మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన హర్భజన్‌సింగ్ వాటిని తప్పుబట్టాడు. మరో మూడు నెలల్లో వన్డే ప్రపంచకప్ ఉన్నందున బిసిసిఐ రోహిత్‌కు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాల్సిన అవసరముందని హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. అప్పుడే కెప్టెన్‌గా అతను సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలడని హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. భారత జట్టుతో పాటు ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ రోహిత్ శర్మను ఎంతో గౌరవిస్తారని హర్భజన్‌సింగ్ గుర్తు చేశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలు చూస్తున్నా. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట. ఒక్క ఆటగాడి ప్రదర్శనతో ఫలితాలు రావు. ఏ ఒక్క ఆటగాడో జట్టును ఉన్నతస్థాయిలో నిలబెట్టలేడు. డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా బాగా రాణించలేదు. ఆ ప్రదర్శన గురించి మాట్లాడి ముందుకు సాగాలి. అంతేకానీ ఒక్క రోహిత్‌నే విమర్శించడం అన్యాయం. రోహిత్ మళ్లీ రాణిస్తాడు. బిసిసిఐ తన కెప్టెన్లందరికి ఏ విధంగానైనా మద్దతుగా నిలిచిందో రోహిత్‌కు కూడా అదే విధంగా అండగా నిలవాలి అని హర్భజన్‌సింగ్ బిసిసిఐకి రిక్వెస్ట్ చేశాడు.

## ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్ రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్‌గా గుర్తింపు సాధించిన భారత క్రికెటర్ రవీంద్ర జడేజా. మైదానంలో చురుగ్గా ఫీల్డింగ్ చేయడమే కాకుండా ఆల్‌రౌండర్‌గాను జడేజాకు



పేరుంది. కష్టకాలంలో భారత జట్టును ఓటమి అంచుల నుంచి అతడు గట్టెక్కించిన సందర్భాలు క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. జడేజా ఫీల్డింగ్‌కు సంబంధించిన కొన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఐసిసి ఓ వీడియోను షేర్ చేసింది.



## లక్నో సూపర్‌జెయింట్స్ హెడ్‌కోచ్‌గా ఆసీస్ మాజీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఆ జట్టు తమ హెడ్‌కోచ్‌ను మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెచ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ కాంట్రాక్ట్ 2023 సీజన్‌తోనే ముగియడంతో ఆ జట్టు కొత్త కోచ్ అన్వేషణలో పడింది. ఈ పదవి కోసం ఎల్ఎస్‌జి మేనేజ్‌మెంట్ ఆసీస్ మాజీ హెడ్ కోచ్, ఆ జట్టు మాజీ ఓపెనర్ జస్టిన్ లాంగర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై లాంగర్ కాని, ఎల్ఎస్‌జి యాజమాన్యం కాని ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, ఇరు వర్గాల మధ్య మంతనాలు జరుగుతున్నట్లు క్రికెట్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే వచ్చే సీజన్ నుంచి ఎల్ఎస్‌జి హెడ్‌కోచ్‌గా లాంగర్ వ్యవహరించే అవకాశం ఉంది. 52 ఏళ్ల జస్టిన్ లాంగర్ ఆసీస్‌ను 2021 టి20 వరల్డ్‌కప్ విజేతగా, బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌ను మూడుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఇదిలా ఉంటే కెఎల్ రాహుల్, కృనాల్‌పాండ్యాల నేతృత్వంలో, ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఎల్ఎస్‌జి గత రెండు సీజన్లలో ఓ మోస్తరు ప్రదర్శనలతో పర్వాలేదనిపించింది. ఈ రెండు సీజన్లలో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. వ్యాపార దిగ్గజం సంజీవ్ గోయెంకా కొనుగోలు చేసిన ఎల్ఎస్‌జి ఫ్రాంఛైజీకి టీమిండియా మాజీ ఓపెనర్‌గౌతమ్ గంభీర్ మెంటార్‌గా, మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, జాంటీరోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా, విజయ్ దాహియా అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.

## చైనా ఆటగాడికి చుక్కలు చూపించిన లక్ష్యసేన్

### కెనడా ఓపెన్ టైటిల్ సొంతం



**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ సంచలనం, కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ లక్ష్యసేన్ మరోసారి అదరగొట్టాడు. కెనడా ఓపెన్ పురు =షుల సింగిల్స్ ఫైనల్‌లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ , చైనాకు చెందిన షై ఫెంగ్‌పై విజయం సాధించాడు. 21,18, 22,20 తేడాతో వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసి టైటిల్ సాధించాడు. లక్ష్యసేన్‌కు ఇది రెండో బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టైటిల్. ప్రపంచ 19వ ర్యాంకర్‌గా ఉన్న లక్ష్యసేన్ ప్రపంచ 10 వ ర్యాంకులో ఉన్న షై ఫెంగ్‌పై అసాధారణ ఆటతీరుతో కెనడా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతడిపై 4,2గా ఉన్న రికార్డును ఈ మ్యాచ్‌లో గెలిచి 5,2గా మార్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు షై ఫెంగ్‌తో ఆరుసార్లు తలపడ్డ లక్ష్యసేన్ 4 సార్లు పై చేయి సాధించాడు. ఈ మ్యాచ్ విజయంతో ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. 21 యేళ్ల లక్ష్యసేన్‌కు 2023లో ఇదే తొలి టైటిల్ కావడం గమనార్హం. జనవరి 2022లో ఇండియా ఓపెన్ గెలిచిన తర్వాత లక్ష్యసేన్ గెలిచిన రెండో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇదే కావడం విశేషం. తీవ్ర ఒత్తిడిలోనూ లక్ష్యసేన్ అద్భుతంగా రాణించాడు. ఫైనల్‌లో అసాధారణ ఆటతీరుతో సత్తా చాటాడు. ఈ టోర్నీ అసాంతం లక్ష్యసేన్ అద్భుత ఆట తీరును కనబర్చాడు. టోర్నీ ప్రారంభంలోనే నాలుగవ ర్యాంకర్ ఆటగాడు కున్లావుడ్ విటిడ్‌సర్న్‌ను ఓడించి తానేంటో నిరూపించుకున్నాడు. సెమీఫైనల్‌లో నాలుగో సీడ్ జపాన్‌కు చెందిన నిషిమొటోను చిత్తు చేశాడు. వరుస సెట్లలో 21,17, 21, 14తో ఓడించాడు. కేవలం 44 నిమిషాల్లోనే మట్టికరిపించాడు.

## మెటా థ్రెడ్స్ సరికొత్త రికార్డు!

**వాషింగ్టన్, జులై 10:** థ్రెడ్స్ యాప్ సరికొత్త సంచలనం సృష్టించింది. ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా లాంచ్ చేసిన వారంరోజుల్లోపే ఈ యాప్ 100 మిలియన్ల యూజర్లు దాటినట్ల పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి 100 మిలియన్ యూజర్లను దాటింది. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ యాప్‌కు లింక్ చేస్తూ థ్రెడ్స్ అనే యాప్‌ను యూజర్లకు అందించారు. యూరోపియన్ యూనియన్ మినహాయించి 100కిపైగా దేశాల యూజర్లు ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అలా ఈ యాప్ లాంచ్ అయ్యిందో లేదో తొలి రెండు గంటల్లోనే 20 లక్షల మంది ఖాతాలు తెరవగా, 4 గంటల్లో ఆ సంఖ్య 50 లక్షలకు చేరింది. రోజులు గడిచే కొద్దీ యూజర్ల సంఖ్య రాకెట్ వేగంతో దూసుకెళ్తుంది. యూజర్లు అంతకంతకూ పెరగడానికి ముఖ్య కారణం ఇన్‌స్టాగ్రామ్‌కు థ్రెడ్స్‌ను జత చేయడమే. ఇన్‌స్టా నెలవారీ 2.35 బిలియన్లకు పైగా యాక్టీవ్ యూజర్లు ఉన్నారు. వారే థ్రెడ్స్ యాప్‌నూ ఉపయోగించేందుకు మక్కువ చూపుతున్నారు. థ్రెడ్స్ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఇంటిగ్రేషన్ చేసి ఉంది. ఇక్కడే యూజర్లకు సమస్యలు తలెత్తుతున్నాయి. థ్రెడ్స్‌కు లాగిన్ అవ్వాలంటే ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేయాల్సి వస్తుంది. దానికి పరిష్కారం చూపేందుకు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ప్లాట్‌ఫారమ్‌లో వారి ప్రొఫైల్, పోస్ట్‌లను హైడ్ చేసి థ్రెడ్ అకౌంట్‌లను డీయాక్టివేట్ చేసుకోవచ్చు.



# ఈ వారం మార్కెట్లోకి నాలుగు ఐపిఒలు

**ముంబై, జులై 10:** ఈ వారం భారతీయ స్టాక్ మార్కెట్ చాలా బిజీగా ఉండనుంది. ఈ వారంలో నాలుగు ప్రారంభ పబ్లిక్ ఆఫర్లు రానుండగా, మరో ఐదు రోజుల్లో ఆరు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కానున్నాయి. ఈ వారం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ మాత్రమే మెయిన్‌బోర్డ్ ఆఫర్‌గా రానుంది. ఈ ఐపిఒ జులై 12 ప్రారంభమై 14న ముగుస్తుంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు షేర్ ప్రైస్ బాండ్ రూ.23 నుంచి రూ.25గా ఉంది. సంస్థాగత కొనుగోలు దారుల కోసం దాని యాంకర్ బుకింగ్ జులై 11న ఒక రోజు పాటు తెరవనుంది. ఐపిఒలో 75శాతం క్యూఐబిలకు, 15 శాతం, 10 శాతం రిటైల్ పెట్టుబడిదారులకు రిజర్వ్ చేశారు. భవిష్యత్తు కోసం మూలధనాన్ని సమీకరించడానికి ఐపిఒ ప్రారంభించాలని నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన మూడు ఐపిఒలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇలు) కంపెనీలకు చెందినవి. జులై 7న యాంకర్ బుక్ ద్వారా రూ.6 కోట్లకుపైగా సేకరించిన తర్వాత, పాలిమర్ ఆధారిత ప్రొఫైల్ తయారీదారు కాకా ఇండస్ట్రీస్ ఆఫర్ జులై 10న బిడ్డింగ్‌కు తెరవనుంది. ఒక్కో షేరుకు రూ.55-58 ధరతో రూ.21.23 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ జులై 12న ముగుస్తుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ప్రొవైడర్ అహాసోలార్ టెక్నాలజీస్ కంపెనీ రూ.12.85 కోట్ల ఐపిఒ కూడా జులై 10న ప్రారంభం కానుంది. దీని ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.157గా నిర్ణయించారు. స్టాఫింగ్, అవుట్‌సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ కేర్ ఐపిఒ జులై 14న ఓపెన్ కానుంది. 30.86 లక్షల షేర్లతో ఐపిఒ ఇష్యూ ధరను ఇంకా నిర్ణయించలేదు. కోల్‌కతాకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ సెన్‌కో గోల్డ్ జులై 14న లిస్ట్ కానుంది. ఇది గ్రే మార్కెట్‌లో షేరుకు చివరి ఇష్యూ ధర రూ.317కి 35శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది.




## ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.22వేల కోట్లు



**ముంబై, జులై 10:** అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీల్లో భారీగా పెట్టుబడులను కొనసాగించారు. ఈ నెల మొదటి వారంలో దాదాపు రూ.22వేల కోట్ల విలువైన నిధులను విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) పెట్టుబడి పెట్టారు. గత కొన్ని వారాలుగా దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, ఇతర మార్కెట్ల కంటే భారత ఈక్విటీలపై విశ్వాసం పెరగడంతో ఎఫ్‌పిఐలు పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. ఇటీవల భారత షేర్ మార్కెట్ల రికార్డు ర్యాలీకి ఎఫ్‌పిఐలు కీలక మద్దతు ఇచ్చారు. ఇదే ధోరణి కొనసాగితే జులై నెలలో అత్యధికంగా విదేశీ నిధులు రావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతకుముందు మేలో రూ.43,838 కోట్లు, జూన్‌లో రూ.47,148 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఎఫ్‌పిఐలు పెట్టవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. ఇటీవల అమెరికా ఫెడ్ మరోసారి కీలక రేట్లనుపెంచనుందనే సంకేతాలమధ్య రానున్న రోజుల్లో నిధుల ఉపసంహరణకు మొగ్గు చూపవచ్చని కూడా కోటక్ సెక్యూరిటీస్ తెలిపింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ప్రస్తుత నెలలో 7వ తేదీ వరకు ఎఫ్‌పిఐలు మొత్తం రూ.21,944 కోట్ల విలువైన భారతీయ షేర్లను కొన్నారు.

## సైయంట్ లిస్టింగ్ ఖుష్

**ముంబై, జులై 10:** సైయంట్ డిఎల్ఎం షేర్లు సోమవారం దలాల్ స్ట్రీట్‌లో ప్రీమియంలో లిస్టయ్యాయి. సైయంట్ డిఎంఎం కంపెనీ ఒక్కో షేరు రూ.403 వద్ద లిస్టయింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాని ఇష్యూ ధర ఒక్కొక్కటి రూ.265తో పోలిస్తే 52శాతం ప్రీమియంతో లిస్టయింది. బిఎస్ఇలో షేరు 51శాతం ప్రీమియంతో రూ.401 లిస్టయింది. లిస్టింగ్‌కు ముందు సైయంట్ డిఎల్ఎం షేర్లు గ్రే మార్కెట్‌లో ఒక్కో షేరుకు రూ.160-165 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది ఇష్యూ ధర రూ.265 కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ ఈ ఐపిఒ పెట్టుబడి దారుల మొదటి రోజు భారీగా రాబడి ఇచ్చింది. ఈ ఐపిఒ 71.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జూన్ 27-30 మధ్య ఒక్కో షేరు ధర రూ.250-265 మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్ల కోసం రిజర్వుఅయిన కోటా 95.87 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌ల పోర్షన్ 47.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటాయింపు 52.17 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోసం 2.60 రెట్లు మాత్రమే బుక్ అయింది. ఈ కంపెనీని 1993లో స్థాపించారు. సైయంట్ డిఎల్ఎం ఎలక్ట్రానిక్ తయారీ సేవలను బిల్డ్ టు ప్రింట్, బిల్డ్ టు స్పెసిఫికేషన్ సేవలతో సహా ఉత్పత్తి రూపకల్పన, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సౌకర్యవంతమైన తయారీ సేవలను అందిస్తుంది.




## 'ఫెడిలిటీ'కి సెబి రూ.కోటి జరిమానా

**ముంబై, జులై 10:** కేపిటల్ మార్కెట్స్ నియంత్రణ సంస్థ సెబి మార్కెట్లో జరిగే దాదాపు అన్ని అవకతవకలను డేగకన్నుతో పరిశీలిస్తూ ఉంటుంది. ఏవైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే, భారీగా జరిమానాలు విధిస్తుంది. మరికొన్ని సార్లు మార్కెట్ నుంచి బహిష్కరణ కు కూడా వెనకాడదు. ఫారెన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్(ఎఫ్‌పిఐ) నిబంధనలు ఉల్లంగించినందుకు గాను ఫిడిలిటీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీలపై సెబి చర్యలకు దిగింది. ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మనీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఐఎంఎం) విషయంలో జరిగిన ఈ పొరపాట్లపై కోటి రూపాయల జరిమానా విధించింది. మెటీరియల్ ఇన్ఫర్మేషన్‌లో మార్పును తెలియచేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌పిఐగా ఎఫ్ఐఎంఎం నమోదైంది. కాగా దాని అనుబంధసంస్థ ఫిడిలిటీమేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీతో ఎఫ్ఐఎంఎం విలీనం చేయబడింది. తద్వారా సొంత ఎఫ్‌పిఐ రిజిస్ట్రేషన్ లేకుండానే, ఎఫ్ఐఎంఎంకు సంబంధించిన అకౌంట్ వినియోగించి ఎఫ్ఎంఆర్‌సి ట్రేడింగ్ కొనసాగించినట్లు సెబి గుర్తించింది. యేడాది 6నెలల 20రోజుల పాటు ఎఫ్‌పిఐ లైసెన్స్ లేకుండా 183 బై, 344 సెల్ లావాదేవీలు జరిగినట్లు సెబి న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందువల్ల మెటీరియల్ సమాచారంలో మార్పును అందించడంలో ఎఫ్ఎంఆర్‌సి విఫలమైంది.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచీతూచీ వ్యవహరించారు. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగించాయి. ఉదయం 65,482 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదుడుకులకు లోనైంది. ఇంట్రాడేలో 65,246-65,633 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 63.72 పాయింట్లు పుంజుకొని 65,344.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.10 పాయింట్లు పెరిగి 19,355.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాస్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'సీనియర్ సిటిజన్ కేర్' గడువు పొడిగింపు

**ముంబై, జులై 10:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2020లో 'సీనియర్ సిటిజన్ కేర్' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం గడువును ఈ యేడాది నవంబర్ 7వరకు పొడిగించింది. ఈ పథకం కింద రూ.5 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే అదనపు వడ్డీ 0.50 శాతంతో పాటు, అదనంగా మరో 0.25శాతం వడ్డీని బ్యాంకు అందిస్తోంది. 5-10 సంవత్సరాల కాలానికి 7.75 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. దీంతో ఈ పథకం ఎంచుకున్న సీనియర్ సిటిజన్లు సాధారణ ఖాతాదారుల కంటే 0.75శాతం ఎక్కువ వడ్డీ ఆదాయం పొందుతారు. ఇక సాధారణ ఎఫ్‌డిలో సీనియర్ సిటిజన్లకు బ్యాంకు అందిస్తున్న వడ్డీరేట్లు 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య కాలపరిమితులపై కనిష్టంగా 3.50 శాతం నుంచి గరిష్టంగా రూ.7.75 శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. ఇందులో 4యేళ్ల 7 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిపై అత్యధికంగా 7.75శాతం వడ్డీ అందిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.